
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సూర్య 18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com
శుక్రవారం | 11 ఏప్రిల్ 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 170
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర శుద్ధ చతుర్దశి రా.2.32, ఉత్తర మ.2.53 వర్జ్యం రా.12.05 నుంచి 1.50 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.23 నుంచి 9.12 వరకు తిరిగి మ. 12.27 నుంచి 1.16 వరకు

# భారత్ చేరిన 26/11 నిందితుడు



- ఉగ్రవాది తహవూర్ రాణాను అప్పగించిన అమెరికా
- మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది ఎన్ఐఏ కార్యాలయానికి తరలింపు
- విస్తృత భద్రత ఏర్పాట్లు చేసిన అధికారులు..
- బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు, కమాండోలతో పహారా..
- దాడులకు ఎవరు మద్దతు ఇచ్చారనే విషయాలపై విచారణకు అవకాశం

వివరాలు-6లో


## ఒప్పందం మేరకు ఉత్పత్తి
# ఆరంభించండి

- పెట్టుబడుల సాధన ఫలితాలు క్షేత్ర స్థాయిలో కనిపించాలి
- ఉద్యోగాలు పొందిన వారి వివరాలతో త్వరలో పోర్టల్
- 5వ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరకే భూకేటాయింపులు...మంత్రి లోకేష్ ప్రతిపాదనకు సీఎం అంగీకారం
- కొత్తగా రూ.31,167 కోట్లు పెట్టుబడులు, 32,633 ఉద్యోగాలు
- గత ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో 5 సమావేశాలు
- కూటమి ప్రభుత్వంలో 11 నెలల్లోనే 5 సమావేశాలు

రాష్ట్రానికి పెట్టుబడులు రావడం ఎంతముఖ్యమో... ఆ పెట్టుబడులు క్షేత్ర స్థాయిలో కార్యరూపం దాల్చడం కూడా అంతే ముఖ్యం అని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అనుకున్న సమయానికి ఆయా పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభించడం అవసరమని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఏదైనా ప్రాజెక్టుకు ఆమోదం తెలిపినప్పుడే...ఆ సంస్థ ఎప్పుడు ఉత్పత్తి ప్రారంభిస్తుందనే తేదీపై స్పష్టత తీసుకోవాలని చెప్పారు. ఆ తేదీకి అనుగుణంగా దశల వారీగా ప్రాజెక్టు పురోగతిని పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.



2 లో



## సుంకాలపై 90 రోజుల బ్రేక్..
ట్రంప్ నిర్ణయానికి కారణం ఏంటి?

6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## దేశానికే రోల్ మోడల్ 100 పడకల ఆసుపత్రి





2 లో

*మంగళగిరి ప్రజల 30 ఏళ్ల కల వంద పడకల ఆసుపత్రి నిర్మాణం. తనను 91వేల భారీ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపడంతో మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కలను నెరవేర్చేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సిద్ధమయ్యారు. అత్యాధునిక వసతులతో దేశానికే రోల్ మోడల్ గా ఆసుపత్రి నిలిచేలా ఇప్పటికే ప్రణాళికలు రూపొందించారు. మంగళగిరి సమీపంలోని చినకాకాని వద్ద నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి ఈ నెల 13వ తేదీన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు.*

## నేడు వారణాసిలో
# మోడీ పర్యటన
పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన

*ప్రధాని మోడీ ఉత్తరప్రదేశ్లోని సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటించనున్నారు. రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు మోడీ శంకుస్థాపన చేయనున్నారు.*



6 లో

## తెలుగు రాష్ట్రాలకు
# భూకంప హెచ్చరిక



3 లో

తెలంగాణకు భూకంప హెచ్చరిక భయాందోళనకు గురిచేస్తోంది. రామగుండంలో భూకంపం వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## నా బ్రాండ్
# యంగ్ ఇండియా

- ప్రతీ సీఎంకు ఒక బ్రాండ్ ఉంటుంది
- రూ.2కిలో బియ్యం ఎన్టీఆర్..ఆరోగ్యశ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డిది..చంద్రబాబు నాయుడుది ఐటీ
- యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రతీ పోలీస్ సిబ్బందికి అత్యంత ముఖ్యమైనది
- ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచాం
- ఆనాడు పండిట్ జవహర్లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీలకు పునాదులు
- నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరింది
- యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఇది ప్రతీ పోలీస్ సిబ్బందికి అత్యంత ముఖ్యమైనదని, ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా, మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఆనాడు పండిట్ జవహర్లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీల పునాదులు పడ్డాయని, నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందన్నారు.



3 లో

## అంతా ఇంతే!



అధికారంలోకి వచ్చాక బదిలీ చేయిస్తానని బెదిరిస్తారేమో సార్

# ఇక బీసీల ప్రత్యక్ష ఉద్యమం

- రాజ్యాధికారం కోసం నిరంతర పోరాటం
- బడ్జెట్‌లో బీసీలకు జరిగిన అన్యాయంపై ప్రజలకు వివరిస్తాం
- బీసీ సబ్ ప్లాన్ పై పోరాటం చేస్తాం
- రాజకీయ శిక్షణ తరగతులు ఇస్తాం
- నామినేటెడ్ పదవుల్లో బీసీలకు తీరని అన్యాయం
- జిల్లాల, బీసీ ఉద్యమాన్ని మండలాల వారిగా బలోపేతం చేస్తాం
- బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు



3 లో

ఇన్నాళ్లు మేధోపరమైన కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలకే పరిమితమైన బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ఇకనుంచి ప్రత్యక్ష బీసీ ఉద్యమంలోకి దూకదుందని ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు ప్రకటించారు. గురువారం నాడు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక పై కోర్ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశం సందర్భంగా బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరమ్ కమిటీ పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

## పేదలను ఇబ్బంది పెట్టొద్దు



2 లో


- మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య నిర్వహణ మరింత మెరుగ్గా ఉండాలి
- మున్సిపల్ కమిషనర్లు ఫీల్డ్ విజిట్ తప్పనిసరిగా చేయాలి
- అన్న క్యాంటీన్ల నిర్వహణ సజావుగా ఉండేలా సమీక్షించాలి
- మున్సిపాలిటీల రాబడిని రూ. 500 కోట్లకు పెంచినందుకు సిబ్బందికి ధన్యవాదాలు
- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ

## మీరు రెచ్చగొడితే
# భయపడం

- అమెరికా విధించిన సుంకాలపై స్పందించిన చైనా
- మేము చైనీయులం అని ట్రంప్ గుర్తుంచుకోవాలి
- విదేశాంగ అధికార ప్రతినిధి మావో నింగ్ వ్యాఖ్యలు



6 లో



# దేశానికే రోల్ మోడల్ 100 పడకల ఆసుపత్రి

మంగళగిరి: మంగళగిరి ప్రజల 30 ఏళ్ల కల వంద పడకల ఆసుపత్రి నిర్మాణం. తనను 91వేల భారీ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపడంతో మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కలను నెరవేర్చేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సిద్ధమయ్యారు. అత్యాధునిక వసతులతో దేశానికే రోల్ మోడల్ గా ఆసుపత్రి నిలిచేలా ఇప్పటికే ప్రణాళికలు రూపొందించారు. మంగళగిరి సమీపంలోని చినకాకాని వద్ద నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి ఈ నెల 13వ తేదీన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు.

**దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి వంద పడకల ఆసుపత్రి నిర్మాణం :** ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా, దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేష్ ఇప్పటికే అధికారులకు దిశానిర్దేశం చేశారు. భవన నమూనాలు, ఆసుపత్రిలో అత్యాధునిక సదుపాయాల కల్పన విషయంలో పలుమార్లు అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వైద్యులు, సిబ్బంది ప్రశాంత వాతావరణంలో పనిచేసేలా చూడాలన్నారు. ఏడాదిలోగా ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తిచేయాలని గడువు విధించారు.


**1,15,000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి భవన నిర్మాణం**

చినకాకాని వద్ద వంద పడకల ఆసుపత్రికి కేటాయించిన 7.35 ఎకరాల్లో 1,15,000 చదరపు అడుగుల్లో అత్యంత విశాలంగా ఆసుపత్రి భవనాన్ని నిర్మించనున్నారు. వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధికి రూ.52.20 కోట్లు వెచ్చించనున్నారు. ప్రస్తుతం జీ ప్లస్ వన్ విధానంలో ఆసుపత్రిని నిర్మిస్తుండగా భవిష్యత్ లో విస్తరించుకునే అవకాశం ఉంది. ఆసుపత్రిలో మెడికల్, సర్జికల్, ఆర్థో, గైనిక్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్ విభాగాలను ఏర్పాటుచేయనున్నారు. వీటితో పాటు 3 ఆపరేషన్ థియేటర్లు, డయాలసిస్ సెంటర్, మంత్రి నారా లోకేష్ గారి సూచనల మేరకు తలసేమియా వార్డు, డీ అడిక్షన్ ఓపీ సెంటర్ ను అందుబాటులోకి తీసుకురానున్నారు.

**యువగళం హామీని నిలబెట్టుకున్న మంత్రి లోకేష్ :** యువగళం పాదయాత్రలో భాగంగా మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తానని నారా లోకేష్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ఏడాది అక్టోబర్ 23వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ విషయాన్ని కేబినెట్ దృష్టికి తీసుకెళ్లారు.

# ఒప్పందం మేరకు ఉత్పత్తి ఆరంభించండి

● పెట్టుబడుల సాధన ఫలితాలు క్షేత్ర స్థాయిలో కనిపించాలి ● ఉద్యోగాలు పొందిన వారి వివరాలతో త్వరలో పోర్టల్ ● 5వ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ● ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరకే భూకేటాయింపులు...మంత్రి లోకేష్ ప్రతిపాదనకు సీఎం అంగీకారం ● కొత్తగా రూ.31,167 కోట్లు పెట్టుబడులు, 32,633 ఉద్యోగాలు ● గత ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో 5 సమావేశాలు ● కూటమి ప్రభుత్వంలో 11 నెలల్లోనే 5 సమావేశాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : : రాష్ట్రానికి పెట్టుబడులు రావడం ఎంతముఖ్యమో... ఆ పెట్టుబడులు క్షేత్ర స్థాయిలో కార్యరూపం దాల్చడం కూడా అంతే ముఖ్యం అని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అనుకున్న సమయానికి ఆయా పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభించడం అవసరమని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఏదైనా ప్రాజెక్టుకు ఆమోదం తెలిపినప్పుడే...ఆ సంస్థ ఎప్పుడు ఉత్పత్తి ప్రారంభిస్తుందనే తేదీపై స్పష్టత తీసుకోవాలని చెప్పారు. ఆ తేదీకి అనుగుణంగా దశల వారీగా ప్రాజెక్టు పురోగతిని పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన 5వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 17 సంస్థల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఐ అండ్ ఐ, ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ, ఎనర్జీ తదితర రంగాల్లో పెట్టుబడులు వస్తున్నాయి. తాజా ప్రతిపాదనలతో రూ.31,167 కోట్ల పెట్టుబడులు, 32,633 మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇప్పటివరకు ఎన్ని సంస్థలు ఉత్పత్తి ప్రారంభించాయి... ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయనేది వివరణాత్మకంగా తదుపరి ఎస్ఐపిబి సమావేశంలో రిపోర్ట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఏ సంస్థ ఎవరెవరికి ఉద్యోగం ఇచ్చిందనే వివరాలతో పోర్టల్ కూడా రూపొందించాలని స్పష్టం చేశారు. సమావేశంలో పాల్గొన్న ఐటీ అండ్ హెచ్ఆర్డీ మినిస్టర్ లోకేష్... ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరలకే భూమి కేటాయింపులు జరిపేలా చూడాలని ముఖ్యమంత్రిని కోరారు. భూములు తక్కువ ధరకు ఇవ్వడం ద్వారా మరిన్ని ఐటీ కంపెనీలను ఆకట్టుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి అందుకుతగ్గట్టు ఐటీ పాలసీని సవరించి తీసుకురావాల్సిందిగా సూచించారు.

**ఇప్పటివరకు రూ.4,71,379 కోట్ల పెట్టుబడులు :** కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన 5 ఎస్ఐపీబీ సమావేశాల్లో 57 సంస్థలకు సంబంధించి రూ.4,71,379 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలపగా, మొత్తం 4,17,188 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. గత ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో 5 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించగా, కూటమి ప్రభుత్వం వచ్చాక 5 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించడం విశేషం.

**5వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిన పెట్టుబడుల వివరాలు :** 1) మా మహామాయ ఇండస్ట్రీస్ లిమిటెడ్ : విజయనగరం జిల్లా – రూ.2,063 కోట్ల పెట్టుబడులు, 1,000 ఉద్యోగాలు

2) ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ : ఎంపీ సెజ్, నాయుడుపేట – రూ.4,200 కోట్ల పెట్టుబడులు, 1,500 ఉద్యోగాలు

3) ఎల్జి వెండర్స్ : శ్రీసిటీ, తిరుపతి జిల్లా – రూ. 839 కోట్ల పెట్టుబడులు, 692 మందికి ఉద్యోగాలు.

4) ప్రొటీరియల్ లిమిటెడ్ : శ్రీసిటీ, తిరుపతి జిల్లా రూ. 1,055 కోట్ల పెట్టుబడులు, 515 ఉద్యోగాలు

5) స్నేహ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ : రూ.459 కోట్ల పెట్టుబడులు, 559 ఉద్యోగాలు

6) పెట్రా సిలికాన్ ప్రైవేట్ లిమిటెడ్ : శ్రీ సత్యసాయి జిల్లా రూ.585 కోట్ల పెట్టుబడులు, 477 ఉద్యోగాలు

7) డిక్సాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ : తిరుపతి జిల్లా, కడప జిల్లాలు

8) అవిశా ఫుడ్స్ అండ్ ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ : కృష్ణా జిల్లా రూ.500 కోట్ల పెట్టుబడులు, 500 ఉద్యోగాలు

9) రామ్కో సిమెంట్స్ : నంద్యాల రూ.478 కోట్ల పెట్టుబడులు, 550 ఉద్యోగాలు

10) హెచ్ఎఫ్సీఎల్ [illegible] : శ్రీ సత్యసాయి జిల్లా రూ.1,198 కోట్లు, 870 ఉద్యోగాలు

11) టాఫ్వోన్ మెటల్స్ అల్లాయ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ : శ్రీకాకుళం రూ. 32 కోట్లు, 200 మందికి ఉద్యోగాలు

12) టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ : రూ.1,370 కోట్ల పెట్టుబడులు, 12,000 ఉద్యోగాలు

13) ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ : విశాఖపట్టం రూ.5,728 కోట్ల 2,500 ఉద్యోగాలు

14) జేఎస్డబ్ల్యు నియో ఎనర్జీ లిమిటెడ్ : కర్నూలు జిల్లా, 88 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్ట్, రూ. 660 కోట్ల పెట్టుబడులు, 110 మందికి ఉద్యోగాలు

15) రెన్యూ విక్రమ్ శక్తి ప్రైవేట్ లిమిటెడ్ : అనంతపురం జిల్లా, 540 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్ట్, రూ.3,000 కోట్ల పెట్టుబడులు, 1,860 ఉద్యోగాలు

16) చింతా గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ : తిరుపతి జిల్లా, 700 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు, రూ.2,450 కోట్ల పెట్టుబడులు, 2,400 ఉద్యోగాలు

17) చింతా గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ : శ్రీ సత్యసాయి జిల్లా, 2,000 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు, రూ.7,000 కోట్ల పెట్టుబడులు, 6,900 ఉద్యోగాలు



# ముఖ్యమంత్రి రాకకోసం ఎదురుచూస్తున్న ప్రజలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి రాకకోసం అగిరిపల్లి ప్రజలు ఎంతో సంతోషంతో ఎదురు చూస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ఆగిరిపల్లిలో ఈనెల 11వ తేదీన ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను స్థానిక మార్కెట్ యార్డ్ లో జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి లతో కలిసి పరిశీలించిన అనంతరం మంత్రి పాత్రికేయులతో మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు ఈనెల 11 వ తేదీ ఉదయం 10. 30 ని.లకు అగిరిపల్లి విచ్చేస్తారని, ముందుగా కులవృత్తుల వారిని వారి పనిస్థలంలో కలిసి వారి పరిస్తితుతులను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వారికి మేలు చేసే కార్యక్రమాలు తెలియజేస్తారన్నారు. అనంతరం ప్రజావేదిక కార్యక్రమంలో ప్రజల సమస్యలను తెలుసుకుంటారని, అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ముఖ్యమంత్రివర్యుల పర్యటన కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ విజయవంతం చేయాలనీ విజ్ఞప్తి చేశారు. నూజివీడు నియోజకవర్గంలో మామిడి రైతుల సమస్యలు, రోడ్లు, రిజర్వాయర్ల నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించడం, లక్ష్మి వ్యాగ్రేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి, తదితర సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని మంత్రి పార్థసారథి చెప్పారు.

బిసి ల సంక్షేమానికి బడ్జెట్ లో 47 వేల 450 కోట్ల రూపాయలు కేటాయింపు: మంత్రి పార్థసారథి సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నదని, ప్రస్తుత బడ్జెట్లో బిసి ల సంక్షేమానికి 47 వేల 450 కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్ కి 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామనని, వడ్డెరలకు క్వారీల కేటాయింపులో 10 శాతం కేటాయింపు, గీత కార్మిక కుటుంబాలకు మద్యం షాపుల కేటాయింపులో 10 శాతం కేటాయించామన్నారు. బిసి భవనాలు నిర్మిస్తున్నామన్నారు. కేవలం సంక్షేమమే కాక అభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యతను ఇస్తున్నామని, పేదలకు మంచి భవిష్యత్తు అందించేందుకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలిగించేలా, యువతకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. సమాజంలో 70 నుండి 80 శాతానికి పైగా ఉన్న షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులకు చెందిన ప్రతీ కుటుంబం నుండి ఒక పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు.

జన్మభూమి స్ఫూర్తితో పీ4 కార్యక్రమం:మన రాష్ట్రానికి చెందిన వారు విదేశాలలో అత్యంత ధనికులుగా ఉన్నత స్థాయిలో ఉన్నవారిని వారి జన్మించిన గ్రామంలో నిరుపేదల కుటుంబాలను దత్తత తీసుకుని, వారిని అభివృద్ధి దిశగా, వారి జీవితాలకు మార్గదర్శకులుగా చేసే కార్యక్రమమే పి 4 కార్యక్రమమన్నారు. ఈ కార్యక్రమంలో విదేశాలలోని భారతీయ ధనికులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారన్నారు. వారు దత్తత తీసుకునే కుటుంబంలోని పిల్లలు ఆర్థిక కారణాలతో విద్యను కొనసాగించలేకపోతే, వారిని విద్యను కొనసాగించేలా సహాయం చేస్తారన్నారు. అంతేకాక వారి కుటుంబంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు కూడా సహకరిస్తారన్నారు. అర్హులైన ప్రతీ పేదవాడికి స్వంత ఇల్లు రాష్ట్రంలో అర్హులైన ప్రతీ పేదవాడికి పక్క గృహాన్ని అందిస్తామని మంత్రి పార్థసారథి చెప్పారు. గత ప్రభుత్వం పేదల గృహ పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. 2. 50 లక్షల రూపాయల యూనిట్ కాస్ట్ ను కేవలం 1. 80 లక్షల రూపాయలు మాత్రమే అందించిందన్నారు. కానీ తమ ప్రభుత్వం బిసిలు, ఎస్సి లకు ఇళ్ల నిర్మాణానికి అదనంగా 50 వేల రూపాయలు, ఎస్టీ లకు 75 వేల రూపాయలు అంది స్తున్నదని,ఇందూసకోసం 3 వేల 500 కోట్ల రూపాయలు అదనపు భారాన్ని భరిస్తున్నదన్నారు. అంతేకాక బిసి ల రక్షణ చట్టం రూపొందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. దేవాలయాలలో పనిచేసే నాయి బ్రాహ్మణులకు అందించే పారితోషికాన్ని 15 వేల నుండి 25 వేల రూపాయలకు పెంచామన్నారు. అదేవిధంగా చేపల వేట విరామ సమయంలో మత్స్యకారులకు 10 వేల రూపాయలు అందిస్తున్నామని మంత్రి పార్థసారథి చెప్పారు.

# పేదలను ఇబ్బంది పెట్టొద్దు

● మున్సిపాలీటీల్లో పారిశుద్ధ్య నిర్వహణ మరింత మెరుగ్గా ఉండాలి ● మున్సిపల్ కమిషనర్లు ఫీల్డ్ విజిట్ తప్పనిసరిగా చేయాలి ● అన్న క్యాంటీన్ల నిర్వహణ సజావుగా ఉండేలా సమీక్షించాలి ● మున్సిపాలిటీల రాబడిని రూ. 500 కోట్లకు పెంచినందుకు సిబ్బందికి ధన్యవాదాలు ● పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మున్సిపాలిటీలు పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజల అవసరాలు తీర్చడంలో అధికారులు, సిబ్బంది అంకిత భావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ లో గురువారం మున్సిపల్ కమిషనర్ల రాష్ట్ర స్థాయి వర్క్ షాపు ను నిర్వహించారు.. ఆ వర్క్ షాపుకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చే విధంగా మున్సిపాలిటీలు స్వయం సమృద్ధి సాధించి వారికి కావలసిన నిధులను వారే ఖర్చుపెట్టే విధంగా అన్ని మున్సిపాలిటీల్లో ట్యాక్స్ రాబడి పెంచేలా పనిచేయాలన్నారు. మున్సిపల్ శాఖపై ప్రజల్లో సంతృప్తి శాతం పెరిగేలా మున్సిపల్ కమిషనర్లు పనితీరు ఉండాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు శాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్ లతో పాటు త్రాగు నీరు, స్ట్రీట్ లైట్ లు, రోడ్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందన్నారు. పేదలను ఇబ్బంది పెట్టకుండా పన్నుల వసూళ్లు పెరిగేలా కృషి చేయాలన్నారు.

గతేడాది కంటే ఈసంవత్సరం పన్నుల వసూళ్లు రూ. 500 కోట్లు ఎక్కువగా వసూలు చేసినందుకు మున్సిపల్ సిబ్బందికి మంత్రి అభినందనలు తెలియజేశారు. మున్సిపాలిటీల్లో రోజువారీ కార్యకలాపాలు నిర్వహణకు పన్నుల వసూలు చాలా కీలకం అన్నారు. పన్నుల ఆదాయంతో అనవసరమైన భవనాలు నిర్మించకుండా ఆ నిధులను ప్రజలకు కనీస వసతుల కల్పన కు మున్సిపాలిటీలు ఖర్చు చేయాలన్నారు. మున్సిపాలిటీల ఆదాయం ఆయా మున్సిపాలిటీలకు ఇచ్చేలా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర ప్రజల తరవున ధన్యవాదాలు తెలువుతున్నానన్నారు. గుంటూరులో కుక్క కరిచి బాలుడు మృతి చెందడం చాలా బాధాకరం అన్నారు. 200 రోజుల లోపు కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తి చేసేలా దృష్టి పెట్టాలన్నారు. మున్సిపాల్టీల్లో ఎస్టాబ్లిష్ మెంట్ మరియు మౌలిక వసతుల కల్పనలో ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. నెల్లూరు మున్సిపాలిటీలో గత 2014-19 సంవత్సరాల్లో పన్నుల వసూళ్లలో మేము కొత్త విధానాన్ని అమలు చేసామన్నారు. దానివల్ల రూ. 1,067 కోట్లు నెల్లూరు మున్సిపాలిటీలో రెవెన్యూ ఖర్చు పోగా రూ.40 కోట్ల రూపాయలు మిగుల ఆదాయం అప్పట్లోనే తీసుకురాగలిగామన్నారు. దీన్ని క్యాపిటల్ ఇన్వెస్ట్ మెంట్ గా ఖర్చుపెట్టే వెసులుబాటు నెల్లూరు మున్సిపాలిటీకి లభించిందన్నారు. 2014-19 సంవత్సరాల్లో మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రిగా నేనే పని చేశానని ఆ సమయంలో రూపాయి కూడా మున్సిపాలిటీల్లో పన్నులు పెంచలేదన్నారు.. లీకేజీలను అరికట్టి ఆదాయం పెంచామన్నారు, దానివల్ల 700 కోట్ల రూపాయల ఆదాయం మున్సిపాలిటీకి లభించిందన్నారు.. నెల్లూరు మున్సిపాలిటీలో అప్పటిలో రూ. 1,500 కోట్ల వరకు ఎస్సీ ఎస్టీ నిధులు అందుబాటులో ఉన్నాయన్నారు.. నేను ఇప్పటికి కూడా నెల్లూరు మున్సిపల్ పన్నుల ఆదాయం ఎంత పెరిగింది, ఎంత వసూలు చేసారు అనేది కూడా సమీక్షిస్తానన్నారు. 50% స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా, మున్సిపల్ శాఖ ద్వారా 50% యంత్రాల కొనుగోలు చేస్తామన్నారు. రాబోయే కాలంలో మెకనైజేషన్ కి వెళ్లాల్సి ఉంటుందన్నారు. నేను విదేశాల్లో తిరిగినప్పుడు ముఖ్యంగా ఈ మధ్య బెంగళూరు వెళ్ళినప్పుడు కూడా వాళ్లు సాలిడ్, లిక్విడ్ వేస్ట్, రోడ్స్, వాటర్, లైట్స్ ఏ విధంగా ఆపరేట్ చేస్తున్నారో పరిశీలిస్తానన్నారు. అక్కడ ఉన్న బెస్ట్ ప్రాక్టీసెస్ ను మన దగ్గర అమలు చేస్తామన్నారు. 85 లక్షల టన్నుల వ్యర్థాలను అక్టోబర్ 2 లోపు తొలగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు.. మున్సిపల్ కమిషనర్లు అందుకు తగ్గట్లు తమ కార్యాచరణ రూపొందించుకొని పనిచేయాలన్నారు.. అమృత్, ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ బ్యాంకు పనులకు సంబంధించి టెండర్లను త్వరలోనే పిలుస్తామన్నారు.. వేసవి కాలంలో మహిళలు త్రాగు నీటి కోసం ఇబ్బంది పడకుండా తగిన సౌకర్యాన్ని కల్పించాలన్నారు. అన్న క్యాంటీన్లో నిర్వహణపై కూడా రెగ్యులర్ గా పరిశీలించేలా స్పెషల్ ఫోకస్ పెట్టాలని మంత్రి నారాయణ అన్నారు. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ ఇది డిపార్ట్మెంట్ మీటింగ్ కాదని కార్యాచరణ ప్రకారం మనం సంవత్సరకాలంలో ఏం చేయబోతున్నామో నిర్దేశించుకుని తెలుసుకోవాలన్నారు. నగరాలలో 1.5 కోట్ల జనాభా ఉందని ఇది రాబోయే కాలంలో 2.5 కోట్లకు పెరుగుతుందని దాని ప్రకారం మన వసతులను మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. ప్రాపర్టీ టాక్స్ ఏడాదిలో 49 శాతానికి పెంచిన సిబ్బందికి అభినందనీయమన్నారు.. దీన్ని 80 శాతం వరకు పెంచేలా కృషి చేయాలన్నారు.. గతంలో సక్రమంగా నిధులను ఖర్చు చేయకపోవటం వల్ల ఫైనాన్స్ కమిషన్ నుంచి నిధులు విడుదల కాలేదన్నారు.. దేశంలో బెస్ట్ ప్రాక్టీసెస్ ఎక్కడ ఉన్నా వాటిని రాష్ట్రంలో అమలు చేసే విధంగా ముందుకు వెళ్లాలన్నారు. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ శాఖలో సీఎఫ్ఎంఎస్ కంట్రోల్ లేకుండా మన పరిధిలోనే వచ్చే రాబడిన మనమే ఖర్చు చేసుకునేలా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి మన మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి తరవున ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. సాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్, రోడ్లు, పార్కులు, స్ట్రీట్ లైట్స్ ప్రయారిటీ ప్రకారం మున్సిపల్ నిధులు ఖర్చు చేసేలా ప్రణాళికా బద్ధంగా చేయాలన్నారు. మున్సిపాలిటీల ఆదాయం పెంచేందుకు ఒక డ్రైవ్ చేపట్టి రూ. 500 కోట్లు అదనపు ఆదాయం వచ్చేలా కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర లక్ష్య సాధన ధ్యేయంగా పనిచేయాలన్నారు.వర్క్ షాపులో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్ కుమార్, మెప్మా ఎండీ తేజ్ భరత్, టిడ్కో ఎండీ సునీల్ కుమార్ రెడ్డి, గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఎండీ ఎంకేవీ శ్రీనివాసులు, పట్టణ ప్రణాళికా విభాగం డైరెక్టర్ విద్యుల్లత, పబ్లిక్ హెల్త్ ఈఎన్.అభినందనీయమన్నారు..

# నర్సింగ్ విద్యను గాడిలో పెడతాం

● కామన్ ప్రవేశ పరీక్ష ద్వారా ప్రవేశాలు...ఈ విద్యా సంవత్సరం నుంచే మొదలు...దేశంలోనే మొదటిసారి ● ప్రస్తుత నవంబరు ప్రవేశాల స్థానంలో జులైలోనే ప్రవేశాలు ● నర్సింగ్ విద్య నాణ్యతపై అలసత్వాన్ని సహించమని స్పష్టం చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్ ● నర్సింగ్ కాలేజీల ప్రతినిధులతో మూడు గంటలకు పైగా చర్చలు ● 20 ఏళ్ల తర్వాత సమస్యలపై చర్చించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన అసోసియేషన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటు, నిర్వహణ మరియు విద్యా నాణ్యత ప్రక్షాళనపై దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం నర్సింగ్ విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు పలు నిర్ణయాల్ని తీసుకుంది. నర్సింగ్ కాలేజీల అసోసియేషన్ ప్రతినిధులు ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తో గురువారం నాడు మూడు గంటలకు పైగా పలు అంశాలపై డాక్టర్ ఎన్టీయార్ వైద్య విశ్వ విద్యాలయంలో చర్చించారు. ఈ సందర్భంగా నర్సింగ్ విద్యా రంగాన్ని మెరుగుపర్చేందుకు పలు నిర్ణయాలు తీసుకున్నారు. నర్సింగ్ కాలేజీల ప్రతినిధులు ప్రస్తావించిన పలు సమస్యలకు ఈ సమావేశంలో పరిష్కారాలు కనుగొన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి నర్సింగ్ కాలేజీల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని పలు సమస్యలకు పరిష్కారాలను కోరారు.వివిధ కారణాల వల్ల ప్రతి ఏడాదీ నవంబరులో జరుగుతున్న ప్రవేశాలకు చరమగీతం పాడి జులై నాటికి ప్రవేశాల ప్రక్రియను పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. నర్సింగ్ కాలేజీలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న పలు సమస్యల్ని ఈ నిర్ణయం పరిష్కరిస్తుందంటూ అసోసియేషన్ స్వాగతించింది. 2025-26 విద్యా సంవత్సరంలో నర్సింగ్ కామన్ ప్రవేశ పరీక్ష ద్వారా ప్రవేశాలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ పరీక్షను ప్రతి ఏడాదీ జూన్ రెండో వారంలో నిర్వహించాలని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం అధికారుల్ని ఆదేశించారు. ఈ మేరకు ప్రవేశాలకు సంబంధించిన ప్రక్రియను ఏప్రిల్ లో మొదలు పెట్టి జులై నాటికి పూర్తి చేయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో బియస్సీ (నర్సింగ్) కోర్సుల్ని అందించే కాలేజీల్లో ప్రతి ఏటా దాదావు 13,000 ప్రవేశాలు జరుగుతాయి. ఇట్టి ప్రవేశాలకు కామన్ ప్రవేశ పరీక్ష నిర్వహించడం మొదటి సారిగా ఆంధ్రప్రదేశ్ లో జరుగనుంది. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నీట్, రాష్ట్రాల స్థాయిలో జరిగే ఎంసెట్ వంటి పోటీ పరీక్షల ద్వారా నర్సింగ్ విద్యలో ప్రవేశాలు చేస్తున్నారు.

పలు రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ మార్కులాధారంగా ప్రవేశాలు జరుగుతున్నా అది నర్సింగ్ విద్య చదివే వారి ప్రయోజనాలకు అవరోధంగా మారుతుందని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వివరించారు. బైపిసి గ్రూవుతో ఇంటర్ లో ఉత్తీర్ణులయ్యే విద్యార్థులు ఆన్ లైన్ లో నిర్వహించే కామన్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించాల్సి ఉంటుంది. జీఎన్ ఎం నర్సింగ్ కోర్సుల్లో కూడా ప్రవేశ పరీక్ష ద్వారా అడ్మిషన్లు చేపట్టేందుకు చట్టబద్ధమైన బోర్డ్ ఆఫ్ ఎక్జామినేషన్స్ ను ఏర్పాటు చేయాలన్న సూచనను మంత్రి అంగీకరించి తగు చర్యల్ని చేపట్టాలని ఆదేశాలిచ్చారు. మూడేళ్ల వ్యవధితో కూడిన జీఎన్ ఎం నర్సింగ్ కోర్సులకు వార్షిక బోధనా రుసుం రూ.15,000, నాలుగేళ్ల పాటు సాగే బియస్సీ(నర్సింగ్) కోర్సులకు రూ.19,000 గా మాత్రమే నిర్ధారించడం వల్ల నాణ్యమైన నర్సింగ్ విద్యను అందించడంలో సమస్యలు ఎదురవుతున్నాయని అసోసియేషన్ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం బోధనా రుసుంను నిర్ధారించడానికి అనుసరిస్తున్న విధివిధానాల్ని క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవిక దృక్పథంతో ఈ విషయాన్ని పునఃసమీక్షించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారుల్ని ఆదేశించారు. నర్సింగ్ కాలేజీల ఏర్పాటు, వాటి నిర్వహణకు సంబంధించి ఇప్పటి వరకు ఆయా ప్రభుత్వాలు 52 జీఓలను విడుదల చేశాయని, దీని ఫలితంగా పరస్పర వైరుధ్యాలతో కూడిన పలు జీఓల వల్ల గందరగోళం నెలకొందని, వీటన్నిటినీ పరిశీలించి సులభతర దిశానిర్దేశం చేసే ఒక సమగ్ర జీఓను రూపొందించాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు.నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటు, నాణ్యమైన విద్యను అందించడంపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీకి అవకాశంలేదని, ఈ విషయాల్లో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. విద్యా సంవత్సరాన్ని నవంబరుకు బదులుగా జులైలోనే ప్రారంభించడానికి అంగీకారం కుదిరినందున ఇటీవల జరిగిన పత్రాల పరిశీలనలో పలు అంశాలకు సంబంధించి వెల్లడైన లోపాల్ని ఆయా సంస్థలు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే సవరించుకోవాలని, లేకుంటే ప్రవేశాలకు అనుమతించేది లేదని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

## కట్నం వేధింపులకు
# బలైన యువతి ఘటనపై హోంమంత్రి ఫైర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : శ్రీ పొట్టిశ్రీరాములునెల్లూరు జిల్లాలో అదనపు కట్నం వేధింపుల వల్ల సుగుణమ్మ అనే వివాహిత అనుమానాస్పదంగా మృతి చెందడంపై హోంమంత్రి వంగలపూడి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విడవలూరు మండలం ఊటుకూరులో జరిగిన ఘటన గురించి అడిషనల్ ఎస్పీ సౌజన్యతో ఫోన్ లో మాట్లాడి తెలుసుకున్నారు. మృతురాలి కుటుంబసభ్యుల ఆరోపణల నేపథ్యంలో ఇప్పటికే భర్త హరికృష్ణ, అతని తల్లిదండ్రులను అదుపులో తీసుకున్నట్లు హోంమంత్రికి వివరించారు. నెల్లూరు రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు ఈ ఘటనను కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కళ్లాపి చల్లే పౌడర్ ని కలుపుకుని తాగి ఆసుపత్రికి తరలించేలోగా యువతి మృతి చెందినట్లు డీఎస్పీ శ్రీనివాస్ వెల్లడించారు. ఘటనకు సంబంధించి సమగ్ర విచారణ జరపాలని హోంమంత్రి ఆదేశించారు.

విశాఖలో ఓ యువతి తల్లిపై యువకుడు కత్తితో దాడిచేసిన ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. గాజువాకకు చెందిన యువకుడు ప్రేమ పేరుతో అక్కయ్యపాలెంకు చెందిన బాలికను వేధించడమే కాకుండా తల్లిపై గురువారం కత్తితో దాడి చేసి ఘాతుకానికి పాల్పడడం పట్ల హోంమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చితో ఫోన్ చేసి సంఘటన గురించి మరిన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తల్లికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆదేశించారు. ప్రేమించుకుంటున్న యువతీ,యువకులు ఇద్దరూ మైనర్లని హోంమంత్రికి సీపీ వివరించారు. అయితే పూర్తి విచారణ చేసి యువకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని హోంమంత్రి ఆదేశించారు. నెల్లూరు ఎస్పీ కృష్ణకాంత్ అస్వస్థతకు గురయ్యారన్న సమాచారం అందుకున్న హోంమంత్రి అనిత వెంటనే స్పందించారు. కృష్ణకాంత్ సతీమణి ద్వారా ఎస్పీ ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. కళ్లు తిరగాయని, ప్రస్తుతం క్షేమంగానే ఉన్నట్లు ఎస్పీ దంపతులిద్దరూ హోంమంత్రికి ఫోన్ లో వివరించారు. ఎస్పీ కృష్ణకాంత్ క్షేమంగా ఇంటికి చేరాలని ప్రార్థిస్తున్నట్లు హోంమంత్రి పేర్కొన్నారు. పెరుగుతున్న ఎండలు, నిత్యం తీరికలేని పని విధానం నేపథ్యంలో డీహైడ్రేషన్కు గురయ్యే అవకాశమున్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తతో ఉండాలని హోంమంత్రి తెలిపారు. కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎస్పీ క్షేమంగా ఉన్నారని ఎలాంటి ఆందోళన అవసరం లేదని వైద్యులు వెల్లడించారు.

## వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన
# టీడీపీ కార్యకర్తపై కేసు

● మహిళల మీద ఎవరూ విమర్శలు చేసినా కఠిన చర్యలు తప్పవు ● టీడీపీ ఆఫీస్ హెచ్చరిక

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ సీఎం జగన్ సతీమణి చేసిన టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్పై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశించింది. సామాజిక మాధ్యమాల్లో జగన్ సతీమణి భారతిపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన కిరణ్ తీరు పట్ల తెలుగుదేశం అధిష్టానం తీవ్ర అగ్రహం వ్యక్తం చేసింది. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసేవారు ఎవరైనా సరే ఉపేక్షించేది లేదని స్పష్టం చేసిన తెలుగుదేశం కిరణ్ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అతనిపై కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని పోలీసులను అదేశించింది.

కేసు నమోదు దీంతో గుంటూరు అరండల్ పేట పోలీసులు కిరణ్పై కేసు నమోదు చేశారు. సామాజిక మాధ్యమాల్లో కిరణ్ వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో చేబ్రోలు కిరణ్ మరో వీడియో విడుదల చేశారు. క్షణికావేశంలో జగన్ సతీమణి భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేశానని, మహిళలను కించపరిచేలా చేసిన వ్యాఖ్యల పట్ల తను క్షమాపణలు చెబుతున్నట్లు పేర్కొన్నారు. అయితే తెలుగుదేశం పార్టీ మాత్రం ఇకపై ఇలాంటి వ్యాఖ్యలు ఎవరూ చేయకూడదని ఉద్దేశంతో కఠిన చర్యలు తీసుకుని అటు పార్టీ నేతలకు ఇటు సమాజానికి బలమైన సందేశం ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది.

# మెగా డీఎస్సీ నోటిపికేషన్ విడుదల చేయాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తక్షణమే మెగా డీఎస్సీ నోటిపికేషన్ విడుదల చేయాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో బిర్లా కాంపౌండ్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు గురువారం భారీగా ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్న మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి హోదాలో మొదటి సంతకం పెట్టి మొదటికే డీఎస్సీ అభ్యర్థులని మోసం చేశారని ఆరోపించారు. పది నెలలు గడిచినా మొదటి సంతకాన్ని అమలు చేసే దిక్కు లేదని, ఇలాంటప్పుడు వారంలో మెగా డీఎస్సీ అని ముఖ్యమంత్రి, త్వరలోనే మెగా డీఎస్సీ విడుదల చేస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇప్పటికి పదిసార్లు ప్రకటనలు చేసి నిరుద్యోగులను తీవ్రంగా మోసం చేశారని తెలిపారు. అందుకే ఈరోజు కర్నూలు జిల్లాలోని డీఎస్సీ అభ్యర్థులందరూ మోసం చేశారు మమ్మల్ని అంటూ వెంటనే మెగా డీఎస్సీ విడుదల చేయాలంటూ, జిల్లా మొత్తం అభ్యర్థులందరికీ ఒకే పేపర్ ఉండేలాగా పరీక్షలు నిర్వహించాలని, రోజుకో మాట చెప్పి నిరుద్యోగులను మోసం చేయొద్దని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగవలసి వచ్చిందని తెలిపారు. వెంటనే మెగా డీఎస్సీ విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేసినా పట్టించుకోకపోతే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎక్కడికి వెళితే అక్కడే ఆందోళనకు దిగవలసి వస్తుందని హెచ్చరించారు.

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ మాట్లాడుతూ.. నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళన చేసిన నినాదాలు చేసినా కలెక్టర్ బయటికి రాకపోవడంతో నిరుద్యోగులంతా ఒకసారిగా గేట్లు తోసుకుంటూ లోపలికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. మూడో పట్టణ సీఐ కలగజేసుకొని డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ బయటికి పిలిచి వినతిపత్రం అందించారు. అయినా సరే నిరుద్యోగులు కలెక్టర్ బయటికి రావాల్సిందే అంటూ మూడు గంటల పాటు కలెక్టర్ గేటు ముందు ఆందోళనకు దిగారు. చివరికి పదిమంది నిరుద్యోగులను కలెక్టర్ ను కల్పిస్తామని పోలీసులు హామీ ఇచ్చి తీసుకెళ్లడంతో నిరుద్యోగులు ఈ ఉద్యమం ఆరంభం మాత్రమే భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప నిరుద్యోగ ఉద్యమానికి అండగా ఉంటామని డీఎస్సీ అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శిరీష, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘువేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లా, జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్ భాష, నిరుద్యోగ నాయకులు చంద్రశేఖర్, వినయ్, జగన్ మోహన్, 500మంది డీఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.



# తెలుగు రాష్ట్రాలకు భూకంప హెచ్చరిక

● భూకంపం వచ్చే అవకాశం ఉందని ఎర్త్క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ అనే సంస్థ స్పష్టం ● ఆ భూకంప తీవ్రత రామగుండం, హైదరాబాద్, అమరావతి వరకు ఉంటుందని నిపుణుల హెచ్చరిక

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలంగాణకు భూకంప హెచ్చరిక భయాందోళనకు గురిచేస్తోంది. రామగుండంలో భూకంపం వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భూకంప తీవ్రత గట్టిగా ఉంటుందని చెబుతున్నారు. ఆ భూకంప తీవ్రత హైదరాబాద్, అలాగే అమరావతి వరకు కూడా ఉంటుందని అంటున్నారు. తెలంగాణకు భూకంపం వచ్చే అవకాశం ఉందని ఎర్త్క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ అనే సంస్థ స్పష్టం చేసింది. తమ పరిశోధనల ఆధారంగా తెలంగాణలో రామగుండం సమీపంలో భారీ భూకంపం సంభవించి అవకాశం ఉందని.. ఆ ప్రకంపనలు హైదరాబాద్, వరంగల్, అమరావతి వరకు చేరే అవకాశం ఉందని అందులో పేర్కొంది.

అయితే ఎర్త్క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ సంస్థ భూకంపం సూచనలను ఎవరూ కూడా ధృవీకరించని పరిస్థితి. ప్రభుత్వ వర్గాలు గానీ, శాస్త్రీయ సంస్థలు ఎవరూ ధృవీకరించడం లేదు. భూకంపాలను కచ్చితంగా ముందస్తుగా అంచనా వేయడం ప్రస్తుతం శాస్త్రీయంగా సాధ్యం కాదని, ఇలాంటి సూచనలు తరచుగా నిర్ధారణకు నోచుకోవని అధికారులు చెబుతున్న మాట. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు పెసిఫిక్ జోన్ రెండు, మూడులో ఉన్నాయి.

ఇవి తక్కువ నుంచి మోస్తారు భూకంప ప్రమాదాన్ని మాత్రమే సూచిస్తాయి. గతంలో ఈ ప్రాంతంలో కొన్ని చిన్న చిన్న భూకంపాలు సంభవించాయి. అవి ఏమాత్రం నష్టం కలిగించలేదు.

# నా బ్రాండ్ యంగ్ ఇండియా

● ప్రతీ సీఎంకు ఒక బ్రాండ్ ఉంటుంది ● రూ.2కిలో బియ్యం ఎన్టీఆర్..ఆరోగ్యశ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డిది..చంద్రబాబు నాయుడుది ఐటీ ● యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రతీ పోలీస్ సిబ్బందికి అత్యంత ముఖ్యమైనది ● ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచాం ● ఆనాడు పండిట్ జవహర్లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీలకు పునాదులు ● నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరింది ● యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఇది ప్రతీ పోలీస్ సిబ్బందికి అత్యంత ముఖ్యమైనదని, ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా, మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఆనాడు పండిట్ జవహర్లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీల పునాదులు పడ్డాయని, నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందన్నారు. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారని, కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండిపోయారని అన్నారు. ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయని, ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారని, ఆరోగ్య శ్రీ పథకంతో వైయస్ రాజశేఖర్ రెడ్డి తనదైన ముద్ర వేశారన్నారు. హైదరాబాద్లో ఐటీని అభివృద్ధి చేసి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారని ముఖ్యమంత్రి కొనియాడారు. రైతు బాంధవుడిగా ప్రజలు వైఎస్ను గుర్తుంచుకుంటారని, అలాగే ఇవాళ తాను క్రియేట్ చేసిన తన బ్రాండ్ యంగ్ ఇండియా మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నామని అన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని, అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది మా బ్రాండ్ అని, నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్గా నియమించుకున్నామని, ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందని, దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు చేసుకోబోతున్నామని చెప్పారు. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో



యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోందన్నారు. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి ప్రీ-స్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సైనిక్ స్కూల్కు ధీటుగా పోలీస్ స్కూల్ను తీర్చి దిద్దాలని.. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. పోలీస్ స్కూల్ను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యతని.. సామాజిక బాధ్యతగా ప్రైవేటు కంపెనీలు పోలీస్ స్కూల్కు ఆర్థిక సాయం అందించాలని కోరారు. పోలీస్ స్కూల్ కోసం రూ. 100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలని.. ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్నాం

### జైభీమ్ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణలో మంత్రి పొంగులేటి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఆశయాల మేరకు సమానత్వం, సామాజిక న్యాయం లక్ష్యాలకు అనుగుణంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అంబేద్కర్ కలలుకన్న సమాజాన్ని నిర్మించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈనెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవి, అంబేద్కర్ ఉత్సవాల కమిటీ ఛైర్మన్ డాక్టర్ వీసాల మల్లేష్ ఆధ్వర్యంలో జైభీమ్ ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ ర్యాలీకి సంబంధించిన వాల్ పోస్టర్ను గురువారం నాడు మంత్రిగారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సాయంత్రం 5 గంటలకు నగరంలో నిర్వహించే సూటు- బూటు ర్యాలీని జయప్రదం చేయాలని అన్నారు. బషీర్ బాగ్లోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ జరుగుతుంది. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవి, అంబేద్కర్ ఉత్సవాల కమిటీ ఛైర్మన్ డాక్టర్ వీసాల మల్లేష్, కో ఆర్డినేటర్ రాపోలు రాములు, కన్వీనర్లు బొమ్మర స్టాలిన్, గజ్జల మల్లిఖార్జున్, వరలక్ష్మి, బోరెల్లి సురేష్ తదతరులు పాల్గొన్నారు.

## సహాయకుని పొదుపు పెంపుకు ప్రభుత్వం ఓకే



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తిఫ్ట్ ఫండ్ పథకంలో భాగంగా సహాయకుని వాటాగా చెల్లించే 600 రూపాయలను 800 చేయాలని వ్యవసాయ చేనేత శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావును అఖిల భారత పద్మశాలి సంఘం సెక్రటరీ జనరల్ గడ్డం జగన్నాథం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమ్మర్తపు మురళి, అఖిల భారత పద్మశాలి సంఘం యువజన విభాగం జాతీయ ఇంచార్జ్ అవ్వారి భాస్కర్ ల ఆధ్వర్యంలో గురువారం సెక్రటేరియట్లో మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తిఫ్ట్ ఫండ్ పథకంలో భాగంగా సహాయకుడు పొదుపు మొత్తం 600 నుండి 800 పెంపునకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్ర రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ చిక్క వెంకటేశ్వర్లు, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు కందగట్ల బిక్షపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు తడక రమేష్, పద్మశ్రీ చింతకింది మల్లేశం అంకం పాండు, శ్యామల భాస్కర్, చెరుకు స్వామి, పోటబత్తిని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మూడు కోట్ల మందికి సన్న బియ్యం

● దేశంలో మనమే సన్న బియ్యం ఇస్తున్నాం ● దొడ్డు బియ్యం దారి తప్పింది అందుకే సన్న బియ్యం వైపు అడుగులు ● ఎమ్మెల్యేలపై కీలక బాధ్యత నేరుగా పర్యవేక్షణ చేయాలి ● ప్రజల ఇంటిలో భోజనం చేసి తెలుసుకోవాలి ● మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం దేశవ్యాప్తంగా మరెక్కడా లేని విధంగా విస్తృతంగా కొనసాగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ పథకాన్ని పూర్తి పర్యవేక్షణతో నిర్వహించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇది సామాన్య ప్రజల జీవన ప్రమాణాన్ని మెరుగుపరిచే గొప్ప కార్యక్రమం. మూడు కోట్ల మందికి ప్రతి నెలా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణే. దేశంలో ఎక్కడా ఇటువంటి పథకం అమలులో లేదు, అని మంత్రి తెలిపారు. గతంలో సరఫరా చేస్తున్న దొడ్డు బియ్యం పేదలకు చేరకపోవడం వల్లనే ప్రభుత్వం సన్న బియ్యాన్ని ఎంపిక చేసిందని తెలిపారు. అది మధ్యలోనే దారి మళ్లి, అసలు లబ్దిదారులకు చేరకుండా తేడా వచ్చింది. అందుకే ఈసారి సన్న బియ్యాన్ని తీసుకువచ్చాం, అని వివరించారు. ఈ పథకం విజయవంతం కావాలంటే, ప్రతి ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో పథకం అమలును దగ్గర నుండి పర్యవేక్షించాల్సిందే అని మంత్రి స్పష్టం చేశారు.

సన్న బియ్యం పేదలకు న్యాయంగా అందేలా చూసే బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిదే, అని అన్నారు. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విశేష సూచన చేశారు: ప్రతి ప్రజాప్రతినిధి, ఒక్కసారి అయినా సన్న బియ్యం తీసుకునే లబ్దిదారుల ఇంటిలో భోజనం చేయాలి. అప్పుడే వారు తినే అన్నం నాణ్యత ఎలా ఉందో తెలిసి వస్తుంది. ప్రభుత్వం ఈ పథకాన్ని కేవలం రేషన్ సరఫరాగా కాకుండా, ఆహార భద్రతకు సంకేతంగా తీసుకుంటోంది. అన్ని శాఖల సమన్వయంతో సన్న బియ్యం సరఫరాలో అక్రమాలు, లోపాలు లేకుండా చూడటం, అధికారుల కర్తవ్యం అని మంత్రి తెలిపారు. అంతేకాకుండా.. సన్నబియ్యం విషయంలో ప్రతిపక్షాల ఆరోపణలను అధికార పార్టీ ప్రజాప్రతినిధులు సమర్థవంతంగా తిప్పికొట్టాలి.

గతంలో సంవత్సరానికి 24 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేశాం. ఇప్పుడు 30 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తున్నాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినపుడు 90 లక్షల రేషన్ కార్డులు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి కేవలం 49 వేల కార్డులే ఎక్కువ ఇచ్చారు. ఇప్పుడు 30 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నాం. ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు కలెక్టర్లు పరిశీలిస్తున్నారు. ప్రతీ అర్హునికి రేషన్ కార్డును అందిస్తాం. అని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

# పోషకాహార తెలంగాణే మన లక్ష్యం

● అంగన్వాడీ కేంద్రాలు పూర్తి స్థాయిలో పని చేసేలా చర్యలు తీసుకోవాలి ● 313 సెంటర్లు ఇంకా తెరుచుకోలేదు చిన్నారులు లేరనే సాకు చెప్పడం సరికాదు ● చిన్నారులు లేని అంగన్వాడీ కేంద్రాలను డిమాండ్ ఉన్న ప్రాంతాలకు తరలించండి ● మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: పోషకాహర తెలంగాణే మన లక్ష్యంగా సిబ్బంది పని చేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ పై మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు పూర్తి స్థాయిలో పని చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. 313 సెంటర్లు ఇంకా తెరుచుకోలేదు చిన్నారులు లేరనే సాకు చెప్పడం సరికాదు

చిన్నారులు లేని అంగన్వాడీ కేంద్రాలను డిమాండ్ ఉన్న ప్రాంతాలకు తరలించండి. వచ్చే విద్యా సంవత్సరంలో అన్ని కేంద్రాలు చిన్నారులతో కల కల లాడాలి. అంగన్వాడి కేంద్రాలకు గ్రేడింగులు ఇస్తాము. మంచి గ్రేడింగ్లు వచ్చే కేంద్రాల సిబ్బందికి, జిల్లా అధికారులకు అవార్డు ఇస్తాం. అంగన్వాడి కి అందే సరుకుల్లో నాణ్యత లోపిస్తే కటిన చర్యలు తీసుకుంటాం. ప్రతి సెంటర్ లో కనీసం 20 మంది చిన్నారులు ఉండేలా చర్యలు చేపట్టాలి. బడి బాట తరహాలోనే మీరు గ్రామాల్లో చిన్నారులను గుర్తించి అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించండి. 30 అంగన్వాడీ కేంద్రాల్లో అసలు పిల్లలు లేరు. 198 కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య 5 లోపే ఉంది. 586 కేంద్రాల్లో పదిలోపే ఉన్నారు. ప్రభుత్వం చిన్నారుల సంక్షేమం పై వందల కోట్లు ఖర్చు చేస్తుంది. మీరు సీరియస్ గా ఉంటేనే లక్ష్యాలు నెరవేరుతాయి. అంగన్వాడి సెంటర్లలో చిన్నారుల సంఖ్య పెంచే బాధ్యత మీదే. కంది పప్పు కొనుగోలు విషయంలో సొంత నిర్ణయాలు ఎందుకు తీసుకున్నారు? ఈ-టెండర్ విధానాన్ని పాటించాలన్న ఆదేశాలను ఎందుకు పాటించలేదు? మీ తప్పిదాల వల్ల మేము విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుంది. కొన్ని జిల్లాల అధికారులు పాత కాంట్రాక్టర్లకి కందిపప్పు సరఫరా ను నామినేషన్ పద్ధతిలో ఎందుకు కట్టబెట్టాల్సి వచ్చింది..సంజాయిషీ ఇవ్వాల్సిందే. పాత కాంట్రాక్టర్లకు నామినేషన్ పద్దతిని నిలిపి వేసి ఈ- టెండర్ విధానాన్నీ అవలంబించండి. కలెక్టర్ నేతృత్వంలోని డిస్టిక్ ప్రొక్యూర్ మెంట్ కమిటీ ద్వారా టెండర్లు పిలవండి. సామ్, మామ్ చిన్నారులను గుర్తించి రిపోర్ట్ చేయండి. మీకు చెడ్డ పేరు వస్తుందని పిల్లల పోషకాహర లోపాన్ని దాచి పెడితే సమాజానికి నష్టం. 50 శాతం మంది అసలు రిపోర్ట్ చేయడం లేదు. అందుకే చిన్నారుల భవిష్యత్తు దృష్ట్యా..బలహీనమైన పిల్లలను గుర్తించి మాకు నివేదించండి. ఏం చేయాలో మేము చెబుతాం. పిల్లల అమ్మకాలు, బాల్య వివాహాలు, నిభందనలకు విరుద్ధంగా దత్తత లపై దృష్టి పెట్టండి. ఈ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించండి. వారిలో చైతన్యం తెచ్చే ప్రచార కార్యక్రమాలు చేపట్టలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు.

## అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం

● బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదు ● కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ఫైర్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: ఎస్ఆర్డీపీ పథకం కింద హైదరాబాద్లో చేపట్టిన పనులు 16 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పూర్తయినవాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగ్ చేశారు కానీ నిర్మాణంలో ఉన్నవాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశాని మండిపడ్డారు. కాంగ్రెస్ అంటే కమీషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా అని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా అని నిలదీశారు. అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదని ఎక్స్ వేదికగా దుయ్యబట్టారు. నాడు వాయువేగంతో ఎస్ఆర్డీపీ పథకం కింద ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జీలు, 16 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్న పనులు. ఫలక్ నుమా ఆర్వోబీని పట్టించుకునే పరిస్థితి లేదు, ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు పెట్టి చంచల్ గూడా జైలుకు పంపే శ్రద్ధ దాని ముందున్న ఫ్లై ఓవర్ పూర్తి చేయడంపై లేదు. శిల్పా లేఅవుట్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయానికి కలిపే రెండో లెవెల్ వంతెనది అదే దుస్థితి. శాస్త్రీపురం ఆర్వోబీ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పూర్తయిన వాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగులు చేశారు. నిర్మాణంలో ఉన్న వాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశారు.

# ఇక బీసీల ప్రత్యక్ష ఉద్యమం



● రాజ్యాధికారం కోసం నిరంతర పోరాటం ● బడ్జెట్లో బీసీలకు జరిగిన అన్యాయంపై ప్రజలకు వివరిస్తాం ● బీసీ సబ్ ప్లాన్ పై పోరాటం చేస్తాం ● రాజకీయ శిక్షణ తరగతులు ఇస్తాం ● నామినేటెడ్ పదవుల్లో బీసీలకు తీరని అన్యాయం ● జిల్లాల, బీసీ ఉద్యమాన్ని మండలాల వారిగా బలోపేతం చేస్తాం ● బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇన్నాళ్లు మేధోపరమైన కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలకే పరిమితమైన బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ఇకనుంచి ప్రత్యక్ష బీసీ ఉద్యమంలోకి దూకుడుందని ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు ప్రకటించారు. గురువారం నాడు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక పై కోర్ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశం సందర్భంగా బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరమ్ కమిటీ పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ మేరకు చిరంజీవులు మాట్లాడుతూ బీసీలకు జరిగిన అన్యాయం, బడ్జెట్ లో జరిగిన అన్యాయం, రాజకీయ రంగంలో జరిగిన అన్యాయం ఎప్పటికప్పుడు బీసీ సమాజానికి తెలియజేస్తున్నామని వివరించారు. కలిసి వచ్చే బీసీ సంఘాలతో, రాజకీయ పార్టీల నేతలతో సమన్వయం చేస్తూనే ఉద్యమం నడువుతున్నామని పేర్కొన్నారు. అతి త్వరలోనే రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించి లక్షమంది బీసీ పోరాట యోధులను తయారు చేస్తామని ఆయన తెలిపారు. భవిష్యత్తులో బీసీ సబ్ ప్లాన్ కొరకు, బీసీ రాజ్యాధికారం కోసం ఇక నిరంతర పోరాటం చేస్తామని ఆయన ప్రకటించారు. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు తీరా తీరని అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజంలోని బీసీలందరూ అన్ని ఉద్యమాల్లో పాల్గొంటున్నారని బీసీ ఏతర ఉద్యమాలకు స్వస్తి పలికి ఉద్యమకారులందరు బీసీ ఉద్యమంలో దిగాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ కొత్త పేటలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్లో శుక్రవారం ఏప్రిల్ 11న నిర్వహించనున్న పూలే జయంతి వేడుకలలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ లందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలువునిస్తూ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం కోర్ కమిటీ సభ్యులు చామకూర రాజు, కె.వి గౌడ్, అవ్వారు వేణు, కిరణ్ కుమార్, వేములకొండ, శ్రీనివాస్ గౌడ్, ప్రొఫెసర్ వీరాస్వామి, ప్రొఫెసర్ బెనర్జీ, రిటైర్డ్ డిఎస్పి కళ్యాణ్, కోలా జనార్దన్ గౌడ్ , అశోక్ గౌడ్, ఆర్టీసీ రిటైర్డ్ ఈడీ కొమురయ్య, నగేష్ భూషణ్, రూప, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ను పోలీసులు అరెస్ట్ చేశారు. శంషాబాద్ ఎయిర్పోర్టులో షకీల్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివిధ కేసుల్లో షకీల్ అరెస్ట్ వారెంట్ జారీ అయ్యింది. కొంతకాలంగా ఆయన దుబాయ్లోనే ఉంటున్నాయి. అయితే షకీల్ తల్లి అనారోగ్యంతో కన్నుమూశారు. అంత్యక్రియల కోసం షకీల్ హైదరాబాద్కు వచ్చారు. మాజీ ఎమ్మెల్యే వస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు శంషాబాద్ విమానాశ్రయంలోనే ఆయనను అదుపులోకి తీసుకున్నారు. అయితే తల్లి అంత్యక్రియలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని పోలీసులకు కోరారు మాజీ ఎమ్మెల్యే. దీనికి పోలీసులు అంగీకరించారు. షకీల్ తల్లి అంత్యక్రియలు ముగిసిన వెంటనే ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకోనున్నారు. ఇప్పటికే పంజాగుట్ట పోలీస్టేషన్లో నమోదైన కేసులో షకీల్ను పోలీసులు అరెస్ట్ చేయనున్నారు. ప్రజాభవన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో పంజాగుట్ట పోలీసులను మేనేజ్ చేసి తన కుమారుడిని కేసు నుంచి తప్పించే ప్రయత్నం చేశారంటూ షకీల్పై గతంలోనే పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. దీంతో అతనిపై కూడా కేసు నమోదు అయ్యింది. కేసు నమోదు విషయం తెలిసిన షకీల్ ఇండియాకు రాకుండా దుబాయ్లోనే ఉండిపోయారు. ఇప్పుడు ఇండియాకు వచ్చాక ఎయిర్పోర్టు అధికారులు అదుపులోకి తీసుకుని హైదరాబాద్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే వారు అక్కడకు చేరుకుని షకీల్ను అరెస్ట్ చేశారు. అయితే తల్లి అంత్యక్రియల కోసం మాజీ ఎమ్మెల్యేకు అనుమతించారు పోలీసులు. ఈరోజు సాయంత్రం షకీల్ను అదుపులోకి తీసుకుని పంజాగుట్ట పోలీస్టేషన్కు తరలించే అవకాశం ఉంది.

# ప్రజా పాలనలో ఇదేం సంక్షేమం?

● స్కైఓవర్లు..ఫ్లై ఓవర్ బ్రిడ్జీలు కాదు ● పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలి ● నిధులు లేవంటూనే..కాంట్రాక్టర్లకు వెంటనే బిల్లుల చెల్లింపు ● కాలేజీ బీసీ హాస్టల్స్ లకు స్వంత భవనాలకు స్థలాలు ఎందుకు కేటాయించరు ● స్థలాలు కేటాయిస్తే కేంద్రం నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది ● వెంటనే స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలి ● సీఎం రేవంత్ రెడ్డికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య లేఖ



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: ప్రజా పాలనలో బగుడు, బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తును ఎందుకు పట్టించుకోవడం లేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్కైఓర్లు, ఫ్లై ఓవర్ బ్రిడ్జీలు నిర్మించడం కాదు, పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. బీసీ కాలేజీలు, హాస్టళ్లకు స్థలాలు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ నేత ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. జాతీయ బి.సి సంక్షేమ సంఘం చేసిన వేలాది ఉద్యమాల వలన మన రాష్ట్రంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 325 బి.సి కాలేజీ హాస్టళ్ళు నిర్వహిస్తున్నారు. కానీ ఒక హాస్టల్ కి కూడా స్వంత భవనం లేదు. హాస్టళ్ళు ప్రారంభించి 50 సంవత్సరాలు అవుతున్న ఒక దానికి కూడా స్వంత భవనాలు లేకపోవడం అన్యాయం. అన్నీ ప్రభుత్వ ఆఫీసులకు స్వంత భవనాలు యున్నవి. అన్నీ పాఠశాలలకు, హాస్టళ్లకు స్వంత భవనాలు యున్నవి. కానీ కేవలం ప్రభుత్వ బి.సి హాస్టళ్ళకు ఒక్క స్వంత భవనం లేకపోవడంతో ఏమైన న్యాయం యుందా! చివరకు వందల కోట్ల రూ. పెట్టి ఫ్లై ఓవర్స్, స్కై ఓవర్స్ అండర్ వేవర్స్ నిర్మిస్తున్నారు. ఉన్నత చదువులు చదువుకొనే బి.సి విద్యార్థులకు స్వంత భవనాలు నిర్మించాలనే ఆలోచన ఎందుకు రావడం లేదు. పైగా ఏటా అద్దె కింద కోట్ల రూపాయలు ఖర్చువుతుంది. స్వంత భవనాలు లేకపోవడం వలన అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు. అద్దె భవనాలలో దాలీ-చాలని వసతులతో విద్యార్థులు కిక్కిరిసి యున్నారు. దీని వలన విద్యార్థులు ఆరోగ్యం దెబ్బతింటుంది. చదువు దెబ్బతింటుంది. దీని మూలంగా మానవ వనరులను తీర్చిదిద్దవలసిన హాస్టళ్ళు సౌకర్యాలు లేక విద్యార్థులు సంపూర్ణంగా జ్ఞాన వికాసం పొందలేక పోతున్నాడు. ఇది ఎదుగుతున్న సమాజనికి తీరని నష్టం. ఇది బిసి విద్యార్థులకు నిర్లక్ష్యం చేయడమే అవుతుంది. అంటే కాదు భారత దేశాన్ని అగ్రా దేశంగా తీర్చి దిద్దాడానికి ఉపయోగ పడవల్సిన మానవ వనరులను తీర్చి దిద్దా లేకపోతున్నాం. కావున అన్ని వసతులతో స్వంత భవనాలు నిర్మాణం చేయవలసియుంది. సంవత్సరం క్రితం బీసీ సంఘం నాయకత్వాన 10 మంది నాయకులు ప్రధానమంత్రిని కలిసి బీసీ హాస్టళ్ల నిర్మాణానికి బడ్జెట్ ఇవ్వాలని కోరాము. ప్రధానమంత్రి సోషల్ జస్టిస్ మంత్రిని కలిసి చర్చలు జరువుతామని ఫోన్ చేశారు. ప్రధానమంత్రి ఆదేశాల ప్రకారం మేము సోషల్ జస్టిస్ మంత్రితో చర్చలు జరిపాము. అక్కడ మంత్రి ఆదేశాలు ఇచ్చిన వివరాలు దేమిటంటే. రాష్ట్ర ప్రభుత్వం బీసీ కాలేజీ హాస్టళ్ళ నిర్మాణానికి స్థలాలు సేకరించి ప్రతి పాదనలు పంపితే, బాలికల హాస్టళ్ళకు 80శాతం, బాలుర హాస్టళ్ళకు 60 శాతం గ్రాంటు ఇస్తామని చెప్పారు. కావున తమరు వెంటనే స్పందించి స్థలాలు సేకరించడానికి ప్రతిపాదనలు పంపాలని విజ్ఞప్తి చేస్తున్నాం. మేము కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి చేసి నిధులు తెస్తాం. స్థలాలు సేకరించినప్పుడు క్రింది అంశాలను దృష్టిలో పెట్టుకోవాలి. హైదరాబాద్ నగరంలో బి.సి కాలేజీ హాస్టల్స్ కు చాలా చోట్ల ప్రభుత్వ స్థలాలు యున్నవి. నగరంలో స్థలాలు సేకరణ ఇబ్బందిగా యుందన్నారు. మలక్ పేట్ ప్రింటింగ్ ప్రెస్ దగ్గర 50 ఎకరాలు యున్నవి. చంచల్ జైల్ బ్యాక్ సైడ్ 100 ఎకరాలు యున్నవి. టీవీ టవర్ బ్యాక్ సైడ్ పాత ప్రభుత్వ క్వార్టర్స్ 50 ఎకరాలు స్థలం యుంది. రైస్ కోర్స్ స్థలం 168 ఎకరాలు యుంది. ఇవే కాక హైదరాబాదులో ఉస్మానియా యూనివర్సిటీ నాలుగు దిక్కుల నాలుగు చోట్ల తార్నాకలో లెక్చరర్స్ క్వాటర్స్ ఖాళీగా యున్నవి పాడు పడ్డావి ఆ స్థలంలో పది హాస్టళ్ళు నిర్మించవచ్చు. టీవీ స్టూడియో దగ్గర ఒక 6 హాస్టళ్ళు నిర్మించవచ్చు. విద్యానగర్ పై ఉస్మానియా వైపు స్థలాలు తీసుకోవాలి. వెంటనే యూనివర్సిటీ వీసీని సంప్రదించి స్థలాలు సేకరణ చేయగలరు. అలాగే సైఫాబాద్ సైన్స్ కాలేజీ, పీజీ కాలేజీ, సికింద్రాబాద్, బేగంపేట్ లో ఉన్న స్థలాలు తీసుకోవాలి. ఇంకా అవసరం అయితే ప్రభుత్వ కాలేజీలు పాఠశాల ఆవరణలో స్థలాలు సేకరించి హాస్టల్ భవనాలు నిర్వహించాలి. ఇక అన్నీ జిల్లాలలో కూడా ప్రభుత్వ స్థలాలు ఐటిఐ, ఎయిడెడ్ కాలేజీ స్థలాలను ప్రభుత్వ కాలేజీ, ప్రభుత్వ పాఠశాలల హాస్టళ్ళు నిర్మాణానికి కేటాయించాలి. ఈ స్థలాల వివరాలు సేకరించి ప్రతి పాదనాలు పంపాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

DURATUFF MDF
AS GOOD AS NATURAL WOOD

**VACANCY**

**MANGALAM TIMBER** (Pioneer in MDF in India) a unit of renowned **B.K. Birla group** having Corporate Office at Birla Building, 9/1, R.N. Mukherjee Road, Kolkata-700 001 has revamped its productions lines and increased production now, wishes to recruit **10 to 15 Sales Personnel** in **Telengana** for marketing of their products. Eligible candidate with experience from 1 to 5 years or more can apply. Remuneration no constraint for right candidates. Interested persons can send their C.V. on mail/WhatsApp within 10 days from the date of the publication.

Mail ID : admin@mangalamtimber.com / Dilip.Kumar@mangalamtimber.com
WhatsApp (No Call) - 6371282804

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2025 ఏప్రిల్ 9 బుధవారం నాడు, ప్రపంచంలోని దేశాలపై విధించిన టారిఫ్లను(సుంకాలను ) 90 రోజులపాటు తాత్కాలికంగా వెనక్కి తీసుకున్నాడు. అయితే, చైనా దిగుమతులపై పన్ను రేటును 125 శాతానికి పెంచాడు. ఈ చర్య, అమెరికా మరియు ప్రపంచంలోని చాలా దేశాల మధ్య కొనసాగుతున్న వాణిజ్య యుద్ధానికి ఒక తాత్కాలిక విరామంగా, అలగే చైనా మీద మాత్రమే ప్రస్తుతం ప్రత్యక్ష యుద్ధానికి అమెరికా తలపడుతున్న సంకేతాన్ని ఇచ్చింది. ఈ పరిణామం తరువాత గ్లోబల్ మార్కెట్లు భారీగా పెరిగాయి. అయితే చైనా కాకుండా మిగతా వాణిజ్య భాగస్వాములపై ట్రంప్ విధించిన సుంకాలను ఎలాంటి విధంగా సడలించనున్నారన్న విషయంపై స్పష్టత అయితే ఇప్పటివరకూ లేదు.

ఈ చర్యతో అమెరికా స్టాక్ మార్కెట్లు, ముఖ్యంగా వాల్ స్ట్రీట్, ఈ ప్రకటన తరువాత ఆశాజనకంగా మారాయి. పెట్టుబడిదారుల ఆశలు కూడా బలపడ్డాయి ఈ నిర్ణయంతో. ఎస్ అండ్ పై 500 సూచీ ఏకంగా 9.5 శాతం పెరిగింది. ఇది సాధారణంగా ఒక సంవత్సరం మొత్తానికి సమానంగా పరిగణించదగిన పెరుగుదల. ఉదయం మార్కెట్ దిగజారుతున్నప్పటికీ, ట్రంప్ వాణిజ్య యుద్ధం గ్లోబల్ ఆర్థిక వ్యవస్థను మాంద్యంలోకి తీసుకెళ్తుందన్న ఆందోళనలతో, సోషల్ మీడియా వేదికగా వచ్చిన ఈ ప్రకటన తర్వాత పెట్టుబడిదారులు ఊపిరిపీల్చుకున్నారు. డౌ జోన్స్ ఇండస్ట్రియల్ అవరేజ్ ఏకంగా 2,000 పాయింట్లు, అంటే 5% మేర ఎగబాకింది. నాస్డాక్ కంపోజిట్ కూడా 6.8% మేర లాభపడింది. ఇటలీ విదేశాంగ మంత్రి అంటోనియో తజానీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య టారిఫ్లను 90 రోజుల పాటు తాత్కాలికంగా నిలిపివేసిన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం చర్చలకు అనుకూలంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 90 రోజుల పాటు టారిఫ్లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన తర్వాత, బ్రిటన్ శాంతంగా మరియు స్థిరంగా వాణిజ్య ఒప్పందంపై అమెరికాతో చర్చలు కొనసాగిస్తుందని డౌనింగ్ స్ట్రీట్ ప్రతినిధి తెలిపారు.

## 90 రోజుల సుంకాల సడలింపు మార్కెట్ కి టానిక్?

"అమెరికా మరియు చైనా మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతలు, ద్వైపాక్షిక వాణిజ్యంలో గణనీయమైన క్షీణతకు దారితీసే ప్రమాదం ఉన్నది. మా ప్రాథమిక అంచనాల ప్రకారం, ఈ రెండు దేశాల మధ్య వస్తువుల వాణిజ్యం సుమారు 80 శాతం తగ్గే అవకాశముంది," అని డబ్ల్యు టి ఓ డైరెక్టర్ జనరల్ ఎన్గోజీ ఒకొంజో-ఇవేలా ఒక ప్రకటనలో తెలిపారు. అమెరికా మరియు చైనా కలిసి ప్రపంచ వాణిజ్యంలో సుమారు 3 శాతం వాటాను కలిగి ఉన్నాయని, ఈ పోటీ పరిస్థితి "ప్రపంచ ఆర్థిక దృష్టికోణాన్ని తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదం ఉంది" అని ఆమె హెచ్చరించారు. ఈ 90 రోజుల గడువు కేవలం ఒక ఆర్థిక వ్యవస్థల మధ్య ఒత్తిడిని తగ్గించే అవకాశంగా మాత్రమే కాదు, అంతర్జాతీయ వాణిజ్య పరస్పర సంబంధాలను పునర్నిర్మించుకునే అవకాశం కూడా కావొచ్చు. 90 రోజుల పాటు టారిఫ్ల సడలించడం వలన పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగింది. మార్కెట్లు గమనిస్తే, టారిఫ్లు పెరగడం అనేది అస్థిరతకు చిహ్నంగా పరిగణించబడుతుంది. కాబట్టి, ట్రంప్ తీసుకున్న ఈ వెనక్కి అడుగు పెట్టుబడిదారులకు "ఈ ఉద్రిక్తత తగ్గనుంది" అనే సంకేతాన్ని ఇచ్చింది. ఇది షేర్ మార్కెట్కి తాత్కాలిక ఊపును ఇచ్చింది. టారిఫ్లు అంటే దిగుమతులపై అదనపు ఖర్చు. దీని ప్రభావం వినియోగదారులకు ధరల పెరుగుదల రూపంలో కనిపిస్తుంది. ట్రంప్ నిర్ణయం వలన ఈ ఖర్చులు తాత్కాలికంగా తగ్గిపోవడం వలన, ద్రవ్యోల్బణం కొంతవరకు నియంత్రించబడుతుంది. టారిఫ్లు తాత్కాలికంగా నిలిపివేయడం వలన, అనేక దేశాలు అమెరికాతో తిరిగి వాణిజ్య సంబంధాలు మెరుగుపరుచుకోవడానికి ప్రయత్నించవచ్చు. భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు, ఈ 90 రోజుల విరామం వాణిజ్య ఒప్పందాలు చేయడానికి ఒక 'విండో పీరియడ్'గా ఉపయోగపడుతుంది. భారత ఐటీ, ఔషధ, వ్యవసాయ రంగాలకు అమెరికా మార్కెట్ను మరింతగా అన్వేషించే అవకాశం ఉంటుంది. వాణిజ్య యుద్ధాలు కేవలం ఆర్థిక వ్యవస్థల మధ్య కాకుండా, దేశాల మధ్య రాజకీయ సంబంధాలను కూడా ప్రభావితం చేస్తాయి. టారిఫ్ల తగ్గడం అనేది రాజకీయ ఒత్తిడిని తగ్గించే మార్గం. ఇది జీ7, జీ20, డబ్ల్యు టి ఓ వంటి అంతర్జాతీయ వేదికలపై అమెరికా ప్రతిష్ఠను మెరుగుపరచగలదు. టారిఫ్ల సడలింపుతో ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్య ఒప్పందాలు మరింత మెరుగుపడతాయి. ఒకవేళ ట్రంప్ యొక్క ఈ నిర్ణయం సార్థకంగా ఉంటే, కొత్త వాణిజ్య ఒప్పందాల ప్రకారం దేశాలు తాము ఉత్పత్తి చేసే వస్తువుల ధరలను తక్కువగా ఉంచవచ్చు, దాంతో ప్రపంచ మార్కెట్లలో ఉత్పత్తులు మరియు సేవల ధరలు తగ్గిపోతాయి. ఇది వాణిజ్య వ్యూహాలను మరియు పెట్టుబడులను ఉత్ప్రేరేపిస్తుంది. భారతదేశం, బ్రెజిల్, మెక్సికో వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు ఈ 90 రోజుల గడువును తమ ఉత్పత్తుల మార్కెటింగ్ను పెంచడంలో ఉపయోగించుకోవచ్చు. ఈ దేశాలు అమెరికాకు తక్కువ పన్నుల ప్రతిపాదనలు సమర్పించవచ్చు, దీని ద్వారా అమెరికా తమ దిగుమతులను ఈ దేశాల నుండి ఎక్కువగా కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుంది. ఈ విధంగా, అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ ఆర్థిక వ్యవస్థను పటిష్టపరచుకోవడం ముమ్మరంగా జరుగుతుంది. అయితే చైనాపై మాత్రం టారిఫ్లు పెంచడమని ట్రంప్ ప్రకటించడం వలన అమెరికా-చైనా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతాయి. ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్థిక శక్తి అయిన చైనా మీద ఈ విధంగా ఒత్తిడి తేవడం వలన, పరోక్షంగా ఇతర దేశాలు ఎలాంటి వైఖరి అవలంబించాలో తెలియక గందరగోళంలో పడతాయి. ఈ అంశాలన్నీ ఒకవైపు ఆశావాహకంగానే కనిపిస్తూ ఉన్నా, ట్రాంప్ అస్థిర స్వభావం మాత్రం ఎప్పుడూ ప్రపంచాన్ని భయపెడుతూనే ఉంది. కేవలం చైనా మీదే కాలు దువ్వుతాడా లేక మధ్యలో అన్ని దేశాలపై కూడా ఆగ్రహ జ్వాలలు కురిపిస్తాడా? అన్న దాని మీద స్పష్టత లేకపోవడం వల్ల ఎప్పుడైనా ఈ పరిస్థితి తలకిందులు కూడా అయ్యే అవకాశం ఉంది.

# యూరప్ అన్ని రంగాల్లో కనుమరుగవుతుందా?

తేజస్వి
హైదరాబాద్

■ సహకార పరంగా ప్రతికూల మార్పులు ఎదుర్కొంటోంది ■ యూరోపియన్ దేశాల ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి రంగం అనేక సవాళ్లు ■ కరోనా మరణాల పెరుగుదల వలన పర్యాటక రంగానికి తీవ్ర నష్టం ■ సహజ వనరుల కొరత యూరోప్ ని వేధిస్తున్న అంశం ■ గత ఐదు ఏళ్లలో ఉత్పత్తి రంగంలో ప్రగతి అంతంత మాత్రమే

యూరప్ ఇటీవలి కాలంలో ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ, భద్రత, మరియు సహకార పరంగా ప్రతికూల మార్పులు ఎదుర్కొంటోంది. ఇది గత కొంతకాలంగా ఒక మాదిరి ఆర్థిక శక్తిగా ఉన్నా, కొన్ని ముఖ్యమైన అంశాలలో యూరోప్ స్థితి మరింత దిగజారిపోతూ వస్తూ ఉంది . ముఖ్యంగా, యూరోపియన్ దేశాలకు తమ స్వతంత్ర రక్షణ వ్యవస్థలు, ఉత్పత్తి రంగం, ఎగుమతులు మరియు సహజ వనరులు లేకపోవడం, వాటి కోసం ఇతర దేశాల మీద ఆధారపడటం వలన గణనీయమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటు న్నాయి. ఇంకా, యూరోప్ ముఖ్యంగా పర్యాటక రంగంపై ఆధారపడుతున్నది.

యూరప్కి తమ స్వతంత్ర రక్షణ వ్యవస్థ లేదు. గత కొన్ని దశాబ్దాలలో, యూరోపియన్ దేశాలు తమ భద్రతను ప్రదర్శించడంలో అమెరికా వంటి శక్తిమంతమైన దేశాలపై ఆధారపడినవి. అమెరికా అంతర్జాతీయ భద్రతా విధానాలలో ప్రధాన పాత్ర పోషిస్తుండడంతో, యూరోపియన్ దేశాలు నాటోకు అంగీకరిస్తూ వచ్చాయి. కానీ, ఈ విధానం ఇప్పుడు సవాలుగా మారింది. ముఖ్యంగా, ట్రంప్ అధ్యక్షత కాలంలో అమెరికా, యూరోపియన్ దేశాలకు తమ భద్రతా బడ్జెట్ను పెంచాలని సూచించింది. ఈ పరిణామం యూరప్కి మరింత స్వతంతర భద్రతా విధానాలను అభివృద్ధి చేయాలని ప్రేరణ ఇచ్చినా, ఇప్పటికీ అది సాధించడం జటిలమవుతోంది.

యూరోపియన్ దేశాల ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి రంగం ఇప్పుడు అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. గతంలో, యూరోప్ అధిక ఉత్పత్తి సామ-ర్థ్యంతో ఉన్నదే, కానీ ఇప్పుడు ఇది కాస్త తగ్గిపోతున్నది. ప్రస్తుతం, ఎక్కువగా సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడుతూ ఉన్నట్లు కనిపిస్తోంది. ముఖ్యమైన అంశం యూరోప్లో సహజ వనరుల కొరత. యూరోపియన్ దేశాలు, ముఖ్యంగా నూనె, గ్యాస్, ఖనిజాలు వంటి వనరులను ఇతర దేశాలపై ఆధారపడుతూ ఉన్నాయి. రష్యా మరియు సౌదీ అరేబియా వంటి దేశాల నుంచి నూనె, గ్యాస్ దిగుమతులు యూరోప్కి చాలా ముఖ్యమైనవి. అయితే, ఈ ఆధారపడే విధానం కూడా ఆర్థిక పరంగా యూరోప్ను ప్రమాదంలోకి నెట్టింది. సహజ వనరుల పరిమితిని దృష్టిలో పెట్టుకుంటే, యూరోపియన్ దేశాలు తమ ఆర్థిక వ్యవస్థలను మరింత బలపరచడం కోసం విభిన్న మార్గాలను అన్వేషించడం చాలా అవసరం. యూరోపియన్ దేశాలు చాలా పెద్ద భాగంలో పర్యాటక రంగంపై ఆధారపడుతున్నాయి. ఇటలీ, స్పెయిన్, ఫ్రాన్స్, గ్రీస్ వంటి దేశాలు పర్యాటకులను ఆకర్షించే శక్తి కలిగి ఉన్నాయి. ఈ రంగం యూరోపియన్ ఆర్థిక



వ్యవస్థలో చాలా కీలకంగా మారింది, అయితే, కరోనా మహమ్మారి సమయంలో ఈ రంగం తీవ్రంగా ప్రభావితమైంది. ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులకు ప్రయాణం చేయడానికి అనుమతులు, భయాలు, మరణాల పెరుగుదల వలన పర్యాటక రంగంచాలా నష్టపోయింది.

పర్యాటక రంగంపై ఈ ఎక్కువ ఆధారపడటం, ఇప్పుడు యూరోపియన్ దేశాలకు పెద్ద సవాళ్లను ఏర్పడుతోంది. దేశాల ఆర్థిక వ్యవస్థలను పటిష్టం చేసేందుకు, యూరోపియన్ దేశాలు పర్యాటక రంగంపై ఆధారపడకుండా మరింత స్వతంతర ఆర్థిక మార్గాలను అభివృద్ధి చేయాలని భావిస్తున్నాయి. యూరోపియన్ దేశాలు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం కోసం "యూరోపియన్ సంగన్ వీసాను ఆన్-అరైవల్ వీసాగా మార్చే" ఆలోచనను ముందుకు తెచ్చాయి. దీని ద్వారా, పర్యాటకులు తమ ప్రయాణ సమయంలో వీసా పొందగలుగుతారు, ఇది పర్యాటకులకు మరింత సులభతరం చేస్తుంది. ఈ మార్పు యూరోపియన్ దేశాలు మరింత పర్యాటకులను ఆకర్షించడానికి సహాయపడుతుంది.


యూరప్ లోని ప్రధాన దేశాలు గత ఐదు సంవత్సరాలలో ఉత్పత్తి రంగంలో అంతగా ప్రగతి సాధించలేకపోయాయి. 2008 ఆర్థిక సంక్షోభం తర్వాత, యూరోప్ ఈ సమస్యను అధిగమించడానికి ప్రయత్నించింది, కానీ అనేక కారణాల వలన ఉత్పత్తి రంగం తన స్థితిని నిలబెట్టుకోలేకపోయింది. ఈ లోపమే ఆర్థిక వ్యవస్థకు పెద్ద సమస్యగా మారింది. జర్మనీ, ఫ్రాన్స్ వంటి ప్రముఖ ఆర్థిక శక్తులు కూడా గణనీయ-మైన ఉత్పత్తి సామర్థ్యాన్ని కోల్పోయాయి. ఇప్పటికీ, ఈ దేశాలు అత్యధికంగా సాంకేతిక,సేవా రంగాల్లో వెనుకబడే ఉన్నాయి. ప్రపంచంలో ఇతర దేశాలు, ముఖ్యంగా చైనా, భారతదేశం వంటి దేశాలు, అనేక పరిశ్రమలలో ఎక్కువగా పోటీ చేయడం వలన, యూరప్ అలా నిలబడలేకపోయింది. ఇవి యూరప్ ఆర్థిక వ్యవస్థను కుదిపేశాయి. స్వతంత్ర పరిశ్రమల అభివృద్ధి కూడా దేశీయంగా మరింత ప్రాధాన్యం పొందే విధంగా మారిపోలేదు.

యూరోపియన్ దేశాలు పర్యాటక రంగంపై మాత్రమే ఆధారపడటం వల్ల యూరప్ ఆర్థిక వ్యవస్థ బలపడదు. బలమైన ఆర్థిక వ్యవస్థను పెంచుకునేందుకు తమ ఉత్పత్తి రంగాన్ని అభివృద్ధి చేయాలి. ఆర్థిక స్వతంతరతను కాపాడుకోవడం కోసం, తమ సహజ వనరులను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి.

రక్షణ వ్యవస్థను మరింత స్వతంతరంగా బలపరిచేందుకు యూరోపియన్ దేశాలు ఎప్పటికప్పుడు నూతన విధానాలు తీసుకోవాలి. ఉత్పత్తి రంగాన్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచడం, సహజ వనరులను మరింత సమర్థవంతంగా ఉపయోగించడం, పర్యాటక రంగంపై ఆధారపడకుండా మరింత ఉత్పత్తి, ఎగుమతులను పెంచడం ద్వారా, యూరోపియన్ దేశాలు తమ ఆర్థిక వ్యవస్థను మరింత బలపరచుకోవచ్చు.

యూరోపియన్ దేశాలు తమ స్వతంతర భద్రతా వ్యవస్థలను స్థాపించాలి. నాటో సమ్మేళనంలో ఆధారపడే విధానాన్ని మినహాయించి, యూరప్ తమ స్వంత సైనిక శక్తులను పెంచుకోవాలి. భద్రతా రంగంలో సాంకేతికత ఆధారిత పరికరాలు, సైబర్ భద్రత, ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరిరక్షణను ప్రధానంగా అభివృద్ధి చేయాలి. సహజ వనరులపై ఆధారపడడం తగ్గించి, ఆర్థిక వ్యూహాలను విస్తరించే ఆలోచన చేయాలి. పరిశ్రమల అభివృద్ధి కోసం నూతన పెట్టుబడులను ప్రోత్సహించాలి. సాంకేతిక పరిజ్ఞానంలో మరింత అభివృద్ధి చేయడం, పరిశ్రమల విస్తరణకు మద్దతు ఇవ్వడం అవసరం. పర్యాటక రంగానికి బదులు, ఇతర విభాగాల్లో పెట్టుబడులను పెంచడం. సేవల రంగం, టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఆరోగ్య పరిశ్రమలు వంటి ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించడం. పర్యావరణ స్నేహపూర్వక శక్తి వనరులను అభివృద్ధి చేయడం చేయాలి. దేశీయ వనరులపై ఆధారపడకుండా, స్వతంతరమైన శక్తి సంబంధిత పరిశ్రమలనుకూడా రూపొందించే దిశగా పని చేయాలి.

# జమిలి ఎన్నికలతో లాభమా.. నష్టమా?



డా. తారకేశ్వరరావు ఇప్పిలి
9441130082

■ రాజకీయ వ్యవస్థలో ఓ విప్లవాత్మక మార్పు తథ్యం ■ రాజకీయ వ్యయం తగ్గడం,, పాలనలో స్థిరత్వం ఉంటుందన్న అధికార పక్షం ■ సమాఖ్య స్వతంత్రతను దెబ్బతీసే అవకాశం ఉందంటున్న విపక్షం ■ 1957, 1962, 1967లో కూడా కొనసాగిన జమిలీ విధానం ■ సుమారు ₹1.35 లక్షల కోట్లకు పెరిగిన 2024 ఎన్నికల ఖర్చు ■ ఈ కర్చుల నిలువరణ కోసమైనా జమిలీ తప్పని సరి

భారతదేశ రాజకీయ వ్యవస్థలో ఓ విప్లవాత్మక మార్పునకు మార్గదర్శకంగా నిలిచే "ఒకే దేశం, ఒకే ఎన్నిక" (జమిలి ఎన్నికలు) ప్రతిపాదనపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ విధానం అమలుచేస్తే, ఒకేసారి లోక్సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగడంతో రాజకీయ వ్యయం తగ్గడమే కాకుండా, పాలనలో స్థిరత్వం నెలకొంటుందని ప్రభుత్వం అంటోంది. కానీ, ప్రతిపక్షాలు మాత్రం ఇది భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాఖ్య స్వతంత్రతను దెబ్బతీసే అవకాశం ఉందని ఆరోపిస్తున్నాయి.

భారతదేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యం. ఇక్కడ జరిగే ఎన్నికలు అత్యంత ముఖ్యమైనవి. ప్రతి ఏటా ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. దీని వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలనా పనుల కంటే ఎన్నికల ప్రచారంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఒక రాష్ట్ర ఎన్నికలు ముగిశాక, మరొక రాష్ట్ర ఎన్నికలు వచ్చేస్తాయి. దాంతో, ఎప్పుడూ ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడుతోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు మోదీ ప్రభుత్వం "ఒకే దేశం, ఒకే ఎన్నిక" ప్రతిపాదనను తెరపైకి తెచ్చింది. కానీ, దీని అమలు ఎంతవరకు సాధ్యమవుతుంది? దీని వల్ల దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రభావం పడుతుందా? అనేక ప్రశ్నలు ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

చరిత్రలోకి వెళితే... భారతదేశంలో మొదటిసారిగా 1952లో సాధారణ ఎన్నికలు జరిగాయి. ఆ సమయంలో లోక్సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి వచ్చాయి. 1957, 1962, 1967లో కూడా ఇదే విధానం కొనసాగింది. కానీ, 1968-69 నాటికి కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తమ పదవీ కాలం పూర్తవ్వక ముందే కూలిపోయాయి. ఆ సమయంలో, అసెంబ్లీ రద్దు చేయడం వల్ల కొన్ని రాష్ట్రాల్లో మధ్యంతర ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదే తీరుగా, లోక్సభలో అవిశ్వాస తీర్మానాలు వచ్చి పార్లమెంటు వ్యవస్థలో అస్థిరత పెరిగిపోయింది. దాంతో, "ఒకే దేశం, ఒకే ఎన్నిక" పద్ధతి పూర్తిగా చెదిరిపోయింది.

ప్రస్తుతం జరిగే ఎన్నికల వల్ల ప్రభుత్వ నిధులు అత్యధికంగా ఖర్చువుతున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం ప్రకారం, 2019 లోక్సభ ఎన్నికలకు సుమారు ₹60,000 కోట్లు ఖర్చు అయినట్లు అంచనా. 2024 లోక్సభ ఎన్నికల ఖర్చు ఈ సంఖ్యను దాటింది. సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ (%జమీ%) అంచనాల ప్రకారం, 2024 ఎన్నికల ఖర్చు సుమారు ₹1.35 లక్షల కోట్లకు పెరిగింది. ఇది 2019 ఎన్నికల ఖర్చుతో తాజా రెట్టింపు కంటే ఎక్కువ. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు కూడా ఇదే స్థాయిలో ఖర్చుతో సాగుతున్నాయి. ఒకేసారి ఎన్నికలు జరిగితే, ఈ వ్యయాన్ని తగ్గించవచ్చు. అంతేకాదు, ప్రైవేట్ రంగం కూడా ఎన్నికల ఖర్చు కోసం భారీగా నిధులను వినియోగిస్తోంది. రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారం కోసం విస్తృతంగా ఖర్చు చేస్తున్నాయి. దీని ప్రభావం కంపెనీల పెట్టుబడుల మీద పడుతుంది. ఎన్నికలు తక్కువ కాలంలో జరిగితే ఆర్థిక వ్యవస్థ కూడా స్థిరంగా కొనసాగుతుంది.

**ఇప్పుడే ఎందుకు అవసరం?**

అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు ప్రతి నాలుగేళ్లకోసారి జరుగుతాయి. ప్రజలు ఆ సమయంలోనే తమ ప్రతినిధులను కూడా ఎన్నుకుంటారు. యూకేలో కూడా హౌస్ ఆఫ్ కామన్స్ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తున్నారు. దక్షిణాఫ్రికాలో ప్రతి ఐదేళ్లకోసారి పార్లమెంటరీ ఎన్నికలు, ప్రావిన్షియల్ (రాష్ట్ర స్థాయి) ఎన్నికలు ఒకేసారి జరుగుతాయి. ఈ విధానం వల్ల పాలనా వ్యవస్థలో స్థిరత్వం పెరగడంతో పాటు, రాజకీయ ఖర్చులు తగ్గాయి. భారతదేశం కూడా ఇదే మార్గాన్ని అనుసరించాలనే వాదన కొనసాగుతోంది.

ఈ విధానం అమలైతే ఎన్నికల నిర్వహణకు అయ్యే ఖర్చు భారీగా తగ్గుతుంది. ప్రస్తుతం, వరుసగా జరిగే ఎన్నికల కారణంగా వేల కోట్ల రూపాయలు ఖర్చువుతున్నాయి. ఒకేసారి ఎన్నికలు జరిగితే ఈ వ్యయం తగ్గిపోయి అభివృద్ధి పనులకు ప్రభుత్వ నిధులను ఉపయోగించేందుకు వీలు కలుగుతుంది. మరో ముఖ్యమైన అంశం, అభివృద్ధి పనులకు కలిగే ఆటంకం తొలగిపోతుంది. ఎన్నికల సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (%వీజజ%) అమలులోకి వస్తుంది. దీంతో, కొత్తగా సంక్షేమ పథకాలు ప్రకటించడానికి, కొత్త ప్రాజెక్టులను అమలు చేయడానికి ప్రభుత్వం పరిమితులు ఎదుర్కొంటుంది. ఎన్నికల వ్యవధి తగ్గితే పాలనా వ్యవస్థ వేగంగా ముందుకు వెళ్లే అవకాశం ఉంటుంది. ప్రజలకు కూడా ఈ విధానం వల్ల సౌలభ్యం ఉంటుంది. ప్రస్తుతం, ఓటర్లు రాష్ట్ర స్థాయిలో ఓటేయాలి, కొన్ని నెలల తర్వాత పార్లమెంటరీ ఎన్నికల్లో ఓటేయాలి. అయితే, ఒకేసారి ఎన్నికలు జరిగితే ప్రజలకు ఎన్నికల ప్రక్రియలో మళ్లీ మళ్లీ పాల్గొనాల్సిన అవసరం ఉండదు. ఈ విధానం అమలుచేయడం అంటే అంత సులభమైన విషయం కాదు. భారతదేశం ఒక సమాఖ్య వ్యవస్థ. రాష్ట్రాలకు తమ స్వతంత్ర పాలనా వ్యవస్థ ఉంటుంది. ఒకేసారి ఎన్నికలు జరిగితే, రాష్ట్ర ప్రభుత్వాల స్వతంత్ర దెబ్బతినే ప్రమాదం ఉందని ప్రతిపక్ష పార్టీలు అంటున్నాయి.

**సాంకేతిక సమస్యలు - ఎలా ఎదుర్కొనాలి?**

భారతదేశం వంటి భారీ జనాభా ఉన్న దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన సాంకేతిక సామర్థ్యం అందుబాటులో ఉందా అనే ప్రశ్న తలెత్తుతుంది. ప్రస్తుతం దేశంలో 10 లక్షలకు పైగా పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. వీటిలో ఎన్నికలు జరిగేందుకు వేలాది మంది అధికారులను నియమించాల్సి ఉంటుంది. ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే, భద్రతాపరంగా భారీ సవాళ్లు తలెత్తవచ్చు. ఇవి అధిగమించేందుకు ముందుగానే సరైన ప్రణాళికలు రూపొందించాలి. దేశవ్యాప్తంగా ఈవీఎంలను అధునాతనంగా మార్చాలి. అలాగే, ఓటింగ్ కేంద్రాల్లో భద్రతను పెంచాలి.

కాంగ్రెస్, డీఎంకే, సమాజ్వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ లాంటి ప్రతిపక్షాలు ఈ ప్రతిపాదనపై తీవ్రంగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఇది ఫెడరల్ వవస్థకు వ్యతిరేకంగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను దెబ్బతీసే అవకాశముందని అంటున్నారు. అంతేకాదు, ప్రజలు స్థానిక అంశాలను గమనించకుండా, జాతీయ స్థాయిలో మాత్రమే ఓటింగ్ చేసే ప్రమాదం ఉందని కూడా చెబుతున్నారు. కాని ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మాత్రం దీన్ని ఒక పెద్ద సంస్కరణగా చూస్తోంది. దేశ ప్రజలకు ఇది మంచి మార్గమని, ఎన్నికల ఖర్చును గణనీయంగా తగ్గించడంలో ఇది కీలకంగా మారుతుందని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. అభివృద్ధి వేగాన్ని పెంచడానికి ఈ విధానం ఉపయోగపడుతుందని కేంద్రం చెబుతోంది.


ఈ ప్రతిపాదన అమలు చేయడానికి ముందుగా అన్ని రాజకీయ పార్టీలను చర్చలకు ఆహ్వానించాలి. రాష్ట్ర ప్రభుత్వాలు తమ హక్కులను కోల్పోవని, వారి స్వతంత్రతను కాపాడుతామని కేంద్రం భరోసా కల్పించాలి. చిన్న పార్టీలను మట్టికరిపించకుండా వారికి ప్రచార అవకాశాలు కల్పించేలా చట్టాలను రూపకల్పన చేయాలి. సాంకేతిక సవాళ్లను అధిగమించేందుకు ఎన్నికల సంఘం ముందుగానే అవశ్యకమైన పథకాలను రూపొందించాలి. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల సరఫరా, భద్రతా చర్యలు, డేటా నిర్వహణ లాంటి అంశాల్లో సమగ్ర ప్రణాళిక రూపొందించాలి. రాష్ట్ర ప్రభుత్వాలు కూలిపోయినా, లోక్సభ రద్దైనా మళ్లీ మధ్యంతర ఎన్నికలు జరగకుండా ఉండేలా చట్టాలను రూపొందించవచ్చు. దీని వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత మెరుగుపడుతుంది.

**రాజ్యాంగ సవరణ - ఎంతవరకు సాధ్యం?**

"ఒకే దేశం, ఒకే ఎన్నిక" విధానాన్ని అమలు చేయాలంటే, భారత రాజ్యాంగంలో అనేక మార్పులు చేయాలి. ప్రస్తుత రాజ్యాంగ ప్రకారం, రాష్ట్రాలు స్వతంత్రంగా తమ అసెంబ్లీ కాలవ్యవధిని నిర్ణయించుకోవచ్చు. అయితే, కొత్త మార్పులు చేస్తే రాష్ట్రాల హక్కులకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. ఇందుకోసం కేంద్రం, రాష్ట్రాల మధ్య సమగ్ర చర్చలు జరపాలి. అన్ని రాజకీయ పార్టీలు ఒకే వేదికపై వచ్చి దీనిపై ఒక అవగాహనకు రావాలి. అలా కాకుండా, కేంద్రం ఒంటరిగా దీన్ని అమలు చేయాలని చూస్తే ప్రతిపక్ష పార్టీలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేయవచ్చు.

భారతదేశం వంటి పెద్ద ప్రజాస్వామ్యంలో ఏ చిన్న మార్పు చేసినా, అది దేశవ్యాప్తంగా భారీ ప్రభావం చూపుతుంది. ఒకేసారి ఎన్నికలకు మద్దతిచ్చేవారు దీని వలన వ్యయ తగ్గింపు, పరిపాలనా స్థిరత్వం, సమ-ర్థవంతమైన పాలన వంటి ప్రయోజనాలను ముందుకు తెస్తున్నారు. విమర్శకులు ఈ విధానం సమాఖ్య వ్యవస్థను బలహీనపరచవచ్చని, ప్రాంతీయ ప్రాతినిధ్యాన్ని తగ్గించవచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సార్వభౌమ, కార్యనిర్వాహక, రాజకీయ పరమైన ప్రభావాలను పరిగణనలోకి తీసుకుంటే, ఏకకాల ఎన్నికలను అమలు చేయడానికి ముందు విస్తృతమైన చర్చలు, ప్రజాభిప్రాయం సేకరణ, గట్టి భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ కీలక ఎన్నికల సంస్కరణ దిశగా ముందుకు సాగుతున్నప్పుడు, పరిపాలనా సమర్థత, ప్రజాస్వామిక వైవిధ్యానికి మధ్య సమతుల్యత సాధించగలమా? లేక పరిపాలనా సౌలభ్యం కోసం దేశ ఎన్నికల బహుముఖత్వం వెనుకబడిపోతుందా? అనే ప్రశ్నపై సమగ్ర చర్చ అవసరం.

# ట్రంప్ దెబ్బకు కంపించిన మార్కెట్.



నిన్న ప్రపంచ మార్కెట్ ఏనుగులు కుమ్మేసిన అరటి తోటలా తయారైంది. ఒక్క భారత్ స్టాక్ మార్కెట్ లోనే పదమూడు లక్షల కోట్ల రూపాయల మేరకు మదుపరులు నష్టపోయారు. మిగతా దేశాల పరిస్థితి కూడా ఇదే. కోవిడ్ తర్వాత మార్కెట్ ఈ రేంజ్ లో నష్టపోవడం ట్రంప్ నిర్ణయాల ప్రభావమే. ఆయన స్వంత దేశం కూడా ఇలానే నష్టాన్ని చవి చూసింది. అమెరికాలో పలు చోట్ల ఆయనకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిగాయి. బ్లాక్ మండే గా చరిత్రలో నిలిచిపోయేలా నిన్నటి మార్కెట్ దివాళా కు కర్త,కర్మ,క్రియ గా ట్రంప్ ఒక్కడే నిలవడం విశేషం. అయినా అందుకు ఆయన గర్వపడినట్టే ఉన్నారు. మళ్లీ చైనా ను బెదిరిస్తున్నారు.. మరిన్ని సుంకాలు ఆ దేశపు ఎగుమతులపై పెంచుతానంటూ.

మార్కెట్ మహా పతనానికి కారణం ప్రపంచ వాణిజ్యం నిలకడ పై మదుపరుల్లో భయం నెలకొనడం. అది సకారణమే. అమెరికా మొదలెట్టిన సుంకాల పెంపు, వాటికి ప్రతిగా పలు దేశాలు తలపెట్టిన ప్రతీకార సుంకాల పెంపుతో వాణిజ్యం ఒడిదుడుకులకు లోనయ్యింది. ఎగుమతులు, దిగుమతుల లావాదేవీలు ఒక్కసారిగా ప్రభావితం అయ్యాయి. ఇవి మరింతగా క్లిష్టతరమౌతాయి తప్ప, సాఫీగా సాగే సూచనలు లేవు. తనకున్న ఎమర్జెన్సీ అధికారాలు ఉపయోగించి మరీ సుంకాల పెంపు చేపట్టిన ట్రంప్ వెనకడుగు వెయ్యడు. గత్యంతరం లేని ఇతర దేశాలు తామూ ఈ యుద్ధంలోకి దిగక తప్పదు. ఇప్పటికే రొయ్యల ఎగుమతులపై ప్రభావం చూపడం వల్ల ఆంధ్రప్రదేశ్ రైతు నష్టపోవడం మొదలైంది. ప్రధాని ని ఆదుకోమని కోరడం జరిగింది. మిగతా వస్తు, సేవల రంగాలు కూడా కుదుపు కు లోనవుతాయి. ఇప్పటికీ సంయమనం చూపిస్తున్న భారత్ కూడా నేడో రేపో వాణిజ్యం కాపాడుకొనేలా చర్యలు తీసుకోక తప్పదు. లావాదేవీలకు ప్రత్యామ్నాయ మార్కెట్ లను అన్వేషించక తప్పదు. అమెరికా చలువ తో ప్రపంచీకరణ వెనకడుగు వేసి, ప్రాంతీయ వాణిజ్యం, రక్షణాత్మక వైఖరి తో కూడిన ద్వైపాక్షిక వ్యాపారం వైపు ప్రపంచ దేశాలు నడుస్తాయి. కొత్త స్నేహాలు, కొత్త వ్యూహాలతో ఈ గడ్డు రోజుల్ని అధిగమించడం, అమెరికా ను దారిలోకి తేవడం కొంత ఆర్థిక పుష్టి ఉన్న దేశాలకు కష్టం కాదు. ఎంతవరకూ ఆ దిశగా ఆలోచిస్తాయో ఇప్పుడే చెప్పలేం.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.
9440836931.

# బిజినెస్



## 17న వివో వి50ఈ ని ప్రారంభం



వినూత్న ప్రపంచ స్మార్ట్ఫోన్ బ్రాండ్ అయిన వివో, ఈరోజు దాని స్టైలిష్ వి సిరీస్కు తాజా చేరిక అయిన వి50 ఈ ని ఆవిష్కరించింది. తదుపరి స్థాయి పోర్ట్రెయిట్ లక్షణాలను విలాసవంతమైన డిజైన్తో కలిపి, వివో వి50ఈ సోనీ మల్టీఫోకల్ ప్రో పోర్ట్రెయిట్ కెమెరా సిస్టమ్ మరియు 50 ఎంపి ఐ-ఎఎఫ్ గ్రూప్ సెల్ఫీ కెమెరాతో అసాధారణమైన స్మార్ట్ఫోన్ అనుభవాన్ని అందిస్తుంది. లీనమయ్యే అనంత వీక్షణ అనుభవాన్ని రుజువు చేస్తూ, ఈ స్మార్ట్ఫోన్ అల్ట్రా-స్లిమ్ క్వాడ్-కర్వ్ డిస్ప్లే మరియు కేవలం 0.739 సెం.మీ.1 కొలిచే సొగసైన బాడీతో వస్తుంది.స్థానిక వినియోగదారుల అవసరాలు మరియు ప్రాధాన్యతలను తీర్చడానికి వివో నిరంతరం ప్రయత్నిస్తున్నందుకు అనుగుణంగా, వివో %ఎ50వ% ని రెండు సొగసైన రంగులలో - సఫైర్ బ్లూ మరియు పెర్ల్ వైట్ - లగ్జరీ మరియు స్టైల్ను ప్రతిబింబించేలా రూపొందించింది.వివో వి50ఈ ధర 8 జిబి ం 128 జిబి వేరియంట్రూ 28,999 (పన్నులతో సహా) మరియు 8 జిబి ం 256 జిబి వేరియంట్ రూ30,999 (పన్నులతో సహా) గా ఉంటుంది.ఇది ఏప్రిల్ 17 నుండి వివ అధికారిక వెబ్సైట్, ఫ్లిప్కార్ట్, అమెజాన్ మరియు అన్ని భాగస్వామి రిటైల్ స్టోర్లలో అమ్మకానికి వస్తుంది.

## సింబయోసిస్ ఎంట్రెన్స్ దరఖాస్తులకు 12న ఆఖరు



సింబయోసిస్ ఇంటర్నేషనల్ (డీమ్డ్ యూనివర్సిటీ)కు చెందిన ప్రతిష్ఠాత్మక సంస్థ సింబయోసిస్ సెంటర్ ఫర్ మేనేజ్మెంట్ స్టడీస్ (%రాజమీా%) తమ ప్రతిష్ఠాత్మక బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ ( ప్రోగ్రామ్ రిజిస్ట్రేషన్ తుది గడువు సమీపిస్తోందని చేరబోయో విద్యార్థులకు గుర్తు చేస్తోంది. సింబయోసిస్ ఎంట్రెన్స్ టెస్ట్ కోసం అభ్యర్థులు ఏప్రిల్ 12, 2025 లోపు రిజిస్టర్ చేసుకోవాలి.రిజిస్ట్రేషన్ తుది గడువు సమీపిస్తున్న సందర్భంలో డాక్టర్ ఆద్య శర్మ, పుణే డైరెక్టర్ మాట్లాడుతూ, "భవిష్యత్ గురించి ఆలోచించే ఈ డైనమిక్ వాతావరణంలో చేరాలనుకునే వేలాది మంది విద్యార్థులను ప్రతీ సంవత్సరం మేము చూస్తుంటాం. రిజిస్టర్ చేసుకునేందుకు గడువు కొన్ని రోజులే ఉంది కాబట్టి ఈ అవకాశాన్నిఎవరూ కోల్పోకూడదని మేము కోరుకుంటున్నాం" అన్నారు.

## డాల్బీ సినిమా తీసుకువస్తున్న లేబరేటరీస్




లీనమయ్యే వినోద అనుభవాన్ని అందించడంలో అగ్రగామిగా ఉన్న డాల్బీ లాబొరేటరీస్, ఇంటర్నేషనల్ కంపెనీ, ఈ ఏడాది భారతదేశానికి డాల్బీ సినిమాని తీసుకువస్తున్నట్లు ప్రకటించింది. ఇది ప్రీమియం సినిమా అనుభవంలో కొత్త శకానికి నాంది పలుకుతుంది. పుణెలోని సిటీ ప్రైడ్, హైదరాబాద్లోని అల్లు సినీప్లెక్స్, తిరుచ్చిలోని ఎల్ఏ సినిమా, బెంగళూరులోని ఏఎంబీ సినిమాస్, కొచ్చిలోని ఈవీఎం సినిమాస్తో పాటు ఉలిక్కల్లోని జి సినీప్లెక్స్ భారతదేశంలో డాల్బీ సినిమా స్క్రీన్లను ప్రారంభించిన మొదటి ఆరు ఎగ్జిబిటర్లు. సినిమా ప్రేక్షకులకు ప్రీమియం సినిమా సమర్పణ, డాల్బీ సినిమా అత్యాధునిక చిత్రాన్ని, ధ్వనిని మిళితం చేస్తుంది. డాల్బీ విజన్తో, ఈ చిత్రం అద్భుతమైన ప్రకాశాన్ని, ముదురు రంగులతో సజీవంగా అందిస్తుంది.

"భారతదేశంలో డాల్బీ సినిమా ప్రారంభం దేశ వినోద రంగానికి కీలకమైన క్షణం" అని డాల్బీ లాబొరేటరీస్ వరల్డ్వైడ్ సినిమా సేల్స్ మరియు పార్ట్నర్ మేనేజ్మెంట్ వైస్ ప్రెసిడెంట్ మైఖేల్ ఆర్చర్ పేర్కొన్నారు. "భారతీయ ప్రేక్షకులు సినిమాల పట్ల మక్కువ కలిగి ఉంటారు. డాల్బీ సినిమా అనేది అత్యుత్తమంగా సినిమాను చూపించే అనుభవం. దేశంలో 2014లో మొదటి డాల్బీ సినిమా ప్రారంభమైనప్పటి నుంచి, డాల్బీ సినిమా వేగంగా అభివృద్ధి చెందగా, 35 ఎగ్జిబిటర్ భాగస్వాములను, 14 దేశాలలో కలిగి ఉంది. ఈ ప్రకటన సినిమా కథా కథనాలను ముందుకు తీసుకెళ్లడం, అసాధారణ వినోద అనుభవాలను అందించడానికి చిత్ర రూపకర్తలు, స్టూడియోలు మరియు ప్రదర్శకులతో చేరువగా పనిచేయడం పట్ల మా నిబద్ధతను నొక్కి చెబుతుంది" అని వివరించారు.

## 'ఛార్జ్ మై ఆడి' పేరుతో 6,500ం ఛార్జింగ్ పాయింట్‌లు




ముంబై/హైదరాబాద్ : జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆడి, తన సెగ్మెంట్-మొదటి 'ఛార్జ్ మై ఆడి' చొరవలో భాగంగా దేశవ్యాప్తంగా 6,500ం ఛార్జింగ్ పాయింట్‌లను అధిగమించి, ఎలక్ట్రిక్ వెహికల్ ఈవీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో పరివర్తనాత్మక పురోగతిని ప్రకటించింది. దేశంలో లగ్జరీ ఈవీ స్వీకరణను వేగవంతం చేయడానికి బ్రాండ్ 16 మంది కొత్త భాగస్వాములను జోడించింది. వీటిలో 75ం% స్థానాలు డిసి ఫాస్ట్ ఛార్జింగ్ టెక్నాలజీని కలిగి ఉన్నాయి, నెట్‌వర్క్ సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి, ఛార్జింగ్ సమయాన్ని తగ్గించడానికి మరియు భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు పెరుగుతున్న డిమాండ్‌కు మద్దతుగా రూపొందించబడింది.దశ-%××% విస్తరణ హైవేలు, అర్బన్ హబ్‌లు మరియు వాణిజ్య గమ్యస్థానాలతో సహా వ్యూహాత్మక ప్రదేశాలలో 5,500ం కొత్త ఛార్జింగ్ పాయింట్‌లను జోడించింది, ఆడి ఇ-ట్రాన్ యజమానులు అతుకులు లేని సుదూర ప్రయాణం మరియు రోజువారీ ప్రయాణాలను ఆస్వాదించడాన్ని నిర్ధారిస్తుంది.

ఆడి ఇండియా హెడ్ మిస్టర్ బల్బీర్ సింగ్ ధిల్లాన్ మాట్లాడుతూ, "భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల స్వీకరణ వేగవంతం అవుతున్నందున, బలమైన ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం చాలా కీలకం, మరియు 6,500కి పైగా ఛార్జింగ్ పాయింట్‌లు మరియు డిసి ఫాస్ట్ ఛార్జర్‌లపై దృష్టి సారిస్తూ, మేము సౌలభ్యాన్ని పెంచుతున్నాము, ఛార్జింగ్ సమయాలను తగ్గించి, మా కస్టమర్‌లకు రెండవ దశ యాక్సెసిబిలిటీని విస్తరిస్తున్నాము. ఈవీ యాజమాన్య అనుభవాన్ని పెంపొందించడంలో ఒక ప్రధాన ముందడుగు, ఈ ప్రయాణంలో మా భాగస్వాములు అంతర్భాగంగా ఉంటారు మరియు మేము కలిసి ఎలక్ట్రిక్ మొబిలిటీ వైపు మళ్లేందుకు ఎదురుచూస్తున్నామన్నారు.

## ఆశ్రయ్ విశ్రాంతి కేంద్రాలను విస్తరించనున్న అమెజాన్



అమెజాన్ ఇండియా 2025 సంవత్సరాంతానికి భారతదేశం అంతటా తమ ఆశ్రయ్ కేంద్రాల నెట్వర్క్ను 100కు విస్తరించేందుకు తగిన ప్రణాళికలు ఈరోజు ప్రకటించింది. ఈ-కామర్స్ , లాజిస్టిక్స్ రంగాలలోని డెలివరీ అసోసియేట్లకు ఎయిర్ కండిషన్డ్ సీటింగ్, శుభ్రమైన తాగునీరు, ఎలక్ట్రోలైట్లు, మొబైల్ ఛార్జింగ్ పాయింట్లు, వాష్రూమ్లు, ప్రథమ చికిత్స కిట్లు మరియు రిఫ్రెష్మెంట్ సౌకర్యాలను అందించే ప్రత్యేక విశ్రాంతి కేంద్రాలు, ఆశ్రయ్ కేంద్రాలు. ఈ ప్రయత్నం పరిశ్రమలోనే తొలిసారిగా జనసమ్మర్థం ఉన్న ప్రాంతాల్లో డెలివరీ అసోసియేట్లు , లాజిస్టిక్స్ భాగస్వాములకు ప్రత్యేక విశ్రాంతి కేంద్రాలను అందించడానికి రూపొందించబడింది. పెట్రోల్ పంపులు , వాణిజ్య అద్దె స్థలాల వద్ద ఉన్న ఈ కేంద్రాలు అవసరమైన సౌకర్యాలను కలిగి ఉంటాయి . ఆశ్రయ్ కేంద్రాలు వారంలో 7 రోజులు, ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పనిచేస్తాయి, ఇక్కడకు వచ్చిన డెలివరీ అసోసియేట్లకు ప్రతి సందర్శనకు 30 నిమిషాల వరకు ఉచితంగా గడిపే అవకాశం అందిస్తారు . ఏ సమయంలోనైనా 15 మంది వరకు ఇక్కడ విశ్రాంతి తీసుకునే సామర్థ్యం ఉంటుంది. ఈ కేంద్రాలు సౌకర్యవంతమైన పార్కింగ్ స్థలాలను కూడా అందిస్తాయి.

అమెజాన్ వద్ద ఇండియా %డ% ఆస్ట్రేలియా ఆపరేషన్స్ విపి అభినవ్ సింగ్ మాట్లాడుతూ, "డెలివరీ అసోసియేట్ల ఆరోగ్యం, శ్రేయస్సు మరియు సౌకర్యం మాకు ప్రధానం. ఆశ్రయ్ కేంద్రాలు స్వచ్ఛమైన తాగునీరు, ప్రథమ చికిత్స వస్తు సామగ్రి మరియు ఛార్జింగ్ పాయింట్లు వంటి ముఖ్యమైన సౌకర్యాలతో ఎయిర్ కండిషన్డ్ విశ్రాంతి ప్రాంగణాలను అందిస్తాయి. ఈ సౌకర్యాలు డెలివరీ అసోసియేట్లు తమ బిజీ షెడ్యూల్లలో సౌకర్యవంతంగా మరియు సురక్షితంగా ఉండటానికి సహాయపడతాయి. ఈ-కామర్స్ , లాజిస్టిక్స్ పర్యావరణ వ్యవస్థలోని డెలివరీ అసోసియేట్లకు ఈ సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావటం , మొత్తం లాజిస్టిక్స్ కమ్యూనిటీకి మద్దతు ఇస్తుంది , పరిశ్రమ ప్రమాణాలను పెంచడంలో మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఇప్పటివరకు మేము చూసిన ప్రతిస్పందన ద్వారా మేము ప్రోత్సహించబడ్డాము. ఈ కార్యక్రమంను భారతదేశం అంతటా 100 అటువంటి కేంద్రాలకు విస్తరించడానికి కట్టుబడి ఉన్నాము" అని అన్నారు.

ప్రారంభం నుండి, ఆశ్రయ్ కేంద్రాలు వేలాది సందర్శనలను నమోదు చేశాయి, చివరి మైలు కమ్యూనిటీకి ఈ కార్యక్రమం కోసం పెరుగుతున్న డిమాండ్ మరియు అవసరాన్ని ప్రదర్శించాయి. ఈ విస్తరణ డెలివరీ అసోసియేట్లకు అవకాశాలను మరింత పెంచుతుందని, కస్టమర్ ఆర్డర్లను వారికి చేరువ చేసేటప్పుడు డెలివరీ అసోసియేట్లకు తగిన విశ్రాంతి తీసుకోవడానికి , రీఛార్జ్ చేయడానికి నమ్మకమైన స్థలాలు ఉన్నాయని నిర్ధారిస్తుంది.

## సిట్రియోన్ డార్క్ ఎడిషన్ లైన్ అప్ ని లాంచ్ చేసిన ఎం ఎస్ ధోనీ



చెన్నై : %-% సిట్రియోన్ ఇండియా దాని సిట్రియోన్ డార్క్ ఎడిషన్ ని దాని పేరుగాంచిన లైన్ అప్ తో ప్రత్యేకంగా , పరిమిత సేకరణ తో మరియు సి 3 యొక్క టాప్ రకాలతో ఎయిర్ క్రాస్ మరియు బాసాల్ట్ ఎస్ యు వి కూప్ తో 19,500 ల రూపాయల ఇంక్రిమెంటల్ ప్రైస్ కి అందుబాటులో ఉంటుంది. అది సిట్రియోన్ బ్రాండ్ యంబాసిడర్ మరియు క్రికెట్ లెజెండ్ అయిన మహేంద్ర సింగ్ ధోనీ కొత్త డార్క్ ఎడిషన్ ని పరిచయం చేసారు మరియు బాసాల్ట్ మొదటి డార్క్ ఎడిషన్ ని సిరీస్ నుంచి తీసుకొని అతన్ని అత్యధికంగా ఆధరించిన సిరీస్ కి యజమాని ని చేసారు.

ప్రపంచం అంతా పరిమిత యూనిట్లు అందుబాటులో ఉన్నాయి. సిట్రియోన్ యొక్క డార్క్ ఎడిషన్ ఇండియన్ రోడ్ల ఊ తల తిప్పుకునే డిజైన్ ని అందిస్తాయి మరియు అవి ఇంటీరియర్ లను మెరుగుపరుస్తూ విభిన్నమైన మరియు ప్రీమియం సిట్రియోన్ అనుభవాన్ని డెలివర్ చేస్తాయి.

"ఆ డార్క్ ఎడిషన్ బొల్డ్ డిజైన్ తో మంచి స్టైల్ ని కలగలిపి విభిన్నమైన వాహనాలను అందించడం లో సహాయపడతాయి మరియు అవి భారత వినియోగదారుల అభిరుచులకు తగ్గట్టు ఉంటాయి," సిట్రియోన్ ఇండియా యొక్క బ్రాండ్ డైరెక్టర్ అని షిషిర్ మిశ్రా అన్నారు. "దాని అద్భుతమైన ఆల్-బ్లాక్ సౌందర్యం, పరిమిత లభ్యత మరియు ప్రీమియం మెరుగుదలలతో, మేము ఈ లైనప్‌లోని ప్రతి సిట్రోయెన్‌ను నిజంగా ప్రత్యేకంగా చేసే మెరుగైన స్థాయి ప్రత్యేకతను అందిస్తున్నాము. మేము డార్క్ ఎడిషన్‌ను ఆవిష్కరించినప్పుడు, ఎం ఎస్ ధోనీని మొదటి కస్టమర్‌గా స్వాగతిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము, అధికారికంగా సిట్రోయెన్ ఓనర్స్ క్లబ్‌లో స్టైల్‌లో చేరాము." అని అన్నారు.

## దుబాయ్‌లో వసంతకాలం అనుభవాలు మీ సొంతం



అన్ని సీజన్లకు అనువైన నగరం,దుబాయ్. మీరు ఎప్పుడు సందర్శించినా అద్భుతమైన అనుభవాలను అది అందిస్తుంది. అయినప్పటికీ పరిపూర్ణ వాతావరణం, నీలాకాశాలు మరియు అన్వేషించడానికి అంతులేని మార్గాలతో వసంతకాలం నిజంగా ఇక్కడ ప్రత్యేకమైనదిగా నిలుస్తుంది . మీరు విశ్రాంతి లేదా సాహసం లేదా రెండింటినీ కోరుకుంటుంటే , దుబాయ్ లోని ఈ దిగువ అవుట్ డోర్ అనుభవాలను సొంతం చేసుకోండి.

**రైప్ మార్కెట్ వద్ద లో షాపింగ్ :** స్థానిక కళాకారులు, రైతులు , ఆహార విక్రేతలను ఒకచోట చేర్చే కమ్యూనిటీ-కేంద్రీకృత మార్కెట్ అయిన రైప్ మార్కెట్ లో సేంద్రీయ ఉత్పత్తులు, చేతితో తయారు చేసిన వస్తువులు మరియు గౌర్మెట్ ట్రీట్‌లతో ఆనందం సొంతం చేసుకోండి.

**సోల్ మియోలో బీచ్ యోగా:** జుమేరాలోని కైట్ బీచ్ వద్ద బీచ్ యోగా సెషన్ కోసం సోల్ మియో యొక్క చయోగాసండేస్‌లో చేరండి. ఈ సెషన్‌లు సోల్ మియో కస్టమర్‌లకు ఉచితం.

**ఆక్వావెంచర్ వాటర్‌పార్క్:** ప్రపంచంలోనే అతిపెద్ద వాటర్‌పార్క్‌గా, ఆక్వావెంచర్ 105 కి పైగా స్లయిడ్‌లు మరియు ఆకర్షణలను కలిగి ఉంది. థ్రిల్ కోరుకునేవారు 'ఒడిస్సీ ఆఫ్ టెర్రర్' , 'లీప్ ఆఫ్ ఫెయిత్' వంటి రికార్డ్-బ్రేకింగ్ రైడ్‌లను ప్రయత్నించవచ్చు.

**దుబాయ్ బటర్‌ఫ్లై గార్డెన్ :** 50 కంటే ఎక్కువ జాతులలో 15,000 కంటే ఎక్కువ సీతాకోకచిలుకలకు నిలయంగా ఉన్న దుబాయ్ బటర్‌ఫ్లై గార్డెన్ ప్రపంచంలోనే అతిపెద్ద సీతాకోకచిలుక తోట. ఇక్కడ అతిథులు ఈ మనోహరమైన జీవుల జీవిత చక్రం గురించి తెలుసుకోవచ్చు.

**అల్ జద్దాఫ్ కాక్టస్ పార్క్ :** అల్ జద్దాఫ్ - కాక్టస్ పార్క్‌లో కొత్తగా ప్రారంభించబడిన ప్రత్యేకమైన హరిత ప్రాంగణాన్ని కనుగొనండి, ఎడారి వృక్షజాలం గురించి తెలుసుకోవడానికి ఇది అవకాశాన్ని అందిస్తుంది. ఇది ప్రకృతి ప్రేమికులకు అనువైన ప్రదేశంగా మారుతుంది.

## సొనాటా వెడ్డింగ్ కలెక్షన్ 'డ్రీమ్, టుగెదర్'




వివాహాలు ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతాయి, ఇక్కడ బంధాలు, విలువలు , ఆకాంక్షలు సజావుగా ముడిపడి ఉమ్మడి భవిష్యత్తును సృష్టిస్తాయి. నేడు వివాహాలు ఒకరి వ్యక్తిగత గుర్తింపును స్వీకరించడానికి అభివృద్ధి చెందుతున్నాయి, అదే సమయంలో మద్దతు , పరస్పర వృద్ధిని పెంపొందించే సంబంధాన్ని నిర్మిస్తాయి. ఈ అభివృద్ధి చెందుతున్న కథనాన్ని స్వీకరించి, టైటాన్ కు చెందిన , భారతదేశంలో ఎక్కువగా అమ్ముడవుతున్న వాచ్ బ్రాండ్ అయిన సొనాటా, వివాహ గడియారాలకు అంతిమ గమ్యస్థానంగా తన స్థానాన్ని బలోపేతం చేస్తూ, 'డ్రీమ్, టుగెదర్' నేపథ్యం చుట్టూ కేంద్రీకృతమై తమ తాజా వివాహ కలెక్షన్ ను విడుదల చేసింది.

వివాహం అనేది ఇద్దరు వ్యక్తుల కలయిక కంటే ఎక్కువబీ ఇది ఒక కొత్త అధ్యాయానికి ప్రారంభం, ఉమ్మడి కలలు, ఆకాంక్షలు , జీవితకాల అనుభవాలలోకి ఒక కొత్త ప్రయాణం. ఆధునిక జంటకు ఈ మరుపురాని క్షణాల విలువను : సంప్రదాయం మరియు ఆధునికత, నిబద్ధత మరియు దృఢవిశ్వాసం యొక్క మిశ్రమం లా డ్రీమ్, టుగెదర్ ఒడిసి పడుతుంది. సంబంధాలలో తమ గుర్తింపును ఏర్పరచుకుని, ఆలోచనాత్మకత , విశ్వాసంతో ఉమ్మడి భవిష్యత్తును నిర్మించుకునే వారికి సోనాటను ఒక ఆదర్శ సహచరుడిగా ఈ కథనం ఉంచుతుంది.

ఈ వివాహ కలెక్షన్ ఈ సెంటిమెంట్‌ను ప్రతిబింబిస్తుంది, ఇది తమ ప్రత్యేక రోజున శాశ్వత ముద్ర వేయాలనుకునే యువ జంటలకు సరైనదిగా చేస్తుంది. నూతన తరపు డిజైన్‌తో సంప్రదాయాలను మిళితం చేస్తూ, ఈ కలెక్షన్ లో సొగసైన, చక్కగా నిర్వచించబడిన సిల్హౌట్‌లు , వివరణాత్మక మరియు ఆకర్షణీయమైన అంశాల కళాత్మక మిశ్రమంగా ఉన్నాయి. సమకాలీన అధునాతనత, మెరుపు యొక్క సూచన మరియు మొత్తం గ్లామర్‌ను మిళితం చేసే డిజైన్‌లను కలిగి ఉన్న సొనాట వివాహ శ్రేణి స్టేట్‌మెంట్ పీస్ లేదా ఆలోచనాత్మక బహుమతి కంటే ఎక్కువబీ వారు వివాహ బంధం లోకి నడవడానికి సిద్ధమవుతున్నప్పుడు ధరించిన వారి వ్యక్తిత్వం , ఆకాంక్షలకు ఇది ప్రతిబింబంలా నిలుస్తుంది . సాంప్రదాయ అంశాలతో లేదా సమకాలీన రూపంతో జత చేసినా, ఈ టైమ్‌పీస్‌లు ప్రతి వివాహ వేడుకను శైలి , మెరుగైన విశ్వాసంతో ఉన్నతీకరిస్తాయి.దీనితో, బ్రాండ్ కొత్త ప్రారంభాలను అభిరుచి, ఉత్సాహం మరియు ఆశయంతో స్వీకరించే అప్‌స్టార్ట్ తరం స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. స్వీయ-ప్రేమకు బహుమతిగా లేదా చిహ్నంగా, ఈ టైమ్‌పీస్‌లు వధువులు, వరులు, వరుడితో కలిసి జీవించే పురుషులు, తోడిపెళ్లికూతుళ్లు మరియు ఈ సందర్భాన్ని నిజంగా అర్థవంతమైన దానితో గుర్తించాలనుకునే ప్రియమైన వారికి సరైన ఎంపికగా మారతాయి.

ఈ ఆవిష్కరణ సందర్భంగా సోనాట మార్కెటింగ్ హెడ్ శ్రీ ప్రతీక్ గుప్తా మాట్లాడుతూ, "నేటి ఆశావహులైన వ్యక్తులు నిబద్ధత విషయానికి వస్తే భయపడుతున్నారు ఎందుకంటే అది వారి వ్యక్తిగత వృద్ధికి ఆటంకం కలిగిస్తుందని వారు భావిస్తున్నారు. అయితే, భాగస్వామ్యాలు కలలను పరిమితం చేయడానికి కాదు, విస్తృతం చేయడానికి మార్గాలు. సోనాట వద్ద , వివాహాలు రెండు భవిష్యత్తుల కలయికను సూచిస్తాయని మేము గుర్తించాము. మా 'డ్రీమ్, టుగెదర్' కథనం ద్వారా, వ్యక్తిగత సమయం కంటే భాగస్వామ్య సమయం యొక్క పరివర్తన శక్తిని మేము వెల్లడిస్తున్నాము , కలిసి ఉన్నప్పుడు ఒకరి లక్ష్యాలను ఒకరు పెంచుకునే ఇద్దరు వ్యక్తుల సారూప్యతలు వేడుక జరుపుకుంటాము" అని అన్నారు.

## ఎల్జి - పట్టౌన్స్ ఇంక్ భాగస్వామ్యం




వడపోత వ్యవస్థలను అందించడంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన సంస్థలలో ఒకటైన మాన్ంహమ్మెల్, ఎల్జి ఎక్విప్మెంట్స్ లిమిటెడ్ ( అనుబంధ సంస్థ అయిన పట్టౌన్స్ ఇంక్ తో భాగస్వామ్యం చేసుకుని దాని కంప్రెస్డ్ ఎయిర్ సిస్టమ్‌ను విజయవంతంగా సరిచేసింది. ఎల్జి యొక్క అధునాతన గాలి కంప్రెసర్‌లు మరియు డ్రైయర్‌ల తో శక్తివంతమైన కొత్త వ్యవస్థ, గణనీయమైన రీతిలో ఖర్చు ఆదా చేయటం తో పాటుగా మెరుగైన ఉత్పత్తి సామర్థ్యం , నాణ్యతకు దారి తీసింది , మాన్ంహమ్మెల్ తయారీ కార్యకలాపాలను సమూలంగా మార్చింది .ఆటోమోటివ్, వ్యవసాయం, నిర్మాణం, డేటా సెంటర్లు, శక్తి, ఆహారం మరియు పానీయాలు మరియు మరెన్నో పరిశ్రమలకు మాన్ంహమ్మెల్ సేవలు అందిస్తుంది. కంపెనీ దాని తయారీ ప్రక్రియలలో కంప్రెస్డ్ గాలి మరియు స్వచ్ఛమైన నీరు పై ఎక్కువగా ఆధారపడింది. పాతది మరియు తరచుగా లోపభూయిష్టమైన ఎయిర్ కంప్రెషన్ సిస్టమ్ రోజుకు 20 కంటే ఎక్కువ గాలి -సంబంధిత డౌన్‌టైమ్ సంఘటనలకు మరియు గంటకు 30 గాలన్ల కలుషిత నీటికి దారితీసింది. దీని వలన కంపెనీకి ప్రతి సంవత్సరం %వి%160,000 కంటే ఎక్కువ ఖర్చు అయింది, ఇది ఆలస్యం, వృధా వనరులు మరియు సరఫరా గొలుసు అవరోధాలను పెంచింది.

"ఒక ఎయిర్ సిస్టమ్ విఫలమైనప్పుడు, అది ఉత్పత్తిని ఆపడమే కాదు, ఇది సరఫరా చైన్ అంతటా సమస్య కలిగిస్తుంది, ఉత్పత్తి రవాణా లను ఆలస్యం చేస్తుంది, నిర్వహణ ఖర్చులను పెంచుతుంది. చివరికి కస్టమర్ కార్యకలాపాలను ప్రభావితం చేస్తుంది" అని మాన్ంహమ్మెల్ తయారీ ఇంజనీరింగ్ సీనియర్ మేనేజర్ స్టీవెన్ ఓవెన్స్ అన్నారు.

## అమేజాన్ పే నుండి ప్రత్యేకమైన డీల్స్

amazon pay

మీరు కలలు గనే గమ్యస్థానానికి ప్రణాళిక చేయడానికి సరైన సమయంగా వేసవి ఆరంభమైంది ! మీరు బీచ్ కోసం ఆతృతగా ఉన్నా, పర్వతాలు అధిరోహించాలని కోరుకున్నా, లేదా నగరంలో ఉత్సాహవంతమైన సాహసం కోసమైనా, మీరు మీ వెకేషన్ ను ఇబ్బంది లేకుండా, సరసమైన ధరలకు మరియు బహుమానపూర్వకంగా చేయడానికి అవసరమైన ప్రతిది అమేజాన్ పే కలిగి ఉంది. ఏప్రిల్ 7 నుండి ప్రారంభించి, విమానాలు, హోటళ్లు, మూవీ టిక్కెట్లు, మరియు ఇంకా ఎన్నో వాటి పై ప్రత్యేకమైన ప్రయోజనాలతో అమేజాన్ పే వేసవి ప్రణాళికను సులభం చేసింది. మీరు ప్రయాణిస్తున్నా, మీ బసను అప్ గ్రేడ్ చేస్తున్నా, లేదా సీజన్ కోసం షాపింగ్ చేస్తున్నా, మీరు తక్కువ ఖర్చు చేస్తూనే ఎక్కువ ఆనందించడానికి అమేజాన్ పే సహాయం చేస్తుంది. కాబట్టి మీ లగేజీ సర్దుకోండి, మీ సన్ స్క్రీన్ అందుకోండి, మరియు అమేజాన్ పేతో మీరు ఇష్టపడే వేసవి గమ్యస్థానాన్ని అన్వేషించడానికి సిద్ధంగా ఉండండి! భారీ డిస్కౌంట్లతో విమానాలు బుక్ చేయండి: అమేజాన్ పేతో విమానాలు బుక్ చేయడం ద్వారా మీ వేసవి ప్రణాళికలు ప్రారంభించండి మరియు ఇండిగో, ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్, స్పైస్ జెట్, ఆకాశ, మరియు అలియెన్స్ ఎయిర్ సహా అన్ని ఎయిర్ లైన్స్ లో 25% వరకు ఆనందించండి. ప్లస్, మీరు మొదటిసారి విమానం బుక్ చేస్తుంటే, మీ డొమెస్టిక్ మరియు అంతర్జాతీయ విమానాల పై రూ. 1000 వరకు అదనంగా 12% ఆనందించండి. భారీగా ఆదా చేస్తూనే కొత్త గమ్యస్థానాలను అన్వేషించడానికి ఇది సరైన సమయం!మీ యొక్క సరైన బసను కనుగొనండి మరియు భారీ ఆదాలు ఆనందించండి: మీ విమానం టిక్కెట్లు బుక్ అయిన తరువాత, ఉత్తమమైన బసను ఎంచుకునే సమయం ప్రారంభమవుతుంది! మీరు ప్రశాంతమైన హోమ్ స్టేని కోరుకున్నా లేదా విలాసవంతమైన హోటల్ ను కోరుకున్నా, అమేజాన్ పే మీ ప్రాధాన్యతలు మరియు బడ్జెట్ కి అనుగుణంగా వివిధ రకాల ఆప్షన్స్ ను అందిస్తుంది. ప్లస్, మీరు మొదటిసారి హోటల్ లేదా హోమ్ స్టేని బుక్ చేస్తుంటే, అమేజాన్ పేతో మీ యొక్క ప్రారంభ బుక్కింగ్ పై మీరు ప్రత్యేకంగా 18% క్యాష్ బాక్ ను రూ. 1500 వరకు ఆనందించవచ్చు.

## కెఎల్‌హెచ్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ లో ప్రతిష్టాత్మక ఐఈఈఈ జిఆర్‌ఎస్ఎస్ వర్క్‌షాప్




ఢిల్లీ హైదరాబాద్‌లోని కెఎల్‌హెచ్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ తమ అజీజ్ నగర్ క్యాంపస్‌లో ఏప్రిల్ 8%-%10, 2025 వరకు "గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ - రిఫ్లెక్టోమెట్రీ (జిఎన్ఎస్ఎస్ -ఆర్ )"పై ఐఈఈఈ జియోసైన్స్ అండ్ రిమోట్ సెన్సింగ్ సొసైటీ (జిఆర్ఎస్ఎస్) 3-రోజుల సామ-ర్థ్య నిర్మాణ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తోంది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం ఐఈఈఈ జిఆర్ఎస్ఎస్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఫ్యూచర్ టెక్నాలజీస్ (ఐఎఫ్ టి) ప్రొఫెషనల్ యాక్టివిటీస్ మరియు కెఎల్‌హెచ్ లోని ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ సహకారంతో నిర్వహించబడింది.ఈ వర్క్‌షాప్ కీలకమైన పర్యావరణ డేటాను సేకరించడానికి ప్రతిబింబించే ఉపగ్రహ సంకేతాలను ప్రభావితం చేసే అధునాతన సాంకేతికత - జిఎన్ఎస్ఎస్ రిఫ్లెక్టోమెట్రీలో హాజరైన వారి నైపుణ్యాలను పెంపొందించడం మరియు మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. జిఎన్ఎస్ఎస్ -ఆర్ టెక్నాలజీ యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను వెల్లడించడానికి రూపొందించబడిన ఈ వర్క్‌షాప్, వాతావరణ మార్పు, వ్యవసాయం, హైడ్రాలజీ, నేల తేమ పర్యవేక్షణ మరియు విపత్తు నిర్వహణ వంటి ప్రపంచ సవాళ్లను పరిష్కరించడంలో దాని వాస్తవ-ప్రపంచ వినియోగాలపై దృష్టి పెడుతుంది. ఈ కార్యక్రమం రిమోట్ సెన్సింగ్‌లో ప్రముఖ ప్రపంచ నిపుణులు , అభ్యాసకులను ఒకచోట చేర్చి, అత్యాధునిక పరిశోధన , విలువైన పరిజ్ఞానంకు అసమానమైన అనుభవాన్ని అందిస్తుంది.

ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థల నుండి విశిష్ట వక్తలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు . గౌరవనీయమైన వక్తలలో యుఎస్ఏలోని పర్డ్యూ విశ్వవిద్యాలయం నుండి డాక్టర్ జేమ్స్ ఎల్. గారిసన్‌బీ నాసా యొక్క జెట్ ప్రొపల్షన్ లాబొరేటరీ మరియు నాసా గొడ్దార్డ్ స్పేస్ ఫ్లైట్ సెంటర్ నుండి డాక్టర్ రష్మి షా మరియు డాక్టర్ రజత్ బింద్లిష్‌బీ బ్రెజిల్‌లోని ఫెడరల్ యూనివర్శిటీ ఆఫ్ రియో గ్రాండే డో సుల్ నుండి డాక్టర్ ఫెలిపే జి. నీవిన్స్కిబీ నాసా %జూుణ% నుండి డాక్టర్ సచ్చిదానంద బాబుబీ ఐఐటీ బాంబే నుండి ప్రొఫెసర్ అవిక్ భట్టాచార్యబీ మరియు ఎస్ఏసి ఇస్రో నుండి డాక్టర్ ధర్మేంద్ర పాండే ఉన్నారు.

## నేడు వారణాసిలో మోడీ పర్యటన - పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన

న్యూఢిల్లీః ప్రధాని మోడీ శుక్రవారం ఉత్తరప్రదేశ్లోని సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటించనున్నారు. రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు మోడీ శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం బహిరంగ సభను ఉద్దేశించి ప్రధాని మాట్లాడనున్నారు. ఏప్రిల్ 11న ఉదయం 10 గంటలకు ప్రధాని మోడీ వారణాసి లాల్ బహదూర్ శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయానికి రానున్నారు. ప్రధాని పర్యటన సందర్భంగా భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. 4,000 మంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేశారు. ఇక బహిరంగ సభలో 50 వేల మందికి పైగా జనం పాల్గొనే అవకాశం ఉంది. వేసవి కాలం కాబట్టి తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.శంకుస్థాపన చేయనున్న ప్రాజెక్టుల్లో 25 ప్రాజెక్టుల విలువ రూ.2,250 కోట్లు. నగరంలో విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంపై ప్రధాన దృష్టి సారించారు. ఇందులో 15 కొత్త సబ్స్టేషన్ల నిర్మాణం, కొత్త ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు, 1,500 కి.మీ. కొత్త విద్యుత్ లైన్ల ఏర్పాటు ఉన్నాయి. 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాను అందించే లక్ష్యంతో చౌకాఘాట్ సమీపంలో కొత్త 220 కేవీ సబ్స్టేషన్ కూడా రానుంది. ఇక 130 తాగునీటి ప్రాజెక్టులు, 100 కొత్త అంగన్వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పింద్రాలో ఒక పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను ప్రధాని ప్రారంభిస్తారని వారణాసి డివిజనల్ కమిషనర్ కౌశల్ రాజ్ శర్మ తెలిపారు. రామ్నగర్లోని పోలీస్ లైన్స్, పోలీస్ బ్యారక్లు, నాలుగు గ్రామీణ రోడ్ల దగ్గర ట్రాన్సిట్ హాస్టల్స్ను కూడా మోడీ ప్రారంభించనున్నారు.



# భారత్ చేరిన 26/11 నిందితుడు

**ఉగ్రవాది తహవూర్ రాణా అప్పగించిన అమెరికా -మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది గా ఎన్ఐఏ కార్యాలయానికి తరలింపు**

**విస్తృత భద్రత ఏర్పాట్లు చేసిన అధికారులు.. బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు, కమాండోలతో పహారా..**

**దాడులకు ఎవరు మద్దతు ఇచ్చారనే విషయాలపై విచారణ కు అవకాశం**

న్యూఢిల్లీః 26/11 నిందితుడు, ఇండియా మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది తహవూర్ రాణా ఇండియాకు చేరుకున్నాడు. అమెరికా అత్యున్నత న్యాయస్థానాలు ఇండియాకు అప్పగించేందుకు అనుమతించడంతో, ఇతడిని భారత్ తీసుకువచ్చారు. ఢిల్లీలోని పాలెం ఎయిర్పోర్టులో ల్యాండ్ అయ్యాడు. మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది కావడంతో అధికారులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. పాలెం ఎయిర్ పోర్టు నుంచి బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో ఎన్ఐఏ ప్రధాన కార్యాలయానికి తరలిస్తారని తెలుస్తోంది.
ఉగ్రవాదులు, గ్యాంగ్ స్టర్ల వంటి అధిక ప్రమాదం ఉన్న వ్యక్తుల్ని కోర్టుకు లేదా విచారణ ఏజెన్సీల కార్యాలయాలకు తరలించడానికి భద్రతా సంస్థలు సాధారణంగా ఉపయోగించే బుల్లెట్ ప్రూఫ్ వాహనం, కాన్వాయ్లో సాయుధ వాహనాలను తహవూర్ రాణా తరలింపులో ఉపయోగిస్తున్నారు. విమానాశ్రయంలో స్పెషల్ వెపన్స్ అండ్ టాక్టిక్స్ కమాండోలను మోహరించారు, ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ను హై అలర్ట్లో ఉంచారు. నవంబర్ 26, 2008న ముంబైలోని 12 ప్రదేశాలలో పది మంది లష్కరే తోయిబా ఉగ్రవాదులు దాడులు చేసిన 166 మందిని హతమార్చారు. దాడిలో అజ్మల్ కసబ్ అనే ఉగ్రవాది ప్రాణాలతో పట్టుబడ్డాడు. ఇతడిని 2012లో ఉరితీశారు. ఢిల్లీ కోర్టు 26/11 ఉగ్రవాద దాడుల విచారణ రికార్డుల్ని తీసుకుంది. తహవూర్ రాణా భారత్ రాకముందే ముంబై దాడుల రికార్డుల్ని కోర్టు తీసుకుంది. ముంబై నుంచి కేసు రికార్డుల్ని పొందాలని కోరుతూ ఎన్ఐఏ పిటిషన్ దాఖలు చేయడంతో ఈ చర్య తీసుకుంది.
తహవూర్ రాణా పాకిస్థాన్కు చెందిన కెనడా జాతీయుడు 26/11 ముంబయి దాడుల్లో కీలక సూత్రధారి ఆరోపణలున్నాయి. లాస్ ఏంజెలెస్ జైల్లో వున్న అతన్ని తమకు అప్పగించాలని భారత్ కొంతకాలంగా తీవ్ర ప్రయత్నాలు చేసింది. తనను భారత్కు అప్పగించ వద్దంటూ ఫెడరల్ కోర్టులతోపాటు శాన్ఫ్రాన్సిస్కోలోని యూఎస్ కోర్టును సైతం ఆశ్రయించాడు రాణా. కానీ న్యాయస్థానాల్లో అతడికి చుక్కెదురైంది. ఎట్టకేలకు అతన్ని భారత్కు అప్పగించారు. ముంబై పేలుళ్ల మాస్టర్మైండ్గా భావిస్తోన్న పాకిస్థాన్-అమెరికన్ ఉగ్రవాది డేవిడ్ కోల్మన్ హెడ్లీతో రాణాకు సంబంధాలున్నాయని ఎన్ఐఏ ఇప్పటికే గుర్తించింది. 26/11 దాడికి ముందు హెడ్లీ ఎనిమిది సార్లు భారత్లో పర్యటించారు. ఆ టైమ్లో రాణా-హెడ్లీ మధ్య 231 సార్లు సంప్రదింపులు జరిపినట్టు ఎన్ఐఏ పేర్కొంది. ముంబైలో 26/11 ఉగ్రవాద దాడుల్లో అరెస్టు అయిన దాదాపు 16 సంవత్సరాల తర్వాత, రాణా భారతదేశానికి తిరిగి రావడానికి మార్గం సుగమం అయింది. 64 ఏళ్ల ఉగ్రవాదిని ఎన్ఐఏ అధికారులు, నిఘా సంస్థల అధికారులు, ఉ



గ్రవాది నిరోధక మరియు ఫోరెన్సిక్ సైకాలజిస్టులు కూడిన టీం ప్రశ్నించనుంది. 26/11 దాడుల వెనక ఉన్న సంస్థల ప్రమేయం, పాకిస్తాన్ హస్తం, ఎవరి దగ్గర నుంచి మార్గనిర్దేశాలు అందాయి, ఎవరు మద్దతు ఇచ్చారనే విషయాలపై విచారణ జరగనుంది. దీంతో అతడి నుంచి మరిన్ని వివరాలను సేకరించేందుకు అధికారులు విచారణ చేపట్టనున్నారు.

## జీవన పార్య గ్రంధం శ్రీమద్భగవద్గీత

**లిప్రపంచ బాషలలో సంపూర్ణ శ్రీమద్భగవద్గీత రూపొందించడమే లక్ష్యం**

**శీమద్భగవద్గీత లోకార్పణ సభలో డా.గజల్ శ్రీనివాస్**




పాలకొల్లు: ప్రపంచ బాషలలో సంపూర్ణ శ్రీమద్భగవద్గీత ఆడియో ను రూపొందించడమే తన లక్ష్యమని , ఇప్పటికే 25 భాషల్లో రికార్డింగ్ పూర్తి అయ్యిందని , శ్రీమద్భగవద్గీత యూట్యూబ్ , ఇతర మాధ్యమాల ద్వారా ఉచితంగా వినవచ్చునని, పల్లె పల్లె కు, గుండె గుండె కు , ఖండఖండాతరాలకు గీతను చేర్చాలన్నదే నా ఆశయమని శ్రీమద్భగవద్గీత తెలుగు ఆడియో లోకార్పణ సభలో డా.గజల్ శ్రీనివాస్ అన్నారు. తన స్వస్థలమైన పాలకొల్లు లయన్స్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన గీత ఆవిష్కరణ సభలో డా గజల్ శ్రీనివాస్ తండ్రి కేశిరాజు నరసింహారావు (93) చేతుల మీదుగా డా.గజల్ శ్రీనివాస్ స్వరపరిచి, గానం చేసిన శ్రీమద్భగవద్గీత ఆవిష్కరణ జరిగింది. ఈ సభలో పూర్వ శాసన సభ్యులు డా. సి.హెచ్. సత్య నారాయణ మూర్తి, పూర్వ శాసన మండలి సభ్యులు అంగర రామ మోహన్, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ అధ్యక్షులు గుమ్మడి గోపాలకృష్ణ, కళారత్న రసరాజు, రోటరీ అంతర్జాతీయ డైరెక్టర్ డా. వడ్లమాని రవి , సేవ్ టెంపుల్స్ భారత్ సభ్యులు శ్రీ మేడికొండ శ్రీనివాస్, అడ్డాల వాసుదేవరావు, ముచ్చర్ల సత్య నారాయణ, వితకుల రమణ, రెడ్డప్ప ధవీజీ , మాంటిస్సోరి వర్మ , తటవర్తి కృష్ణ మూర్తి , స్థానిక పెద్దలు , పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ సభలో పాల్గొని డా.గజల్ శ్రీనివాస్ గీతా గాన యాజ్ఞాన్ని అభినందించారు.

# మీరు రెచ్చగొడితే భయపడం

**అమెరికా విధించిన సుంకాలపై స్పందించిన చైనా - మేము చైనీయులం అని ట్రంప్ గుర్తుంచుకోవాలి**

**విదేశాంగ అధికార ప్రతినిధి మావో నింగ్ వ్యాఖ్యలు**



బీజింగ్ : చైనా దిగుమతులపై అమెరికా భారీగా సుంకాలను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ టారిఫ్లపై ఆ దేశ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ తీవ్రంగా స్పందించారు. తాము చైనీయులమని.. కవ్వింపు చర్యల కు భయపడమని పేర్కొంటూ ఒక పాత వీడియోను ఆమె పంచుకున్నారు.
డ్రాగన్ దిగుమతులపై 125 శాతం సుంకం విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై నింగ్ ఎక్స్ వేదికగా ఒక పోస్టు చేశారు. 'మేము చైనీయులం. కవ్వింపు చర్యలకు భయపడం. టారిఫ్ల విషయంలో వెనక్కి తగ్గం' అని పేర్కొన్నారు. దీనికి ఆమె 1953 నాటి వీడియోను పంచుకున్నారు. నాడు కొరియా యుద్ధం నేపథ్యంలో డ్రాగన్ నాయకుడు మావో జెడాంగ్ ప్రసంగించిన వీడియో అది. అందులో 'ఈ యుద్ధం ఎంతకాలం కొనసాగుతుందో మేము నిర్ణయించలేం.. అది వాళ్ల (అమెరికా) ఇష్టం. ఇది ఎంతకాలం సాగినా మేము వెనక్కి తగ్గం. పూర్తిగా విజయం సాధించేవరకు పోరాడతాం' అని జెడాంగ్ పేర్కొన్నారు.
అమెరికా, చైనాల మధ్య వాణిజ్య యుద్ధం ముదురుతోంది. డ్రాగన్ దిగుమతులపై ఉన్న 20 శాతం సుంకాలకు అదనంగా 34 శాతం విధిస్తున్నట్లు ఇటీవల ట్రంప్ ప్రకటించారు. దీనిపై డ్రాగన్ దీటుగా స్పందించింది. ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని నిర్ణయించింది . బీజింగ్ చర్యపై ట్రంప్ భగ్గుమన్నారు. చైనాకు డెడ్లైన్ పెట్టి.. నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేదంటే 104 శాతం టారిఫ్లు విధిస్తానని హెచ్చరించారు. ఈ బెదిరింపుల నేపథ్యంలో అమెరికా ఉత్పత్తులపై 84 శాతం సుంకం విధిస్తున్నట్లు బీజింగ్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో చైనాపై మరో 50 శాతం కలిపి మొత్తంగా 125 శాతం టారిఫ్ను విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇదిలాఉండగా.. ఇటీవల పలు దేశాలపై విధించిన సుంకాలపై ట్రంప్ కాస్త వెనక్కి తగ్గారు. 90 రోజుల పాటు ఆయా టారిఫ్లను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. అయితే, వాటిపై 10 శాతం సుంకాలు మాత్రం అమల్లో ఉంటాయన్నారు

## అమెరికా రాయబారిగా మైక్ హకబీ నియామకం

**ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అభినందనలు**



వాషింగ్టన్ ః ఇజ్రాయెల్ రాయబారిగా అర్కాన్సాస్ మాజీ గవర్నర్ మైక్ హకబీ నియమితులయ్యారు. మైక్ హకబీ నియామకాన్ని అమెరికా సెనేట్ ధృవీకరించింది. మైక్ హకబీ నియామకంపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందించారు. ఇజ్రాయెల్కు తదుపరి అమెరికా రాయబారిగా ప్రియమైన స్నేహితుడు మైక్ హకబీని నియమించినందుకు అభినందనలు తెలిపారు. ఇజ్రాయెల్-అమెరికన్ బంధానికి ఇది గొప్ప రోజు అని ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి పేర్కొన్నారు.పశ్చిమాసియాలో శాంతి కోసం ప్రార్థిస్తున్నట్లు హకబీ తెలిపారు. ఒకరినొకరు పోట్లాడు కోవడం కంటే.. ఒకరినొకరు సహకరించుకుంటారని భావిస్తున్నట్లు చెప్పారు. అందుకు ప్రజలు సహకరించాలని.. దేవుడు కూడా సహాయం చేస్తాడని భావిస్తున్నట్లు చెప్పారు. ట్రంప్ అజెండాను అమలు చేయడమే తన లక్ష్యమని హకబీ చెప్పుకొచ్చారు. ఇజ్రాయెల్తో హకబీకి మంచి సంబంధాలు ఉన్నాయి. అనేక మార్లు ఇజ్రాయెల్ను సందర్శిం చారు. హకబీ నియామకంతో ఇజ్రాయెల్-అమెరికా బంధం మరింత బలపడనుంది.

# సుంకాలపై 90 రోజుల బ్రేక్..

**ట్రంప్ నిర్ణయానికి కారణం ఏంటి?**


వాషింగ్టన్ : ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలను వణికించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (%తీబఎజూ ఖతీఅటటం%) కాస్త వెనక్కి తగ్గారు. చైనా మినహా అనేక దేశాలపై టారిఫ్ల అమలుకు 90 రోజుల విరామం ప్రకటించారు. సుంకాలపై ముందునుంచీ 'తగ్గేదేలే' అంటూ దూసుకెళ్లిన ట్రంప్.. ఇప్పుడు ఉన్నట్టుండి వాటిని ఎందుకు నిలిపివేశారన్నది చర్చనీయాంశంగా మారింది. దీనికి కారణం 'బాండ్ మార్కెటే (%దీశీఅ మీఖతీనెవ్%)' అంటున్నారు విశ్లేషకులు..!
ఏప్రిల్ 2న భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై భారీస్థాయిలో ప్రతీకార సుంకాలతో విరుచుకుపడ్డారు ట్రంప్ (%ణశీఖశ్రీస ఎతీబఎజూ%). దీంతో ప్రపంచ మార్కెట్లన్నీ భారీ ఒడుదొడుకులను చవిచూశాయి. అయితే, ఈ టారిఫ్ల కారణంగా వాణిజ్య యుద్ధ భయాలు నెలకొనడంతో పాటు అంతర్జాతీయ మాంద్యం రావొచ్చని విశ్లేషకులు అంచనా వేశారు. ఇదే విషయాన్ని తోటి రిపబ్లికన్ నేతలు, బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ పదేపదే హెచ్చరించారు కూడా..! అయినా అధ్యక్షుడు మాత్రం తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. 'ధనవంతులు అయ్యేందుకు ఇదే సరైన సమయం' అంటూ టారిఫ్లను సమర్థించుకున్నారు. ఈవిషయంలో తన నిర్ణయం ఎప్పటికీ మారదు అని గట్టిగా చెప్పారు. ఆయనకు సర్దిచెప్పేందుకు చేసిన ప్రయత్నాలు కూడా విఫలమయ్యాయి. అయితే, చివరి నిమిషంలో అనూహ్యంగా సుంకాలపై విరామం ప్రకటించడం గమనార్హం.
ట్రంప్ నిర్ణయం వెనక 'బాండ్ మార్కెట్' ఒక్కటే కారణమని తెలుస్తోంది. ఈ మార్కెట్లో నెలకొన్న పరిణామాలతో యూఎస్ ట్రెజరీ డిపార్ట్మెంట్లో మొదలైన ఆందోళనల వల్లే అధ్యక్షుడు వెనక్కి తగ్గినట్లు సమాచారం. ఈ ఆందోళనలను అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్.. ట్రంప్ దృష్టికి తీసుకెళ్లినట్లు కథనాలు వస్తున్నాయి. అటు ట్రెజరీ మార్కెట్లో వేగంగా జరుగుతున్న అమ్మకాల గురించి వైట్హౌస్ ఆర్థిక సలహాదారులు కూడా అధ్యక్షుడికి వివరించారట..!
ఇదిలాఉండగా టారిఫ్లపై విరామం ప్రకటించిన అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ బాండ్ మార్కెట్ గురించి ప్రస్తావించడం గమనార్హం.




"బాండ్ మార్కెట్ చాలా గమ్మత్తైనది. ప్రస్తుతం చాలా అద్భుతంగా ఉంది. దీని భవిష్యత్తు గురించి ప్రజలు ఇబ్బందిపడుతున్నారని అర్థమైంది. కొంతమంది కోపంగానూ ఉన్నారు" అని ట్రంప్ అన్నారు.
కచ్చితమైన రాబడితో పాటు దీర్ఘకాలంలో నష్టభయం తక్కువగా ఉండే పెట్టుబడి సాధనం బాండ్లు. వీటిని జారీ చేసే సంస్థలు మదుపర్ల దగ్గరి నుంచి నిధులు సమీకరించి ఒక నిర్దిష్ట కాలంలో ముందుగా నిర్ణయించిన వడ్డీరేటు ప్రకారం తిరిగి పెట్టుబడిని చెల్లిస్తాయి. బాండ్లు, స్టాక్స్ మధ్య ప్రధాన వ్యత్యాసం ఏంటంటే.. కంపెనీలో స్టాక్హోల్డర్లకు ఈక్విటీ వాటా ఉంటుంది. అదే బాండు హోల్డర్లకు కంపెనీలో క్రెడిటార్ వాటా దక్కుతుంది. చాలా దేశాల్లో ప్రభుత్వంతో పాటు పలు కార్పొరేట్ కంపెనీలు కూడా ఈ బాండ్లను జారీ చేస్తుంటాయి. ప్రభుత్వం జారీ చేసే బాండ్లకు సార్వభౌమ హామీ ఉంటుంది.

## అమెరికాపై ఐరోపా 23 బిలియన్ డాలర్ల సుంకం.

**ఈ సుంకాలు ఏప్రిల్ 15, మే 15, డిసెంబర్ 1 నుంచి దశల వారీగా అమలు..**



ఐరోపా ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరస్పర టారిఫ్లు విధించారు. ఐరోపా దేశాల నుంచి దిగుమతి చేసుకునే ఉక్కు- అల్యూమినియంపై సుమారు 25 శాతం సుంకం విధించాలని నిర్ణయం తీసుకున్నారు. దీనిపై యూరోపియన్ యూనియన్ దేశాలు కీలక సమావేశం ఏర్పాటు చేశాయి. చర్చల అనంతరం యూఎస్ వస్తువులపై 23 బిలియన్ డాలర్ల విలువైన ప్రతీకార సుంకాలను విధించడానికి ఆమోదం తెలిపాయి. 27 దేశాలు ఈ తీర్మానానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయి. ఈ సుంకాలు ఏప్రిల్ 15, మే 15, డిసెంబర్ 1 నుంచి దశల వారీగా అమల్లోకి వస్తాయని వెల్లడించారు. అయితే, ఎలాంటి అమెరికా ఉత్పత్తులపై సుంకాలు విధిస్తారు అనేది మాత్రం బయటకు చెప్పలేదు.
అయితే, వాణిజ్య ఉద్రిక్తతలు మరింత పెరగకుండా ఉండటానికి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని ఐరోపా దేశాలకు చెందిన ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. ఇక, అమెరికా సుంకాలను అన్యాయమైనవిగా ఐరోపా దేశాలు ఆరోపించాయి. దీనివల్ల రెండు వైపులా ఆర్థికంగా ఇబ్బందులు వస్తాయని చెప్పుకొచ్చారు. అలాగే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు నష్టం కలుగుతుంది అని ఈయూ కార్యనిర్వాహక కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది.



# వక్ఫ్ చట్టాన్ని సస్పెండ్ చేయండి

**కేంద్రానికి మాయావతి విజ్ఞప్తి - నిబంధనలను పునఃపరిశీలించాలని సూచన**

న్యూఢిల్లీ : వక్ఫ్ చట్టంలోని నిబంధనలను పునఃపరిశీలించి, ప్రస్తుతానికి దానిని నిలిపివేయాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయావతి గురువారం కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డ్లో చేర్చడానికి వీలుకల్పిస్తూ నిబంధనలు మార్చడం ఏమాత్రం మంచిది కాదని ఆమె అన్నారు."ముస్లిమేతరులను రాష్ట్ర వక్ఫ్ బోర్డ్లో భాగం కావడానికి అనుమతించే నిబంధన తప్పుగా కనిపిస్తోంది. ముస్లిం సమాజం దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఇలాంటి ఇతర వివాదాస్పద నిబంధనలను సంస్కరించాలి. ఇందుకోసం వక్ఫ్ చట్టాన్ని పునఃపరిశీలించి, వాటిని నిలిపివేస్తే మంచిది." అన్నారు మాయావతి
**వక్ఫ్ చట్టం ఆమోదం పొందిందిలా! :** వక్ఫ్ సవరణ చట్టంపై ఏప్రిల్ 3న లోక్సభలో ఓటింగ్ జరిగింది. ఈ బిల్లుకు అనుకూలంగా 288 మంది సభ్యులు, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. దీనితో లోక్ సభలో చాలా సులువుగా ఈ బిల్ పాస్ అయిపోయింది.
ఏప్రిల్ 4న ఈ బిల్లుపై రాజ్యసభలో 13 గంటలకు పైగా చర్చ జరిగింది. తరువాత జరిగిన ఓటింగ్లో ఈ బిల్లుకు 128 మంది సభ్యులు అనుకూలంగా, 95 మంది సభ్యులు వ్యతిరేకంగా ఓటు వేశారు. దీనితో రాజ్య సభలోనూ ఈ బిల్లు ఆమోదం పొందింది. ఈ విధంగా పార్లమెంట్ ఆమోదంతో వచ్చిన బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏప్రిల్ 5న ఆమోద ముద్ర వేశారు. దీనితో ఇది చట్టంగా మారింది. ఈ చట్టం ఏప్రిల్ 8 నుంచే అమల్లోకి వచ్చింది.
**సుప్రీంకోర్టో సవాల్ చేసిన ముస్లిం సంఘాలు :** కేంద్రం తీసుకొచ్చిన ఈ కొత్త వక్ఫ్ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపణలు చేస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు ఇప్పటికే సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. దీనిపై కేంద్రం కేవియట్ను దాఖలు చేసింది. తమ అభిప్రాయం తెలుసుకోకుండా ఎలాంటి ఆదేశాలూ జారీ చేయొద్దంటూ ఈ పిటిషన్లో పేర్కొంది.

## "వక్ఫ్ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి"

**జమియత్ ఉలేమా-ఎ-హింద్ డిమాండ్..**

**.. ముస్లిం సంస్థ కోటి సంతకాల సేకరణ..**

**కోటి సంతకాల తీర్మానాన్ని మోడీకి పంపాలని నిర్ణయం..**

న్యూఢిల్లీశ ప్రముఖ ముస్లిం సంస్థ జమియత్ ఉలేమా-ఎ-హింద్ వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది. ఈ చట్టానికి కోటి మంది వ్యతిరేకంగా చేసిన సంతకాల చేసిన తీర్మానాన్ని ప్రధాని నరేంద్రమోడీ పంపుతామని చెప్పారు. కోల్కతా రాంలీలా మైదానంలో జరిగిన భారీ సమావేశంలో జమియిత్ బెంగాల్ చీఫ్, రాష్ట్ర మంత్రి సిద్ధిఖుల్లా చౌదరి చట్టాన్ని రద్దు చేయాలని ప్రధాని మోడీని కోరారు.
వక్ఫ్ చట్టానికి వ్యతిరేంగా న్యాయ పోరాటం చేయడానికి జమియత్ క్రౌడ్ ఫండింగ్ ప్రచారాన్ని ప్రారంభించింది. సుప్రీంకోర్టు వచ్చే వారం అనేక పిటిషన్లను విచారించనుంది. వివిధ జిల్లాలు, పట్టణాలత నుంచి సంతకాలను సేకరించి మోడీకి పంపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 25 మరియు 26 కింద హామీ ఇవ్వబడిన ప్రాథమిక హక్కులను వక్ఫ్ చట్టం ఉల్లంఘించిందని జామియత్ మెమోరాండం పేర్కొంది. వక్ఫ్ బోర్డుల స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తుందని ఆరోపించింది.

# ఉప ప్రధానిగా నీతీశ్ కుమార్

**బీజేపీ నేత కీలక కామెంట్స్**

న్యూఢిల్లీ : త్వరలో ప్రధాని నరేంద్ర మోదీ సబార్డినేట్ రానున్నారా? ఉప ప్రధానిగా బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ కానున్నారా? అనే అంశం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్గా మారింది. డిప్యూటీ పీఎంగా నీతీశ్ ఎంపిక లాఛనమేనా అనే సందేహాలు మొదలయ్యాయి!. దీనికి బీజేపీ నేత, మాజీ కేంద్ర మంత్రి అశ్విని కుమార్ చౌబే చేసిన వ్యాఖ్యలే కారణం. ఇంతకీ అశ్వినీ కుమార్ ఏమన్నారంటే?

**'ఆదే జరిగితే'**

నీతీశ్ కుమార్ ఎన్డీఏకు కూటమి బలపడడానికి నీతీశ్ కుమార్ అపారమైన కృషి చేశారని అశ్వినీ కుమార్ చౌబే అన్నారు. సంకీర్ణ ప్రభుత్వంలో ప్రధాని మోదీ ప్రభుత్వాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఆయన ఉప ప్రధానమంత్రి కావాలనేది తన వ్యక్తిగత కోరిన అని మనసులో మాట బయటపెట్టారు. ఈ కోరిక నెరవేరితే బాబు జగ్జీవన్ రామ్ తర్వాత బిహార్ గడ్డపై పుట్టిన రెండో బిడ్డ ఆ పదవిని అదిష్టించినట్లు అవుతుందని చెప్పారు.



**అందుకే ఈ కామెంట్స్!**

జేడీయూ అధినేత నీతీశ్ కుమార్(74) ఈ ఏడాది చివర్లో బిహార్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. అయితే అటు ఇటు కూటములు మారుస్తున్న నితీశ్ను అడ్డు తొలగించుకోవాలని బీజేపీ భావిస్తున్నట్లు పలు మీడియా సంస్థలు కథనాలు ప్రచురిస్తున్నాయి. ఆయనను గౌరవ ప్రదంగా సాగనంపాలని, అందుకోసం నీతీశ్కు ఉప ప్రధాని పదవి ఇచ్చే అవకాశాలున్నట్లు కథనాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలోనే అశ్విని కుమార్ చౌబే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

**'బీజేపీ నేతల పగటి కలలు'**


అశ్వినీ కుమార్ చౌబే చేసిన వ్యాఖ్యలపై జేడీయూతో పాటు ప్రతిపక్ష ఆర్జేడీ కూడా స్పందించింది. ఎన్డీఏ భాగస్వాములందరూ బిహార్లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ను సంకీర్ణ నాయకుడిగా అంగీకరిస్తున్నారని చెప్పారు జేడీయూ ఎమ్మెల్సీ, అధికార ప్రతినిధి నీరజ్ కుమార్. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఓ ఇంటర్వ్యూలో చెప్పారన్నారు.
బీజేపీకి చౌబే స్వయం ప్రకటిత ప్రతినిధి అని ఆర్జేడీ అధికార ప్రతినిధి ఎజాజ్ అహ్మద్ అన్నారు. ఆయన్ను లేదా ఆయన కొడుకును సొంత పార్టీ పక్కన పెట్టిందని విమర్శించారు. "ఖచ్చితంగా, బీజేపీ- నితీశ్ కుమార్ను అడ్డు తొలగించాలని కోరుకుంటోంది. కానీ మా నాయకుడు తేజస్వి యాదవ్ ముఖ్యమంత్రి పదవి చేపడతారని చౌబే గ్రహించాలి. బీహార్లో సీఎం సీటు గురించి అందరు బీజేపీ నాయకులు పగటి కలలు కంటారు" ఎద్దేవా చేశారు.



# సమ్మర్ రష్ - మచిలీపట్నం నుంచి తిరుపతికి ప్రత్యేక రైళ్లు

ప్రయాణికుల సౌకర్యార్థం మచిలీపట్నం నుంచి తిరుపతికి ప్రత్యేక రైలు - ప్రకటించిన విజయవాడ రైల్వే అధికారులు వేసవి రద్దీ దృష్ట్యా ప్రయాణికుల సౌకర్యార్థం మచిలీపట్నం నుంచి తిరుపతికి ప్రత్యేక రైలు నడపనున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు తెలిపారు. 07121 నంబర్ ప్రత్యేక రైలు ఈ నెల 13 నుంచి మే 25 వరకు తిరుపతిలో రాత్రి 10:20 గంటలకు బయల్దేరుతుందని చెప్పారు. అర్ధరాత్రి 4:30 గంటలకు విజయవాడ, 7:20కి మచిలీపట్నం చేరుకుంటుందని పేర్కొన్నారు.
తిరుగు ప్రయాణంలో ఈ నెల 14 నుంచి మే 26 వరకు ఇదే రైలు 07122 నంబరుతో మచిలీపట్నంలో సాయంత్రం 5:40 గంటలకు బయల్దేరి తెల్లవారుజాము 3:20 గంటలకు తిరుపతి చేరుతుందన్నారు. మార్గంమధ్యలో రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, గుడివాడ, పెడన స్టేషన్లలో ఆగుతుందని అధికారులు వివరించారు.
: మరోవైపు తాజాగా చర్లపల్లి నుంచి తిరుపతికి ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. వేసవి రద్దీని దృష్టిలో పెట్టుకొని వారంలో రెండు రోజుల చొప్పున అదనంగా వీటిని నడపాలని నిర్ణయించినట్లు పేర్కొంది. ఏప్రిల్ 6న ప్రారంభమైన ఈ సర్వీసులు మే 31 వరకు నడవనున్నాయి. చర్లపల్లి నుంచి తిరుపతికి శుక్ర, ఆదివారాల్లో, తిరుపతి నుంచి చర్లపల్లికి శనివారం, సోమవారం ఈ ప్రత్యేక రైళ్లు నడుస్తాయి.

# తెలుగు రాష్ట్రాల నుండి భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు



హైదరాబాద్ః విజయవాడ రైల్వే స్టేషన్ నుండి ప్రారంభమయ్యే "హరిద్వార్-ఋషికేష్-వైష్ణోదేవి- అమృతసర్- ఆనంద్పూర్ యాత్ర" భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు పర్యటనను ఇండియన్ రైల్వేస్ క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్ సీటీసీ) ప్రకటించింది. ఈ రైలు మానసా దేవి ఆలయం %డ% హర్-కీ-పౌరీ (సాయంత్రం)వద్ద గంగా-హారతి, రామ్ ఝూలా మరియు లక్ష్మణ్ జూలా, ఆనంద్ సాహిబ్ గురుద్వారా - నైనా దేవి ఆలయం, గోల్డెన్ టెంపుల్ (శ్రీ హర్మందిర్ సాహిబ్ - శ్రీ అకల్ తఖ్త్ సాహిబ్), వాఘా బోర్డర్ (సమయం అనుమతిస్తే) మొదలైన ముఖ్యమైన ఆధ్యాత్మిక పర్యాటక ప్రదేశాలను దర్శింపచేస్తుంది. ఆంధ్ర ప్రదేశ్లోని విజయవాడ, గుంటూరు మరియు తెలంగాణలోని నల్గొండ, సికింద్రాబాద్, కాజీపేట్, పెద్దపల్లి, మంచిర్యాల్, సిర్పూర్ కాగజ్నగర్ వంటి ముఖ్యమైన స్టేషన్లలో ఎక్కే / దిగే సౌకర్యాన్ని అందిస్తుంది. ఈ యాత్ర మొత్తం 09 రాత్రులు / 10 రోజుల వ్యవధిలో కవర్ చేయబడుతుంది. ఇందులో అన్ని ప్రయాణ సౌకర్యాలు (రైలు మరియు రోడ్డు రవాణాతో సహా), వసతి సౌకర్యం, క్యాటరింగ్ ఏర్పాట్లు (ఉదయం టీ, అల్పాహారం, లంచ్ మరియు డిన్నర్ - ఆన్-బోర్డు మరియు ఆఫ్-బోర్డ్ రెండూ), ప్రయాణం అంతటా వృత్తిపరమైన మరియు స్నేహపూర్వక టూర్ ఎస్కార్ట్ సేవలు, రైలులో భద్రత (సిసిటీవి కెమెరాలు అన్ని కోచ్లలో అమర్చబడ్డాయి) పబ్లిక్ అనౌన్స్మెంట్ సౌకర్యం మరియు ప్రయాణ భీమా సౌకర్యాలు కల్పించబడ్డాయి.
" హరిద్వార్-రిషికేశ్-వైష్ణోదేవి-అమృతసర్- ఆనంద్పూర్ యాత్ర " (గురు కృపా యాత్ర ఎస్.సి.జెడ్.బి.జి.40)హరిద్వార్ మానసా దేవి ఆలయం సాయంత్రం సమయాన హర్-కీ-పౌరి వద్ద గంగా -హారతి రిషికేశ్ రామ్ ఝూలా మరియు లక్ష్మణ్ ఝూలా .ఆనంద్పూర్ ఆనంద్ సాహిబ్ గురుద్వారా - నైనా దేవి ఆలయంఅమృతసర్గోల్డెన్ టెంపుల్ ( శ్రీ హర్మందిర్ సాహిబ్ - శ్రీ అకల్ తఖ్త్ సాహిబ్), వాఘా సరిహద్దు (సమయం అనుమతిస్తే) మాతా వైష్ణోదేవి మాతా వైష్ణో దేవి ఆలయం
పర్యటన ప్రారంభ తేదీ 23.04.2025 నుండి 02.05.2025 వరకు(09 రాత్రులు/10 రోజులు) ఎక్కే / దిగే సౌకర్యాన్ని కలిగిన స్టేషన్లు విజయవాడ, గుంటూరు , నల్గొండ, సికింద్రాబాద్, కాజీ'ఏట , పెద్దపల్లి , మంచిర్యాల్ , సిర్పూర్ కాగజ్నగర్ , బల్హార్షా , వార్ధా & నాగ్పూర్
టూర్ ధర (ఒక్కొక్కరికి) : డబుల్/ట్రిపుల్ షేర్స్లీపర్రూ . 18,510/- 3ఏసిరూ. 30,730/- 2ఏసిరూ. 40,685/-చైల్డ్ (5-11 సంవత్సరాలు) స్లీపర్రూ. 17,390 /- 3ఏసి రూ. 29,420 /- 2ఏసి 39,110
ప్రయాణ ప్రణాళిక ప్రకారం బడ్జెట్ హోటళ్లలో రాత్రి బసనాన్-ఏసి గది ఏసీ గది. ఏసీ గది
రవాణా సౌకర్యం ఏసీ లేని వాహనం ఏసీ లేని వాహనం, ఏసీ వాహనం
ఈ యాత్ర బుకింగ్ కోసం ఆసక్తి గల ప్రయాణికులు ఆన్లైన్ బుకింగ్ల కోసం ఐఆర్ సీటీసీ వెబ్సైట్:www.irctctourism.com సందర్శించవచ్చు

# పరారీలో కాకాణి ... లుకౌట్ నోటీసులు



నెల్లూరు: వైకాపా నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఆయన దేశం విడిచి వెళ్లకుండా ఈ చర్యలు తీసుకున్నారు. అన్ని ఎయిర్-పోర్టులు, సీపోర్టులకు పోలీసులు సమాచారం ఇచ్చారు. ఇప్పటికే కాకాణి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. మరోవైపు పోలీసులు మూడు సార్లు నోటీసులు ఇచ్చినా ఆయన విచారణకు హాజరు కాలేదు. 12 రోజులుగా కాకాణి, మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నారు. వీరి ఆచూకీ కోసం ఎస్పీ కృష్ణకాంత్ నేతృత్వంలో 6 పోలీసు బృందాలు రంగంలోకి దిగాయి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ప్రాంతాల్లో ముమ్మరంగా గాలిస్తున్నాయి. ర్జ్ అక్రమ తవ్వకాలు, భారీ ఎత్తున పేలుడు పదార్థాల వినియోగంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై ఇప్పటికే క్వార్ట్జ్ అక్రమ తరలింపు, అట్రాసిటీ, పోలీసులను దూషించిన కేసులను నమోదు చేశారు. తన అనుచరులతో కలిసి విదేశాలకు కలిసి రూ.250 కోట్లకుపైగా విలువ చేసే క్వార్ట్జ్ ఎగుమతి చేసినట్లు ఆరోపణలున్నాయి. ఈక్రమంలో విదేశాల నుంచి పెద్దమొత్తాల్లో నగదు బదిలీపై పూర్తిస్థాయిలో పోలీసులు ఆరా తీస్తున్నారు. పేలుడు పదార్థాలు సరఫరా చేసిన కంపెనీలు, కొన్న వ్యక్తులు, వినియోగంపైనా దర్యాప్తు చేస్తున్నారు.

# ఏపీలో 28 మంది డీఎస్పీలు బదిలీ

అమరావతి: రాష్ట్రంలో 28 మంది డీఎస్పీ(సివిల్)లు బదిలీ అయ్యారు. ఈ మేరకు పోలీసు శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వెయింటింగ్‌లో ఉన్న కొంతమంది డీఎస్పీలకు కొత్తగా పోస్టింగ్ ఇచ్చారు. ఈ బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని పోలీసు శాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.

# ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సేవలు, స్మార్ట్ టివి సదుపాయం

### కార్యాలయానికి ఫైబర్ నెట్ ద్వారా ఇంటర్నెట్ సేవలు - ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సేవలు స్మార్ట్ టీవీ సదుపాయం కల్పిస్తామని ఐటీ, పరిశ్రమల మంత్రి డీ. శ్రీధర్ బాబు వెల్లడించారు. బేగంపేటలో గురువారం నాడు టీ ఫైబర్ నూతన కార్యాలయాన్ని ప్రారంబించిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. కేబుల్ ఆపరేటర్ల సహకారంతో లాస్ట్ మైలు వరకు టివి ఛానెల్స్ సదుపాయాలు కూడా కల్పిస్తామని తెలిపారు. టీవీ సెట్లను కంప్యూటరు మానిటర్ గా వినియోగించుకుని విద్యార్థులు ప్రయోజనం పొందేలా టెక్నాలజీ రూపొందించినట్టు శ్రీధర్ బాబు చెప్పారు. 'టీ ఫైబర్ ఇప్పటికే 424 మండలాల్లోని 8,891 గ్రామ పంచాయతీలను అనుసంధానం చేసింది. మరో 7,187 పంచాయతీలు సేవలు అందుకోవటానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ సంవత్సరం 30 వేల ప్రభుత్వ కార్యాలయాలకు కనెక్టివిటీ కల్పించాం. 2027 నాటికి 60 వేల కార్యాలయాలను అనుసంధానం చేస్తాం. టీ ఫైబర్ ఇకపై %ట-చీఱ% పేరుతో సేవలు అందిస్తుంది. కార్యక్రమంలో వ్యాపార భాగస్వాములతో 9 అవగాహన ఒప్పందాలపై సంతకాలు జరిగాయి'. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు టీ ఫైబర్ కొత్త లోగోను ఆవిష్కరించారు. 'తెలంగాణ ప్రభుత్వానికి సంబంధించిన డేటాను సురక్షితంగా ఉంచగల సావరిన్ క్లౌడ్ ను మంత్రి ప్రారంభించారు. కేవలం వైర్లను జత చేయటం కాదు. ప్రజలను, వాళ్ళ ఆలోచనలను, అవకాశాలను కలుపుతున్నాం అని మంత్రి ప్రకటించారు. టీ ఫైబర్ కోసం కొత్త విజన్ డాక్యుమెంట్ ను ఆవిష్కరించారు. తెలంగాణా ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గా శ్రీధర్ బాబు బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఐటీ శాఖ డిప్యూటీ సెక్రెటరీ భవేష్ మిశ్రా, టీ ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్ పన్నేరు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఐటిడిపి కార్యకర్త కిరణ్ అరెస్ట్

### సొంత కార్యకర్తనూ ఉపేక్షించని కూటమి సర్కారు



గుంటూరుః సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యల విషయంలో సొంత పార్టీ శ్రేణులనూ టీడీపీ ఉపేక్షించడం లేదు. ఎవరు నోరు జారినా తప్పేనని మాటల్లో చెప్పడమే కాకుండా చేతల్లో కూడా చేసి చూపిస్తోంది. వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అతనిపై కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరింది. ఈ మేరకు పోలీసులు కిరణ్‌పై కేసు నమోదు చేశారు.
కిరణ్ హైదరాబాద్ నుంచి ఓ వాహనంలో వస్తున్నారనే సమాచారంతో మంగళగిరి గ్రామీణ పోలీసులు ఇబ్రహీంపట్నం వద్ద అతడిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గతంలో రిషికొండ ప్యాలెస్‌పై తాను చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో తనకు మంచి గుర్తింపు లభించిందని, మళ్లీ అలాంటి గుర్తింపు వస్తుందనే ఉద్దేశంతో ఇలాంటి వ్యాఖ్యలు చేసినట్లు కిరణ్ పోలీసులకు చెప్పినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. కేవలం గుర్తింపు కోసమే తానీ వ్యాఖ్యలు చేశానని, ఇందులో ఎవరి ప్రమేయమూలేదని స్పష్టం చేసినట్లు సమాచారం. అంతకుముందు వైఎస్ భారతిని కిరణ్ క్షమాపణలు కోరాడు. మరోవైపు సామాజిక మాధ్యమాల్లో గాడి తప్పిన వ్యక్తులను నియంత్రించేందుకు కూటమి ప్రభుత్వం గత తొమ్మిది నెలల్లో అనేక చర్యలు చేపట్టింది. నేడు వైఎస్ జగన్‌పై, ఆయన కుటుంబ సభ్యులపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన అంశాన్ని కూడా అంతే సీరియస్‌గా తీసుకుని చర్యలకు దిగింది. వ్యక్తులపై, వారి కుటుంబ సభ్యులపై ఎవరు కించపరిచేలా, జుగుప్సాకరంగా వ్యాఖ్యలు చేసినా వారు ఏ పార్టీకి చెందిన వారైనా వారిపై సర్కార్ చాలా కఠినంగా వ్యవహరిస్తుందని తాజా అరెస్ట్ ద్వారా మరోసారి స్పష్టమైంది.

# మహనీయుల వల్లే విప్లవత్మక మార్పులు

### బడుగు బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి - సీఎం రేవంత్ రెడ్డి కృషి వల్ల యూనివర్సిటీలకు నిధులు
### ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో యూనివర్సిటీలకు మేలు - మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వెల్లడి

**తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:**

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మహనీయుల జయంత్యుత్స వాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నాలుగు రోజుల పాటు జరగనున్న కార్యక్రమాలను కిక్కిరిసిన విద్యార్థుల కేరింతల మధ్య ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. మహాత్మా జ్యోతిబాపూలే, జగ్జీవన్ రామ్, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ల జీవితం, వారు నడిచిన మార్గం నేటి తరానికి ఆదర్శమని ఈ సందర్భంగా ప్రసాద్ కుమార్ అన్నారు. ముగ్గురు సంఘ సంస్కర్తలు భారత దేశ చరిత్రనే మార్చేశారని అసమానతలు, అస్పృశ్యత, కుల వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడి ఘనీయమైన మార్పులకు బాటలు వేశారని గుర్తు చేశారు. విద్య, మహిళాసాధికారత కోసం చేసిన కృషిని కొనియాడారు. భారత సమాజంలో సంస్కరణల దిశగా చేసిన విప్లవాత్మక మార్పులు మహనీయుల దూరదృష్టి వల్లే సాధ్యమయ్యాయని గడ్డం ప్రసాద్ కుమార్ వివరించారు. వారు చూపించిన మార్గం సమాజంలో ఉన్న కఠిన స్థితగతులు, వివక్షలు, అసమానతలను తొలగించేందుకు ఎంతగానో సహాయపడ్డాయని గుర్తు చేశారు. మహనీయుల జయంతి సందర్భంగా వారు అనుసరించిన మార్గాన్ని భవిష్యత్తు తరాలకు అన్వయించేలా నేటి తరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పేద, బలహీన వర్గాల విద్యార్థుల సంక్షేమం దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని ఇటీవలే విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. ఉద్యోగాల కల్పనలోనూ విప్లవాత్మక మార్పులు చేస్తోందని వివరించారు. మహిళలు, విద్యార్థులు, పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల భర్తీ కోసం ఇటీవలే ప్రభుత్వ నియమావళి విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్ తెలిపారు. సజావుగా నియామక ప్రక్రియ పూర్తవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మహనీయుల జయంత్యుత్సవాల్లో పాల్గొనే అవకాశం రావట



ఆనందంగా ఉందని అన్నారు. అద్భుతమైన కార్యక్రమం ద్వారా మహనీయుల జీవితాలను విద్యార్థులకు పరిచయం చేసే కార్యక్రమాన్ని నిర్వహించటం నిజంగా ఆదర్శప్రాయమని ఇందుకు కృషి చేస్తున్న ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం చొరవను అభినందించారు.
గౌరవ అతిథిగా హాజరైన రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ డాక్టర్ రియాజ్ తన ప్రసంగం ద్వారా విద్యార్థులను ఉత్తేజ పరిచారు. భారత చారిత్రక వాస్తవాలను వివరిస్తూ... మహనీయుల స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. వాస్తవిక సమాజాన్ని అర్థం చేసుకోవటం తో పాటు సైంటిఫిక్ అవగాహనను మెరుగుపరుచ ుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలోని అపసవ్య ధోరణులను అర్థం చేసుకుని... రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకునే దిశగా యువత ఆలోచించాలని అన్నారు. ప్రొఫెసర్ కుమార్ నేతృత్వంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం తీసుకున్న చొరవ మిగతా విద్యాసంస్థలు కూడా తీసుకోవాలని, మహనీయుల చరిత్ర, వారి దృక్పథాలను భవిష్యత్తు తరాలను అందించాలని ఆకాంక్షించారు. భారత దేశంలో విద్య, సామాజిక సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహాత్మా జ్యోతిబా పూలే జీవితం ఆదర్శమని ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం అన్నారు. అణచివేతకు వ్యతిరేకంగా, శ్రామిక హక్కుల కోసం పోరాడిన జగ్జీవన్ రామ్ జీవితాన్ని విద్యార్థులు అధ్యయం చేయాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ రూపశిల్పి, సమాజంలోని ప్రతి వ్యక్తికి గౌరవం, సమాన హక్కులు ఉండాలని అందుకు అనుగుణంగా కార్యాచరణ అందించిన స్వాప్నికుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని అభివర్ణించారు. మహనీయులు అందించిన స్ఫూర్తితో సమాజానికి అవసరమైన మేధస్సు అందించేందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ చరిత్ర, ప్రతిష్ట, ప్రపంచ, జాతీయ స్థాయి గుర్తింపు ను ఈ సందర్భంగా ప్రొఫెసర్ కుమార్ వివరించారు. శాస్త్ర సాంకేతిక, అంకురాల ఏర్పాటు, నూతన ఆవిష్కరణలత పాటు సామాజిక అంశాలపై విస్తృత అధ్యయనం ద్వారా సామాజిక సమస్యలకు పరిష్కారం దిశగా పరిశోధకులు, విద్యార్థులు కృషి చేస్తున్నారని వెల్లడించారు. విధాన నిర్ణయాలు, సంక్షేమ పథకాలు, వాటి ప్రభావం పై పరిశోధనల ద్వారా ప్రభు త్వానికి అవసరమైన నివేదికలు అందించేందుకు కృషి చేస్తున్నా మని అన్నారు. మహనీయుల జయంత్యుత్సవాలను ప్రారంభించిన శాసనసభా పతి ప్రసాద్ కుమార్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రారంభోత్సవాల తర్వాత పలు అంశాలపై నిపుణులు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. "అట్టడుగు వర్గాల సాధికారత %-% వర్తమానం - భవిష్యత్తు - అవకాశాలు" అనే అంశంపై ప్రొఫెసర్ ఇ. సుధారాణి కీలకోపన్యాసం చేశారు. మొదటి రోజు పదమూడు అంశాలపై పలువురు అధ్యాపకులు, నిపుణులు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. మరో మూడు రోజుల పాటు మహనీయుల జయంత్యుత్సవాలు జరగనున్నాయి.
ఠాగూర్ ఆడిటోరియంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సెల్ తో పాటు యూజీసీ వ్యవహారాల డీన్ కార్యాలయం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి దాదాపు 15 వందల మందికిపై గా విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితెందర్ నాయక్, ప్రొఫెసర్ లావణ్య, సీనియర్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్

### కిరణ్ అంతు చూస్తామని బెదిరింపులు



గుంటూరుః వైఎస్సార్సీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను గుంటూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చేబ్రోలు కిరణ్‌ను తీసుకెళ్తున్న వాహనాన్ని ఆయన అడ్డగించారు. అంతేకాక అతని అంతు చూస్తామని బెదిరించారు. కిరణ్‌ను మంగళగిరి నుంచి గుంటూరుకు తరలిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. గుంటూరు వరకూ పోలీసు వాహనాన్ని మాధవ్ వెంబడించారు. ఈ క్రమంలో విధులను అడ్డుకుంటున్నారని మాజీ ఎంపీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# జగన్.. ఆ మాటలేంటి ?




తిరుపతి: పోలీసులను బట్టలూడదీసి కొడతానని వైసీపీ అధినేత జగన్ బెదిరించడం చూస్తే అతనిపై క్రిమినల్ కేసు పెట్టాలని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అధికారులను భయపెట్టేలా మాటలేంటంటూ మండిపడ్డారు. తిరుపతి పార్లమెంటు టీడీపీ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఆయన.. ఇప్పుడు అదే పోలీసులు రక్షణగా వస్తే వారిని అవమానపరిచేలా మాట్లాడటం మంచిది కాదన్నారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తే జగన్ బయటకు వచ్చేఅరు కాదన్నారు.
వైసీపీ హయాంలో ఏ చిన్న కార్యక్రమం చేయాలన్నా తమను హౌస్ అరెస్టులు చేసేవారని గుర్తుచేశారు. ఇప్పుడలా చేయడం లేదన్నారు. వైసీపీలో జరిగిన అక్రమాలపై లోతైన విచారణ జరుగుతోందని, అందుకే ఆలస్యం కావచ్చేమోగానీ ఎవరూ తప్పించుకోలేరన్నారు. కేసుల్లో ఉన్నవారు ముందుగానే బెయిల్కోసం ప్రయత్నిస్తున్నారంటే వారి ప్రమేయం ఉంటుందన్న అనుమానం కలుగుతోందన్నారు. అనంతపురం జిల్లాలో ఒక కుటంబ తగాదాల్లో చనిపోయిన వ్యక్తిని శవ రాజకీయం చేశారని విమర్శించారు.

### ఒంటిమిట్ట సీతారాముల కల్యాణం

# 60 వేల మంది వీక్షించేలా ఏర్పాట్లు

### ఏర్పాట్లపై టీటీడీ ఛైర్మన్ సమీక్ష

తిరుమలః ఒంటిమిట్టలో శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఐదో రోజు వైభవంగా జరిగాయి. మోహినీ అలంకారంలోఉన్న రాములవారు మాఢ వీధుల్లో విహరిస్తూ జగన్మోహనాకారుడిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. వాహన సేవలో పాల్గొన్న భక్తులు పరవశానికి లోనయ్యారు.
కర్పూర హారతులతో స్వామివారిని ప్రార్థించారు.
మరోవైపు బ్రహ్మోత్సవాల్లో భాగంగా టీటీడీ ఏర్పాటు చేసిన రామాయణ కళాకృతుల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంటోంది. రాఘవుడు జన్మించినప్పటి నుంచి శ్రీరామ పట్టాభిషేకం వరకు ఉన్న ప్రధాన ఘట్టాలను అందంగా కళాకృతుల రూపంలో తీర్చిదిద్దారు. జానకిరాముల స్వయంవరం, సీతాపహరణ, రామసేతు నిర్మాణం, రావణాసురుడిని సంహరించడం వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. కోదండరామస్వామి ఆలయం పక్కనే ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను చూసేందుకు జనం పెద్దఎత్తున తరలివస్తున్నారు.
: ఒంటిమిట్ట రామాలయంలో శుక్రవారం జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణానికి సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. దీనిపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తిరుమలలో సమీక్ష నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.
కల్యాణ వేదిక ప్రాంగణంలోని 147 గ్యాలరీల్లో 60,000ల మంది వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. ప్రతి గ్యాలరీలో పోలీసులు, పారామెడికల్, శ్రీవారి సేవలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. కల్యాణ వేదిక వద్ద తలంబ్రాల పంపిణీకి తొలిసారిగా 28 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. భక్తులకు తలంబ్రాలు, కంకణం, లడ్డూ, అన్నప్రసాదాలు అందించనున్నారు.
అలాగే కాలినడకన వచ్చే భక్తుల కోసం 11 ప్రాంతాల్లో షెడ్లు ఏర్పాటు చేసినట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. అదేవిధంగా షెడ్ల వద్ద చలివేంద్రం, పానకం, మజ్జిగ, కూలర్లు ఉండేలా చూస్తున్నామని తెలిపారు.
ఆలయ సమీపంలో క్యూలైన్లలో వెళ్లే భక్తుల కోసం జర్మన్ షెడ్లు ఏర్పాటు చేశామన్నారు. సీతారాముల



కల్యాణోత్సవం వీక్షించేలా 23 ఎల్ఈడీ స్క్రీన్లు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. 2,500 మంది పోలీసులు, 400 మంది టీటీడీ విజిలెన్స్ సిబ్బందితో భద్రత కల్పిస్తున్నామని చెప్పారు. ఆలయ పరిసరాల్లో 7 డ్రోన్లు, 130 సీసీ కెమెరాలతో పర్యవేక్షిస్తామని బీఆర్ నాయుడు వెల్లడించారు.

## అబ్కీ బార్ అర్జున్ సర్కార్ స్లోగన్‌తో

# హిట్-3 ట్రైలర్ డేట్ రివీల్



నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ : ది 3 కేస్ మ్యూజిక్ ప్రమోషన్స్ లీడ్ పెయిర్ రొమాంటిక్ సాంగ్ తో ప్రారంభమయ్యాయి. నాని, శ్రీనిధి శెట్టి ఈ పాటలో డాజ్లింగ్ కెమిస్ట్రీతో ఆకట్టుకున్నారు. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. మిక్కీ జె మేయర్ సంగీతం అందించారు. ఈ రోజు, మేకర్స్ సెకెండ్ సింగిల్ - అబ్కీ బార్ అర్జున్ సర్కార్ రిలీజ్ చేశారు.

ఈ పాట అర్జున్ సర్కార్ పాత్రకు ప్రాణం పోసింది. ఇది అతని వ్యక్తిత్వాన్ని ప్రజెంట్ చేస్తోంది, ఈ సాంగ్ అతని ఫెరోషియస్ ఎనర్జీని సూచిస్తోంది. అతను తన శత్రువులకు పీడకల, తప్పుకు ప్రతీకారం తీర్చుకునే కఠినమైన తత్వాన్ని కలిగి ఉంటాడు. కృష్ణకాంత్ రాసిన సాహిత్యంతో అతని పాత్ర సారాంశాన్ని పాట ద్వారా అద్భుతంగా చూపించారు.

మిక్కీ జె మేయర్ ఆకట్టుకునే ట్రాక్ను, ఎలక్ట్రిఫైయింగ్ ఆర్కెస్ట్రేషన్ తో కంపోజ్ చేశారు, అనురాగ్ కులకర్ణి డైనమిక్ వాయిస్ సాంగ్ ని మరోస్థాయికి తీసుకెళుతుంది. నాని కమాండింగ్ ప్రజెన్స్, సాంగ్ లో ఇంటెన్స్ ఎనర్జీని నింపుతుంది. అర్జున్ సర్కార్ ఎసెన్స్ ని కంప్లీట్ గా ప్రజెంట్ చేసే అడ్రినలిన్-చార్జ్డ యాంథమ్ ని క్రియేట్ చేస్తోంది. సాను జాన్ వర్గీస్ మ్యాజికల్ కెమరా వర్క్ అందిస్తూ, ప్రతి మూమెంట్ ని అద్భుతంగా తీర్చిదిద్దాడు, కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్. శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్. ఏప్రిల్ 14న ట్రైలర్ను విడుదల చేయనున్నట్లు మేకర్స్ పాట ద్వారా అనౌన్స్ చేశారు. : 3 మూవీ మే 1న విడుదలకు సిద్ధమవుతోంది.

# క్రూసియల్ రోల్‌లో టబు



డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి నటిస్తున్న తన అత్యంత ప్రతిష్టాత్మక పాన్-ఇండియా ప్రాజెక్ట్ను ఇటీవలే అనౌన్స్ చేశారు. ఉగాది శుభ సందర్భంగా ప్రకటించిన ఈ చిత్రాన్ని పూరి జగన్నాథ్, చార్మీ కౌర్ తమ బ్యానర్ పూరి కనెక్ట్స పావు గ్రాండ్ గా నిర్మిస్తారు.

ఈ హైలీ యాంటిసిపేటెడ్ సినిమా కోసం పూరి జగన్నాథ్ పవర్ ఫుల్ కథ ని రాశారు. ఇందులో విజయ్ సేతుపతి నెవర్ బిఫోర్ క్యారెక్టర్ కనిపించబోతున్నారు. విజయ్ సేతుపతి అవుట్ స్టాండింగ్ పెర్ఫార్మెన్స్, డిఫరెంట్ అవతార్ లో చూడబోతున్నారు ఆడియన్స్. ఎక్సయిట్మెంట్ పెంచుతూ, యాక్ట్రెస్ టబు ఈ చిత్రంలో చాలా కీలకమైన పాత్రలో కనిపించనున్నారు. సెలెక్టెడ్ రోల్స్ కి పాపులరైన టబు, ఈ పాత్ర, కథాంశం నచ్చి వెంటనే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో భాగం కావడానికి అంగీకరించారు. ఈ సినిమా జూన్లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీతో సహా పలు భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. త్వరలోనే ఈ చిత్రంలోని ఇతర నటీనటులు, సిబ్బందిని మేకర్స్ అనౌన్స్ చేశారు.

# బాలీవుడ్‌కి రాశీఖన్నా సలహాలు!



బాలీవుడ్ వరుస వైఫల్యాల నేపథ్యంలో చిత్ర పరిశ్రమకు స్టార్ హీరోలంతా సలహాలు జారీ చేస్తోన్న సంగతి తెలిసిందే. దర్శక, రచయితలు మూస ధోరణి వదిలి కొత్త పద్దతిలో సినిమాలు తీయాలంటూ ప్రత్యేకంగా తెలుగు పరిశ్రమను చూసి నేర్చుకోవాలంటూ సలహాలు వెళ్తున్నాయి. అమితాబచ్చన్, అమీర్ ఖాన్, సల్మాన్ ఖాన్ లాంటి స్టార్ హీరోలు ఇప్పటికే తమ అభిప్రాయాల్ని ఎంతో ఓపెన్ గా షేర్ చేసుకున్నారు.

పాన్ ఇండియాలో మనం ఎందుకు వెనుకబడుతున్నాం? అన్నది విశ్లేషించుకుని ఆ మార్కెట్ ను అందుకోవడానికి సమిష్టిగా చేయాల్సింది చేద్దామంటూ కొంత మంది హీరోలు ముందుకొచ్చారు. కానీ ఈ ప్రపోజల్ విషయంలో ఏ దర్శక, నిర్మాత బాలీవుడ్ నుంచి స్పందించలేదు. మనకన్నా ఎవరు గొప్పగా సినిమాలు తీయగలరు? అన్న ధోరణిలోనే ఇంకా కనిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా బాలీవుడ్ మారాలంటూ రాశీఖన్నా కూడా తోచిన సలహా ఇచ్చింది. ఈ మధ్య కాలంలో దక్షిణాది చిత్రాలు అనువాద రూపంలో అన్ని భాషల్లో అన్ లైన్ లో అందుబాటులో ఉంటున్నాయి. అందువల్ల ఆ సినిమాలు రీమేక్ చేసినా బాలీవుడ్ లో మంచి ఫలితాలు సాధించడం లేదు. ఈ విషయంలో బాలీవుడ్ చాలా మారాల్సిన అవసరం ఉంది. మూస ధోరణి వదిలి కథల విషయంలో మరింత లోతుగా విశ్లేషించగలగాలి. ప్రస్తుతం ప్రేక్షకులు కొత్తదనం కోరుకుంటున్నారు. అలాంటి సినిమాల్లో స్టార్లు లేకపోయినా ఆదరిస్తున్నారు. ఓటీటీ లు కూడా కొత్త కాన్సెప్ట్ లతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటున్నాయి. సినిమాల్ని మించి వినూత్నమైన కాన్సెప్ట్ ఓటీటీ కంటెంట్ అలరిస్తుంది. ఆ పోటీని ఎదుర్కుని థియేట్రికల్ మార్కెట్ లో నిలబడాలంటే? అంతకు మించిన వ్యూహంతో ముందు కెళ్లాల్సిన అవసరం అంతే ఉందని సూచించింది.

# 12న, విశ్వంభర ఫస్ట్ సింగిల్



మెగాస్టార్ చిరంజీవి మాగ్నమోపస్ 'విశ్వంభర' ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. టీజర్ విడుదలైన తర్వాత ఈ చిత్రం కోసం డిజైన్ చేసిన మెస్మరైజ్ చేసే వరల్డ్ లోకి ఒక గ్లింప్స్ అందించింది. ప్రతిష్టాత్మక క్రియేషన్స్ బ్యానర్పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్-ప్రొడక్షన్ దశలో ఉంది. తాజాగా మేకర్స్ సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్ ని కిక్ స్టార్ట్ చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు.

ఈ చిత్రం ఫస్ట్ సింగిల్ - అకాడమీ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ కీరవాణి స్వరపరిచిన రామ రామ ఏప్రిల్ 12న విడుదల కానుంది. సాంగ్ టైటిల్, పాట పోస్టర్ కూడా రామ రామ భక్తి గీతం అని సూచిస్తున్నాయి. ఈ పోస్టర్ లో చిరంజీవి చుట్టూ హనుమంతుడి వేషధారణలో ఉన్న పిల్లలు, బ్యాక్ డ్రాప్ లో రాముడి గొప్ప విగ్రహం ఉంది. సరస్వతిపుత్ర రామజోగయ్య శాస్త్రి ఈ పాట కోసం సాహిత్యం రాశారు.

తన బ్లాక్బస్టర్ ఫస్ట్ మూవీ బింబిసారతో చెరగని ముద్ర వేసిన దర్శకుడు వశిష్ట, విశ్వంభర ని అత్యద్భుతంగా చిత్రీకరిస్తున్నారు,

దీనిని ఆయన తన అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టా భావిస్తారు.

ఈ చిత్రంలో త్రిష కృష్ణన్, ఆశికా రంగనాథ్ హీరోయిన్స్ గా నటిస్తుండగా, కునాల్ కపూర్ కీలక పాత్ర పోషించారు.

ఈ చిత్రానికి డీవోపీ చోటా కె నాయుడు, ప్రొడక్షన్ డిజైనర్ ఎఎస్ ప్రకాష్.

## అర్జున్ S/O వైజయంతిలో కళ్యాణ్ రామ్ అద్భుతంగా పెర్ఫామ్ చేశారు : విజయశాంతి



నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స పతాకాలపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించిన ఈ చిత్రానికి ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించగా, విజయశాంతి హీరో తల్లిగా కీలక పాత్ర పోషిస్తుంది. తల్లీ కొడుకుల అనుబంధం సినిమా ప్రధానాంశం. ఈరోజు, చిత్తూరులో జరిగిన గ్రాండ్ ఈవెంట్లో సినిమా సెకండ్ సింగిల్- ముచ్చటగా బంధాలే సాంగ్ ని లాంచ్ చేశారు. లేడీస్ సూపర్ స్టార్ విజయశాంతి మాట్లాడుతూ.. సినిమాలో పని చేసిన అందరికీ అభినందనలు. కళ్యాణ్ రామ్ బాబు తల్లి గురించి ఎంత అద్భుతంగా చెప్పాడు. తను విలువలు ఉన్న మనిషి, క్రమశిక్షణ గల మనిషి. ఎన్టీ రామారావు గారి మనవడు. ఆ క్రమశిక్షణ ఎక్కడికి పోతుంది. ఈ సినిమాని చాలా అద్భుతంగా చేశాడు. 18వ తారీఖున మీరంతా చూస్తారు. మీరంతా మెచ్చుకుంటారు. అంత అద్భుతంగా చేసాడు. ఈ కాలేజీలో ఇంత గ్రాండ్ వెల్కమ్ ఇచ్చిన స్టూడెంట్స్ అందరికీ థాంక్యూ. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాం. నిజాయితీ పని చేసాం. ఈ సినిమాని చాలా పెద్ద హిట్ చేయవలసిందిగా మీ అందరిని కోరుకుంటున్నాను. థాంక్యూ'అన్నారుహీరో నందమూరి కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ.. చిత్తూరు ప్రజలకు ఇక్కడే విద్యార్థులకు, మా నందమూరి అభిమానులందరికీ లవ్ యు ఆల్. మీ అందరికీ జీవితాంతం రుణపడి ఉంటాను. ఒక అమ్మ ప్రాణాన్ని పణంగా పెట్టి ఒక బిడ్డకి జన్మనిస్తుంది. ఈరోజు మనం వేసే ప్రతి అడుగు అమ్మ నేర్పిందే. అలాంటి అమ్మలని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఆ బాధ్యత కోసం మనం ఎంత త్యాగం చేసిన సరిపోదు. అదే అర్జున్ సన్నాఫ్ వైజయంతి. చాలా నిజాయితీగా చేసిన సినిమా ఇది. కాలేజ్ లైఫ్ బెస్ట్ లైఫ్. ఇక్కడ ఎంజాయ్ చేయండి. భాద్యతగా ఉండండి. నేర్చుకోండి. ఎందుకంటే ఇక్కడ మనం నేర్చుకున్నదే రేవు మనకి లైఫ్ ఇస్తుంది. ఇక్కడికి విచ్చేసినఅందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. 12వ తేదీన మా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఉండబోతుంది. ఆ ఈవెంట్ కి తమ్ముడు వస్తాడు. ఆరోజు మరిన్ని విశేషాలు మాట్లాడుకుందాం. ఈ ఈవెంట్ అద్భుతంగా జరగడానికి మాకు సహకరించిన పోలీస్ డిపార్ట్మెంట్ వారికి, అందరికీ పేరుపేరు ధన్యవాదాలు'అన్నారు

# కృష్ణ లీల మోషన్ పోస్టర్ అద్భుతంగా వుంది : హీరో నిఖిల్



యంగ్ ట్యాలెంటెడ్ దేవన్ హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో ఓ సూపర్ నేచురల్ లవ్ స్టోరీ రూపొందుతోంది. ధన్య బాలకృష్ణన్ హీరోయిన్ గా నటిస్తోంది. బేబీ వైష్ణవి సమర్పణలో మహాసేన్ విజువల్స్ బ్యానర్ పై జ్యోత్స్న జి చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కథ మాటలు- అనిల్ కిరణ్ కుమార్ జి అందించారు. ఈ సినిమాకి 'కృష్ణ లీల' అనే బ్యూటీఫుల్ టైటిల్ ఖరారు చేశారు. 'తిరిగొచ్చిన కాలం'అనేది ట్యాగ్ లైన్. ఈ సినిమా టైటిల్, మోషన్ పోస్టర్ లాంచ్ ఈవెంట్ కు ముఖ్య అతిథులుగా హీరో నిఖిల్, బ్రహ్మశ్రీ ఎల్ వీ గంగాధర్ శాస్త్రి, డీవోపీ చోటా కే నాయుడు హాజరయ్యారు. టైటిల్ లాంచ్ ప్రెస్ మీట్ లో హీరో నిఖిల్ మాట్లాడుతూ.. దేవన్ చాలా పాషన్ వున్న యాక్టర్ డైరెక్టర్. హ్యాపీడేస్ కి ముందు నేను కూడా ఒక మంచి అవకాశం కోసం తపన పడేవాడిని. దేవుడి దయవల్ల నాకు హ్యాపీ డేస్ దొరికింది. అదే దేవుడి దయవల్ల తనకి కృష్ణ లీలతో పెద్ద హిట్ రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మోషన్ పోస్టరు నాకు చాలా నచ్చింది. ఇందులో దేవ్ డిఫరెంట్ సేడ్స్ నాకు చాలా నచ్చాయి. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. అందరూ ఈ టీం ని సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను'అన్నారు బ్రహ్మశ్రీ ఎల్వీ గంగాధర్ శాస్త్రి మాట్లాడుతూ.. జై శ్రీకృష్ణ. దేవన్ చాలా పాజిటివ్ పర్సన్. తనని చూడగానే చాలా పాజిటివ్ వైబ్ వచ్చింది. నిరంతరం ప్రయత్నంలో ఉన్న వాడే ఎప్పటికైనా ఘనవిజయం సాధిస్తాడు. దేవన్ కూడా అలాంటి ఘన విజయం ఈ సినిమాతో సాధిస్తాడనే నమ్మకం ఉంది. ఈ సినిమా రచయిత అనిల్ గారు చాలా సంస్కారవంతులు. కృష్ణ లీల చాలా అద్భుతమైన టైటిల్. ఈ సినిమా ఆల్ టైం హిట్స్ గా నిలుస్తుందని నమ్మకం ఉంది. ఈ సినిమా పాటలు విన్నాను. చాలా గొప్ప సాహిత్యం సంగీతం ఇందులో ఉన్నాయి. ఈ సినిమా చాలా గొప్ప విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అన్నారు డీవోపీ చోటా కే నాయుడు మాట్లాడుతూ... ఈ సినిమా కథ నాకు చాలా నచ్చింది. నిర్మాతలు చాలా పాషన్ తో ఈ కథని చేస్తున్నారు. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. నిఖిల్ ఈవెంట్ కి రావడం చాలా ఆనందంగా ఉంది. తన లాంటి యంగ్ స్టార్ ఇలాంటి అప్ కమింగ్ యంగ్ స్టార్స్ కి సపోర్ట్ చేయడం చాలా మంచి పరిణామం. దేవన్ చాలా టాలెంటెడ్. ఈ సినిమాతో తప్పకుండా అతనికి మంచి పేరు వస్తుంది'అన్నారు హీరో, డైరెక్టర్ దేవన్ మాట్లాడుతూ. అందరికీ నమస్కారం .ముందుగా నన్ను కన్న మా అమ్మానాన్నలకి కృతజ్ఞతలు. నాకు సినిమా జీవితాన్ని ఇచ్చిన మా నిర్మాతలు జ్యోత్స్న గారికి అనిల్ గారికి ధన్యవాదాలు. వారికి లైఫ్ లాంగ్ రుణపడి ఉంటాను. చోటా కె నాయుడు గారు నాకు ఇష్టమైన కెమెరామెన్. ఆయనతో కలవడానికి చాలా ప్రయత్నాలు చేశాను. ఫైనల్ గా ఆయనని కలిసి ఈ సినిమా కథ చెప్పాను. ఆయన కొన్ని మార్పులు చెప్పారు. అవి మాకు చాలా హెల్ప్ అయ్యాయి. చోటా అన్నకి థాంక్యూ. ఆయనే నాకు ఇండస్ట్రీలో బ్యాగ్రౌండ్. ఈ జర్నీ ఒక మిరాకిల్ లా మొదలైంది. గంగాధర్ శాస్త్రి గారికి ఈ సినిమా కథ చెప్పాను. ఆయన నాకు విలువైన సూచనలు ఇచ్చారు. యనకి హృదయపూర్వక కృతజ్ఞతలు. 18పేజస్ నుంచి అఖిల్ గారితో నాకు పరిచయం ఏర్పడింది. ఆయన చూసిన తర్వాత మరింత ఇన్స్పిరేషన్ వచ్చింది. ఆయన నాకు చాలా ఎంకరేజ్ చేశారు. ఈవెంట్ కొచ్చి మాకు సపోర్ట్ చేసిన నిఖిల్ అన్నకి థాంక్యూ సో మచ్'అన్నారు. డిఓపి సతీష్ ముత్యాల మాట్లాడుతూ.. ఈ సినిమా అవకాశమిచ్చిన డైరెక్టర్ గారికి నిర్మాతలకు థాంక్యూ సో మచ్'అన్నారు. ప్రొడ్యూసర్ జ్యోత్స్న మాట్లాడుతూ.. గంగాధర్ శాస్త్రి గారికి, చోటా కె నాయుడు గారికి, నిఖిల్ గారికి నమస్కారాలు. మా సినిమా కృష్ణ లీల నిజంగా ఒక అద్భుతం. ప్రతి ఒక్కరినీ జీవితంలో కనెక్ట్ చేసే పాయింట్స్ ఇందులో ఉంటాయి. ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరికి ఈ సినిమా నచ్చుతుందని నమ్ముతున్నాము'అన్నారు.

# పెద్ది ఫర్ ప్రదీప్



టీవీ యాంకర్ టర్న్ హీరో ప్రదీప్ మాచిరాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ను యంగ్ ట్యాలంటెండ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్టైనర్లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే అద్భుతమైన రెస్పాన్స్ అందుకున్నాయి. ఈ సినిమా వేసవిలో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ లో హీరో ప్రదీప్ మాచిరాజు మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. మమ్మల్ని సపోర్ట్ చేసిన మీడియా వారికి థాంక్ యు. మీ ద్వారా సినిమాని ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లడం మాకు ఎప్పుడూ ఆనందం. చాలా మంచి టీం తో కలిసి పనిచేసే అవకాశం నాకు దొరికింది. రధన్ బ్యూటిఫుల్ మ్యూజిక్ ఇచ్చాడు. బాల్ రెడ్డి గారి విజువల్స్ చాలా వండర్ ఫల్ వుంటాయి. మా డైరెక్షన్ డిపార్ట్మెంట్, ప్రొడక్షన్ డిపార్ట్మెంట్, టెక్నీషియన్స్, యాక్టర్స్ అందరూ ఈ సినిమాని వోన్ చేసుకుని సొంత సినిమాలా వర్క్ చేశారు. మా టీమ్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమాతో చాలామంది కొత్తవారు పరిచయం అవుతున్నారు. ఈ సినిమా రిలీజ్ అయిన తర్వాత వాళ్ళ పేర్లు చాలా గట్టిగా వినిపిస్తాయి. నితిన్ భరత్ ఈ సినిమాతో పరిచయం అవుతున్నారు. సరికొత్త స్టైల్ ని స్క్రీన్ పై చూపించబోతున్నారు. సందీప్ రాసిన కథ డైలాగ్స్ చాలా రీసౌండ్ చేస్తాయి. భరత్ నితిన్ ఈ సినిమా ద్వారా నాకు బ్రదర్స్ లాగా దొరికారు. మా యూనిట్ మొత్తానికి రాజకుమారి దీపిక. మేము కూడా తనని రాజకుమారిలాగే చూసుకున్నాం. చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. సూపర్ స్టార్ మహేష్ బాబు గారి సపోర్టుతో తొలి అడుగు వేసాం. ఆయన మా సాంగ్ ని లాంచ్ చేయడం మాకెంతో బలాన్ని ఇచ్చింది.

## సత్యప్రకాష్ ప్రధాన పాత్రలో నాన్నా మళ్లీ రావా..!

హార్ట్ టచ్ చేస్తూ, కన్నీళ్లు తెప్పించే 'మాతృదేవోభవ' వంటి అరుదైన కొన్ని సినిమాలు మాత్రమే వస్తాయి. అలాంటి ఎమోషన్ డ్రామా నాన్నా మళ్లీ రావా..! మూవీ విడుదలకు సిద్ధమైంది. కమల్ క్రియేషన్స్ బ్యానర్పై నిర్దేష్ దర్శకత్వంలో, డా. ఉమారావు నిర్మాణంలో సత్యప్రకాష్ ప్రధాన పాత్రలో నటించిన మూవీ నాన్నా మళ్లీ రావా..!. సత్యప్రకాష్, ప్రభావతి, రిత్విక్, హరీక, శిరీష తదితరులు నటించిన ఈ మూవీ ఈనెల 12న శనివారం థియేటర్లలో విడుదల కాబోతుంది.

ఈ సందర్భంగా ప్రధాన పాత్రలో నటించిన సీనియర్ నటుడు సత్యప్రకాష్ మాట్లాడుతూ.. ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు గ్లిజరిన్ పెట్టుకోకుండానే ప్రతి రోజు నాకు కన్నీళ్లు వచ్చాయి. సినిమా షూటింగ్ అని కాకుండా నా చుట్టూ జరుగుతున్న నిజ సందర్భాల్లాగే నేను ఫీలయ్యాను, దీనికి కారణం దర్శకుడు నిర్దేష్ గారి కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం కారణం. ఇలాంటి సినిమాలు అరుదుగా వస్తాయి, కుటుంబ సమేతంగా చూడగలిగే దర్శకుడు తీర్చిదిద్దారు అని తెలిపారు.

దర్శకుడు నిర్దేష్ మాట్లాడుతూ.. సినిమా ప్రివ్యూ ప్రదర్శన అనంతరం చూసిన వారి స్పందనను బట్టి ఒక మంచి సినిమా చేశామన్న నమ్మకం కుదిరింది. సినిమా సెన్సార్ సమయంలో సెన్సార్ బోర్డు సభ్యుల ప్రశంసలు ఎప్పటికి మరిచపోలేను. నాన్న అంటే ప్రతి ఒక్కరికి చెప్పుకోలేనంత భావోద్వేగంగా ఉంటుంది. థియేటర్లో ఈ సినిమా ప్రేక్షకులను కట్టిపడేస్తుందని మాత్రం కచ్చితంగా చెప్పగలను. ఈ శనివారం విడుదల అవుతున్న ఈ సినిమా ను థియేటర్ కు వెళ్లి చూడాలని ప్రతి ఫ్యామిలకి విజ్ఞప్తి చేస్తున్నాను.. అని చెప్పారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044